

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239




కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 277 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జనవరి, 9, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## మార్చిలోగా మెట్రో డీపీఆర్‌లు సిద్ధం చేయాలి

**మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లపై సీఎం సమీక్ష**




హైదరాబాద్,,జనవరి,08: సమీర్‌పేట, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సవివరమైన ప్రణాళికలను (డిపిఆర్) మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొంది- ఏప్రిల్ నెలాఖరులోగా టెండర్లు ఆహ్వానించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణం, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణా లపై ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం- ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్ - శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్ - మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారు లకు పలు సూచనలు చేశారు. సమీర్‌పేట, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అక్కడ అధునాతన సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలతో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు.



## తగలబడుతున్న లాస్ ఏంజెల్స్..

- మంటల్లో కాలి బూడిదయిన ధనికుల ఇళ్లు, కార్లు - కార్చిచ్చులో 'లాస్' ఏంజిల్స్!
- విలాసవంతమైన ఇండ్లు అగ్నికి ఆహుతి - ఇండ్లు కోల్పోయిన హాలీవుడ్ స్టార్స్
- సంపన్న వర్గాల ప్రాంతంలో ప్రమాదం - సురక్షిత ప్రాంతాలకు 30 వేల మంది

వాషింగ్టన్ డీసీ: అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ను కార్చిచ్చు చుట్టుముట్టింది. వేలాది విల్లాలు అగ్నికి ఆహుతయ్యాయి. సంపన్న వర్గాలు అధికంగా ఉండే పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు మూడు వేల ఎకరాలకు పైగా దగ్ధమైంది. అగ్ని మాపక అధికారులు రెస్క్యూ చేసి 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాహనాలు దగ్ధమయ్యాయి. విలువైన వస్తువులు కాలిపోయాయి. వీధులను పొగమంచు కమ్మేసింది. ప్రజలు రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రహదారులు ఇరుకుగా ఉండటంతో తప్పించుకునేందుకు పౌరులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు వంద మైళ్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు.ఘటనపై కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ మాట్లా డుతూ.. చాలా నిర్మాణాలు కాలిపోయాయన్నారు. మరికొన్ని చోట్ల కూడా కార్చిచ్చు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. మరో మొత్తం 13,000 నిర్మాణాలకు కార్చిచ్చు ముప్పున్నట్లు తెలుస్తోంది. బెవర్లీ హిల్స్, హాలీవుడ్ హిల్స్, మలిబు, శాన్‌ఫెర్నాండో ప్రాంతాలకు కార్చిచ్చు వ్యాపించే ప్రమాదం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడి ఫైర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. ఇళ్లు కోల్పోయిన హాలీవుడ్ స్టార్స్: హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలు స్తోంది. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.



## మహిళల శరీర ఆకృతిపై మాట్లాడినా.. లైంగిక వేధింపే




(తెలంగాణ పత్రిక బ్యూరో) మహిళల శరీర ఆకృతి గురించి కామెంట్ చేసినా అది లైంగిక వేధింపుగా పరిగణించాలని కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. తనపై ఓ మహిళా ఉద్యోగి దాఖలు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేరళ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మాజీ ఉద్యోగి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది.

## ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడీకి కాంగ్రెస్ పావులు : హరీశ్‌రావు



హైదరాబాద్, జనవరి 8 : ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్) పేరిట 15 వేల కోట్లు ప్రజల ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ రెండు నాలుకల ధోరణికి ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పైన నాడు అడ్డగోలుగా విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అసలు రంగు బయటపెట్టిందని విమర్శించారు. "డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎల్ఆర్ఎస్ పేరిట డబ్బులు దండుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మేము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తా"మని గతంలో కాంగ్రెస్ నేతలు మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజల నుంచి సొమ్మును దండుకునే కార్యక్రమానికి తెర లేపడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ త్వరలో పుంజుకుంటుందని స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించడం అంటే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందనే కదా అర్థమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ అస్తవ్యస్త పాలన వల్ల రియల్ ఎస్టేట్ కుదేలైందని మేం ముందు నుంచే చెప్తుంటే బుకాయిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏమని సమాధానం చెబుతారని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దాడులు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. దారి తప్పిన పాలనను గాడిలో పెట్టే ప్రయత్నం చేయండని సూచించారు.

## విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్‌లో గొడ్డుకారం బాధాకరం : కేటీఆర్



హైదరాబాద్, జనవరి 8 : మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని హాస్టల్‌లో విద్యార్థినులకు బ్రేక్‌ఫాస్ట్‌కు బదులు గొడ్డుకారం అన్నం పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ స్కూల్ పిల్లలకు పౌష్టికాహారం కింద ఉప్పు, కారం, బియ్యం.. ఈ అమానవీయ పరిస్థితిపై స్పందించగల జాతీయ లేదా ప్రాంతీయ మీడియాకు ఈ శీర్షికను సూచిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. హాస్టల్ విద్యార్థినులకు గొడ్డు కారంతో భోజనం పెట్టడంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పిం చారు. ప్రియాంక గాంధీ 2019లో ఆమె చేసిన ప్రకటనను గుర్తు చేసుకుని తెలంగాణ విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని సూచించారు.

## హైదరాబాదీలకు బిగ్ అలెర్ట్

### ఈ ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్...కారణమిదే



(తెలంగాణ పత్రిక బ్యూరో): గ్రేటర్ హైదరాబాద్ వాసులకు జల మండలి అధికారులు కీలక ప్రకటన చేశారు. శనివారం నుంచి ఆదివారం వరకు అనగా 24 గంటల పాటు తాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. హైదరాబాద్ జలమండలి పరిధిలోని హిమాయత్ సాగర్ రిజర్వాయర్ ఫోర్ బే, మిరాలం ఫిల్టర్ బెడ్స్ సెట్లింగ్ ట్యాంకులు, ఇన్‌లెట్ ఛానళ్లను శుభ్రం చేయనున్నారు అధికారులు. ఈ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేసే క్రమంలో 24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ(శనివారం)న ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు 12వ తేదీ(ఆదివారం)న ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనుంది.హసన్ నగర్, కిషన్ బాగ్, దూద్ బౌలి, మిస్రిగంజ్, పత్తర్ గట్టి, దారుల్ షిఫా, మొఘల్ పురా, జహానుమా, చందూలాల్ బరాదరి, ఫలక్‌నుమా, జంగంమెట్ ప్రాంతాలకు తాగునీటి సరఫరా ఉండదన్నారు. ఈ అంతరాయాన్ని గ్రేటర్ వాసులు దృష్టిలో ఉంచుకుని జలమండలి అధికారులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అదానీపై అమెరికాలో విచారణ..!



న్యూఢిల్లీ,జనవరి 8 : బిలియనీర్ గౌతం అదానీ, ఆయన కంపెనీలపై విచారణ చేపట్టేందుకు ఇటీవల అమెరికా సర్కారు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ముడుపులు చెల్లించిన కేసులో అమెరికా కోర్టు అదానీని నిలదీసింది. అయితే భారతీయ వ్యాపారిపై అమెరికా న్యాయశాఖ తీసుకున్న నిర్ణయాన్ని రిపబ్లికన్ నేత తప్పుపట్టారు. ఎంపిక చేసుకుని ఓ వ్యక్తిని టార్గెట్ చేయడం వల్ల.. భాగస్వామ్య దేశాలతో బంధాలు దెబ్బతింటాయని ఆ నేత పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అటార్నీ జనరల్ మెర్రిక్ బీ గార్లాండ్‌కు లేఖ రాశారు లాన్స్ గూడెన్. విదేశీ వ్యక్తులను ఎంచుకుని ఎందుకు టార్గెట్ చేస్తున్నారని న్యాయశాఖను డిమాండ్ చేశారాయన.

అదానీ విచారణ వెనుక ఏదైనా లోగుట్టు ఉన్నాదా అని, దీని వెనుక జార్జ్ సోరస్ లాంటి వ్యక్తి ఉన్నారా అని రిపబ్లికన్ నేత ప్రశ్నించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అమెరికాకు బలమైన భాగస్వామిగా ఇండియా ఉన్నదని, టార్గెట్ చేసి చర్యలు తీసుకోవడం వల్ల భాగస్వామ్య కూటమి దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. దేశంలోని చెడు వ్యక్తులను ముందుగా అమెరికా న్యాయశాఖ శిక్షించాలని, విదేశీ వ్యక్తులను కాదు అని గూడెన్ పేర్కొన్నారు. వందల కోట్ల డాలర్లు పెట్టుబడి పెటి, అమెరికన్ల కోసం లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నవారిని టార్గెట్ చేయడం వల్ల దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం జరుగుతుందని గూడెన్ తన లేఖలో తెలిపారు.

## తెలంగాణ లో మందుబాబులకు ఎంత కష్టం వచ్చే...

**ఆ బ్రాండ్ బీర్లు ఇకపై కనిపించవు..!**



(తెలంగాణ పత్రిక బ్యూరో): తెలంగాణలో బీర్ల సరఫరాపై కొత్త మలుపు తిరిగింది. కింగ్‌ఫిషర్ బీర్‌ను తయారు చేసే యునైటెడ్ బ్రూవరీస్, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కు సరఫరాను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.దీనికి సంబంధించి ఓ లేఖను ఎస్ ఇ బి ఐ కి రాసింది. యునైటెడ్ బ్రూవరీస్ ప్రకటన ప్రకారం, టీజీబీసీఎల్ 2019 నుంచి ధరలను సవరించకపోవడం వల్ల కంపెనీకి భారీ నష్టాలు వచ్చాయి. గత ఐదేళ్లుగా ధరల పెంపు చేయని కారణంగా కంపెనీ ఆదాయంలో గణనీయంగా తగ్గుదల నమోదైందని పేర్కొంది. అంతేకాకుండా, టీజీబీసీఎల్ గత సరఫరాలకు సంబంధించిన బకాయిలను కూడా చెల్లించలేదని యునైటెడ్ బ్రూవరీస్ ఆరోపించింది. ఈ బకాయిలు పరిష్కరించకుండా కొనసాగడం వల్లే సరఫరా నిలిపివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జనవరి 08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు. ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల ప్రారంభనికి కృషి చేస్తా

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 08 అహ్మది బజార్, ఖలీల్ వాడిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అహ్మది బజార్ లో 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి అయ్యి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ప్రారంభం కాకపోవడం తో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. 97 షాటర్స్ తో నిర్మాణం అయినా మార్కెట్ నాన్ వెజ్ కు 38,జనరల్ కు 59 చొప్పున విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని ప్రజలకు త్వరలో అందుబాటులోకి వచ్చేల చర్యలు తీసుకుంటాం అన్నారు. ఖలీల్ వాడిలోని మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు 4.50 కోట్ల వ్యయంతో దాదాపు పూర్తి కావడం జరిగిందని అన్నారు మిగిలిన పనులకు 1.50 కోట్ల రూపాయలు మంజురు చేయడం జరిగిందన్నారు త్వరలో పనులు పూర్తి చేసేల చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు. మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో నాన్ వెజ్ 32,ఫ్లవర్ & ఫ్రూట్స్ 16,వెజ్ 64 స్టాల్స్ ను మున్సిపల్ విధివిధానాలకు లోబడి కేటాయింపులు జరుగుతాయి అని అన్నారు. మార్కెట్ల ప్రారంభం ఆలస్యనికి గల కారణాలు కమీషనర్ గారిని అడిగి తెలుసుకున్నారు, చట్టపరమైన విధివిధానాలు పూర్తి చేసి అతి త్వరలో మార్కెట్ ప్రారంభనికి కృషి చేయాలనీ సూచించా రు. ప్రజా ఆరోగ్యం, అవసరలకు అనుగుణంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను త్వరలో ప్రారంభించేల కృషి చేస్తానని దీనికి అందరు సహకరించాలని కోరారు, నిజామాబాదు కార్పొరేషన్ ను తెలంగాణలో ఆదర్శవంతంగా మొదటి స్థానంలో నిలపడేలా కృషి చేయాలన్నారు దీనికి నగర ప్రజలందరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి , R&B డిపార్ట్మెంట్ AE సాయి కుమార్,మున్సిపల్ %=వ్ప. జుజు% రషీద్ మరియు మున్సిపల్ సిబ్బంది, బీజేపీ కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

## మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ జోగిపేటలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 08)కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అందోల్ నియోజకవర్గ కేంద్రం జోగిపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లి నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మీడియాతో మాట్లాడుతూఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల పేరుతో రైతన్నకు రైతు భరోసా 15,000 వేల రూపాయలు మరియు దళిత బంధు 12 లక్షలు మరియు వికలాంగుల పెన్షన్ 6000 కళ్యాణ్ లక్ష్మీ తులం బంగారం తో పాటు ఇలా ఇచ్చినటువంటి ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా మండల అధ్యక్షులు ఆయా గ్రామాల కార్యకర్తలు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి

## బిజెపి పార్టీ ఆఫీస్ పై దాడిని ఖండిస్తున్నాము.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్,మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుల ఆదేశానుసారం,జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దౌర్జన్యాలకు నిరసన తెలుపుతూరాస్తారో నిర్వహించి,సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినారు. మీడియా ద్వారా మాట్లాడుతూ హైదరాబాదులోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, కాంగ్రెస్ యువజన నాయకులు కార్యకర్తలుపాల్గొని, బిజెపి పార్టీ ఆఫీసును ముట్టడించి దౌర్జన్యం చేసినారని, దీనికి నిరసనగా, బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఖండించినారు,సీఎన్ రెడ్డి, బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి, కొప్పుల యాదిరెడ్డి,మంద నరసింహ, బచ్చు శ్రీను, లోడే లింగస్వామి,మందుల నాగరాజు,రేగురి అమరేందర్ శివకుమార్ రమేష్ బొడిగాఆనంద, రావుల పద్మారెడ్డి ప్రభాకర్,పాల్గొన్నారు.

# ఖబర్దార్ బిజెపి పార్టీ నాయకుల్లారా.

## - మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు



హుజురాబాద్ జనవరి 8 (తెలంగాణ పత్రిక)వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి పార్టీ మాజీ ఎంపీ రమేష్ బీదూరి మరియు మోడీ దిష్టిబొమ్మను హుజురాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల,దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని చట్ట సభలకు వెళ్లే నాయకులు ఒక మహిళా ఎంపీ అని చూడకుండా ఈవిధంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు ? మహిళల పట్ల కించపరిచే విధంగామాటలు.మాట్లాడడం దురదృష్టకర మని.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకపక్క మహిళలను మేము చాలా గౌరవిస్తామని. చెప్పుకుంటూ. మరోపక్క వారి పార్టీ నాయకులు మహిళలను అగౌరవపరిచే మాటలు మాట్లాడుతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.ప్రియాంక గాంధీ కి వెంటనే బిజెపి పార్టీ మరియు మాజీ ఎంపీ రమేష్ బీదూరి క్షమాపణ చెప్పాలని. బిజెపి పార్టీ రమేష్ బీదూరిని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని.డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ పక్షాన. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బిజెపి పార్టీని హెచ్చరిస్తున్నాము.యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు , ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్ , మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్ , రేణుకుంట్ల సందీప్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్ ,శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్ ,చిట్యాల రేవంత్ యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్ , నవీన్, నరేష్ , కొండ్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్ , సంపత్ ,వినయ్ రాజేష్ ,చక్రి ,అన్వేష్ ,మధు, అజయ్. ఎండి రామీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార రథయాత్ర కు హాజరైన ఏపూరి సోమన్న



మునగాల – ప్రతినిధి, జనవరి 8, (తెలంగాణ పత్రిక)తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగల నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుల సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నెల రోజులపాటు కళా నేతల ప్రచార రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. మంగళవారం సూర్యపేటలో మొదలైన ప్రచార రథయాత్ర కార్యక్రమం రాత్రి మంగళవారం మునగాల మండల కేంద్రానికి చేరుకొని బుధవారం మునగాల మండలం బరాకాత్ గూడెం గ్రామానికి చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన యుద్ధనౌక లక్షడప్పుల సాంస్కృతిక నిర్వహణ అధ్యక్షులు ఏపూరి సోమన్న హాజరయ్యారు, వారుగ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడుతూ, ఫిబ్రవరి 7వ తేదీన ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాది నాయకత్వంలో జరగబోయే లక్ష డప్పులు వేయిగొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి మాదిగవాడల నుండి ఇంటికి ఒక డబ్బు చొప్పున లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కొరకు 30 ఏళ్లుగా పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్నప్పటికీ తెలంగాణలో వర్గీకరణ అమలు కాకుండా కొంతమంది స్వార్థపరుల కుట్రల వల్ల ఆలస్యం అవుతుందని వర్గీకరణ సామాజిక న్యాయపరమైన సమస్య కాబట్టి ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా తెలంగాణలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు మాదిగలంతా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్కు లక్షలాదిగా తరలిరావాలని తెలిపారు. గ్రామంలో భారీగా ఊరేగింపు ర్యాలీ చేసి కళాకారులు ఆటపాటలతో తమ సందేశాన్ని వినిపించారు. ఈకార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్, ఉమ్మడి నల్గొండ జిల్లాఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ, కళానేతల సంస్కృతిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ కళానేతల సూర్యాపేట జిల్లాఅధ్యక్షులు వీరస్వామి, ఎం.ఎస్.పి. జిల్లప్రధానకార్యదర్శి కొత్తపెల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ. ఎమ్మార్పీఎస్ బరకత్ గూడ గ్రామ శాఖఅధ్యక్షులు, గుడిపాటి కనకయ్య, రాంపంగు రమేష్, జిల్లేపల్లి సైదులు, మొలుగూరి వెంకటేశ్వర్లు, యామపంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సేవ చేయడం సంతృప్తిగా ఉంద

## - జ్యోతి స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద పాండు



చిన్నకోడూరు/ సిద్దిపేట, జనవరి 08 (తెలంగాణ పత్రిక)?:పేద విద్యార్థు లకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని జ్యోతి స్వచ్ఛంద సంస్థ సేవా సమితి చైర్మన్ మంద పాండు తెలిపారు . సిద్దిపేట జిల్లా చిన్నకోడూ రు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బుధవారం విద్యార్థులకు టై, బెల్టు,ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముందు పాండు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా భోజన పథకం, ఉచితంగా దుస్తులు పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్టు తెలియచేశారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు తాము అందిస్తామని తెలియజేశా రు. ప్రతి విద్యార్థి తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు కోవాలని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల విద్య ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదవరెడ్డి, ఎస్సై బాలకృష్ణ, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం లక్ష్మయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, జ్యోతి సేవా సమితి ట్రేజరర్ వనజ, సంతోష, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒబిసి మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ ఉత్పత్తి పై రైతులకు అవగాహన నిర్వహించిన ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్



ఏటూరునాగారం జనవరి08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఏటూరునాగారం ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ యొక్క సమావేశంలో 4 ఎకరాలు కలిగి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటు వంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలియజేసినారు. ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ పథకం కు ఆసక్తి కలిగిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఏటూరునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్ర మంలో పోచం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఏటూరు నాగారం. రాజ్ కుమార్ ఏవో ఐటీడీఏ ఏటూరు నాగారం క్షేత్రయ్య, ఏటిడిఓ, భూపాలపల్లి జగదీశ్వర్ తహసీల్దార్ ఏటూరునా గారం సురేష్ బాబు ఎస్వో ఐటిడిఎ ఏటూరు నాగారం అనిల్ డిప్యూటీ తాసిల్దార్ కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, అశోక్ ఏఈ విద్యుత్ శాఖ, మరియు ములుగు, మహబూబాబాద్ జిల్లాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రామారావు జీవితం ఆదర్శం



మునగాల – ప్రతినిధి, జనవరి 8, (తెలంగాణ పత్రిక)తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బహుదొడ్డి రామారావు జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో రామారావు 21వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ములకలపల్లి రాములు మాట్లాడుతూ విద్యార్థి దశలో తన చదువుకు స్వస్తి చెప్పి విప్లవ రాజకీయాలకు ఆకర్షితుడై ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కొనియాడారు. రామారావు డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడిగా సింగిల్ విండో చైర్మన్ గా గ్రామ సర్పంచిగా సుదీర్ఘకాలం పాటు ప్రజాప్రతినిగా పనిచేశారని వారు గుర్తు చేశారు కొక్కిరేణి గ్రామ అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని వారన్నారు. ఎన్నో నిర్బంధాలను అధిగమిస్తూ ప్రజల బాధలను తన బాధగా భావించి గ్రామం లో ఉన్న పేద ప్రజలందరికీ ఇథోతికంగా సహకరించిన గొప్ప దానకర్ణుడు రామారావు అని ఆయన అన్నారు. అలాంటి మహానుభావుడు ఆశయ సాధన కోసం మనమందరం ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు పాలకవర్గాలు తన అవసరాల కోసం ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి ఆ వాగ్దానంలో అమల్లో పూర్తిగా విఫలం అయ్యారని వారి విమర్శించారు పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించటమే రామారావుకి నిజమైన నివాళిని వారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వ రరావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్ట కడుపులో ముత్యాలు వట్టేపు సైదులు సింగల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య గ్రామ మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావుల పెంట బ్రహ్మం. సిపిఎంగ్రామ నాయకులు నిడిగొండ శంబయ్య ములక లపల్లి సైదులు ఇంటూరు హుస్సేన్ మామిడి గురుమూర్తి ములకలపల్లి నాగరాజు డివైఎఫ్ఐ నాయకులు ఒట్టేపు చిన్న సైదులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డాలర్ ఎందుకు బలపడుతోంది..?

డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్ల కి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడుదల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది. మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది. ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మారకపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టే నాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది. అమెరికాలో కన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారి తీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెరగడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూపాయి విలువ పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బ తీస్తుంది. ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విష వలయం నడుస్తూ వుంటుంది. ఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయి లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటే%%నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టక పూర్వం సాధ్యపడింది. రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరుగుతూ వుంటుంది. ఇలా గత కొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగుతోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగుమతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే. మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటించాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దానిని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతికూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బైటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం. అంతే కాక డాలర్ విలువ పెరగడానికి ఒక కారణం దిగుమతుల మీద అధిక సుంకాలను విధించే విధానాన్ని ప్రకటించడమే అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ వ్యవహారం చూస్తే అంతుబట్టనట్టు కనిపిస్తోంది. దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? స్వేచ్ఛా మార్కెట్ విశిష్టత గురించి నిత్యం వినవచ్చే ప్రవచనాలన్నీ కేవలం మూడో ప్రపంచ దేశాల రాజకీయ నాయకుల తలల్లోకి ఎక్కించడానికేనని, అమాయక చక్రవర్తులను బుట్టలో వేయడానికేనని, నిజానికి మార్కెట్ శక్తులు ఈ ప్రవచనాలను పెద్దగా పట్టించుకోవు అని గ్రహిస్తే అసలు విషయం మనకు బోధపడుతుంది. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతుల మీద అధిక సుంకాలను విధిస్తే ఆ విధంగా దిగుమతయ్యే విదేశీ సరుకుల రేట్లు పెరుగుతాయి. అప్పుడు దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. అది అదనపు ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారానిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందు వలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపార లోటుకూడా తగ్గుతుంది. ఆవిధంగా అమెరికా తనదేశంలో ఉపాధిఅవ కాశాలను,ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకో గలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరు మీద విశ్వాసాన్ని మరింత పెంచు తుంది.దాంతో డాలర్ విలువ మరింత పెరుగుతుంది. దాంతో పోల్చి నప్పుడు ఇతర దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోతాయి.

# ఆలయ కమిటీ పై రచ్చ !

**- ఎవరికీ తెలియకుండానే రహస్యంగా కమిటీ నియమకాల- క్రిస్టియన్ సభ్యులను సైతం ఎలా నియమిస్తారంటూ మండిపాటు- ప్రభుత్వ నిబంధనలను పాతరిస్తున్న ఆలయ ఇన్స్పెక్టర్- కమిటీ సభ్యుల ప్రతిపాదంపై తుడుం దెబ్బ ఆగ్రహం- కవలం నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే పదవులు- ముత్యాలమ్మ ఆలయం కమిటీపై రాసుకున్న రచ్చ !**



అశ్వారావుపేట జనవరి 8 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం నందు వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయ కమిటీ పై పలు విమర్శలకు తావనిస్తుంది. కమిటీ నియమించే సందర్భంలో ఎవరికి తెలియకుండా రహస్యంగా కమిటీ నియమకాలు జరుగాయని కమిటీలను కొందరు సభ్యులు క్రిస్టియన్స్ మతానికి చెందిన వారిని నియమించడంపై తుడుం దెబ్బ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యుల ప్రతిపాదం పై రోజుకు ఒక రహస్యాలు బయటపడటం మండలంలో చర్చనీయాంశంగా మారుతుంది. కేవలం నాయకులకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం కమిటీ పదవులను కట్టబెట్టిందని జనవరి ఆరవ తారీకు అధికారకంగా కొత్తగూడెం జిల్లా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ బైల్ సింగ్ మరియు కమిటీ ఈవో సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో కమిటీ నియమాల పత్రాలను చదివింది సంగతి అందరికి తెలిసిందే ! ఇటువంటి వివాదం గల కమిటీపై ఏడో తారీఖు సుమారు 50 మంది తుడుం దెబ్బ నాయకులైన అశ్వారావుపేట దమ్మపేట మండలానికి చెందినవారు ఆలయం ప్రాంగణంలోని నిరసనలు తెలపటం ఓ చర్చిని అంశంగా మారింది నిజానికి ఇది ఒక కోణం అయితే కమిటీలోని కొందరు వ్యక్తులను క్రిస్టియన్ సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించడం హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఉందని హిందువుల మనోభావాలకు దెబ్బతీసే విధంగా కమిటీ నియమకాలు జరిగాయని ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వ అధికార యంత్రాంగం సైతం క్రిస్టియన్లకి కుల ధ్రువీకరణ పత్రాలలో అనేక ఇబ్బందులకు గురవుతుంటే దేవాదాయ శాఖకు ఇటువంటి చట్టాలు ఎందుకు తెలియటం లేదు అంతు పట్టని రహస్యంగా ఉందని నిజానికి దేవదాయ శాఖ నియమకాలను నియమించే సందర్భంలో వ్యక్తుల వ్యక్తిగత విషయాలను కూడా పరిగణలోకి తీసుకొని నియమకాలను చేపట్టాలని అటువంటిది ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఇష్టానుసారంగా అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధి ఓ కమిటీని నియమించామని చెప్పటంతో అధికారులు సైతం వారి మాట కాదనలేక కమిటీని నియమించినట్లు సమాచారం ఏది ఏమైనా ఓ హిందూ దేవాలయంలో ఓ క్రిస్టియన్ సభ్యుని కమిటీల మెంబర్గా నియమించడంపై హిందూధర్మా ని కించపరిచే విధంగా ఉంటుందని అశ్వారావుపేట హిందూ పరిషత్తు నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం పై నియమించిన కమిటీని వీటిని వెంటనే రద్దు చేయాలని స్థానికైనా ఆదివాసులకు అవకాశాలు కల్పించాలని చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని అశ్వారావుపేట పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై జిల్లా ఆలయ కమిటీ ఇన్స్పెక్టర్ బైల్ సింగ్ చరవాణి ద్వారా వివరణ కోరగా దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం దేవాలయాల్లోని కమిటీ సభ్యులుగా క్రిస్టియన్ సభ్యులను నియమించటం చట్టవిరోధమని అటువంటి విషయం మా దృష్టికి రాలేదని కిందిస్థాయి అధికారులు తెలిపిన ప్రకారమే కమిటీని నిర్ణయించడం జరిగిందని మీడియా ముఖంగా తెలపడం జరిగింది

## ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



మునగాల – (ప్రతినిధి, జనవరి 8, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా స్థలం లేని పేదలకు స్థలం ఇవ్వాలని మండల పరిధికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు. బుధవారం మండల తహసీల్దార్ ఆంజనేయులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖాళీ స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో ప్రస్తుతం ఎలాంటి ఇల్లు ఖాళీ స్థలం కూడా లేకుండా అద్దె ఇళ్లలో ఉంటున్న అర్హులైన నిరుపేదలకు ఈ పథకం వర్తించక నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలంలో మిగిలిపోయిన స్థలాలను, ప్రభుత్వ భూములను గ్రామ కంఠం భూములను గుర్తించి సర్వే చేయించి అర్హత కలిగిన లబ్ధిదారులకు స్థలాలను కేటాయించి ఇండ్ల నిర్మించాలన్నారు.

## కబ్జాకు గురైన కెనాల్ బౌండరీ స్థలాన్ని పరిశీలించిన డిఈ. భూమన్న.



కోటగిరి (తెలంగాణ పత్రిక )జనవరి 8. కోటగిరి మండల కేంద్రంలోని కబ్జాక్ గురైన కెనాల్ 28/1/2 స్థలాన్ని ఇరిగేషన్ డిఈ. భూమన్న తహసిల్దార్ గంగాధర్ పరిశీలించారు. కెనాల్ బౌండరీలు కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వాటిని తొలగిస్తామని అన్నారు. కెనాల్ కు 33 నుండి 35 ఫీట్లు కెనాల్ బౌండర్ స్థలాన్ని ఉండాలన్నారు. కెనాల్ బౌండరీ స్థలాన్ని సర్వే చేస్తూ కబ్జా చేసుకున్న వారికి నోటీసులను అందజేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన తర్వాత కెనాల్ మరమ్మత్తులు చేపడతా న్నారు .ఆయన వెంట కోటగిరి తహసిల్దార్ గంగాధర్ ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ, మోహన్, సర్దార్, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన.

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి–08 (తెలంగాణ పత్రిక): రోడ్డు ప్రమాదాల నివారణపై బుధవారం రోడ్డు రవాణా శాఖ అధికారులు వాహనదారులకు అవగాహన కల్పించారు. పెద్దపల్లిలో డిజిటల్ స్క్రీన్ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై వివరించారు. ప్రమాదాలకు కారణాలను దృశ్యాల ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జ్ డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాలకు అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గుండాయిజాన్ని అడ్డుకుంటాం.

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గుండాయిజాన్ని బిజెపి కార్యకర్తలు అడ్డుకుంటారని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. నిన్న బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని సంపత్ రావు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు పిరికిపందల చర్య అని, ఇలాంటి దాడులకు బిజెపి కార్యకర్తలు భయపడరని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శాంతి భద్రతలను కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సంపత్ రావు ఆరోపించారు.నిన్న బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి దానికి నిదర్శనమని అన్నారు. ఎక్కడో ఎవరో ఏదో అన్నారని బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏదైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపవలసిన కాంగ్రెస్ నాయకులు రౌడీల, గుండాల వలె ప్రవర్తించారని, సంపత్ రావు ఆక్షేపించారు. ఇలాంటి దాడులు మరోసారి పునరావృతమైతే కాంగ్రెస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంపత్ రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆమనగల్లు జనవరి 8 (తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన నిరంత కిష్టమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ %ు% తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రధన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సోలు సుధాకర్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000/- రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు, కటికేల శేఖర్ యాదవ్, రాఘవాచారి, వనం నరసింహ, నిధురం అశోక్, సొల్లు మల్లయ్య, సొల్లు జగన్, నిధురం యాదయ్య, ఆవుల బాలకిష్టయ్య, సొల్లు పోచయ్య, నిధురం చెన్నయ్య, నిధురం రాఘవేందర్, వారి కుటుంబ సభ్యులలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి





హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి మరియు సరిపడ భోజనం అందించడం జరుగుతుందా ? పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు ఉమను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకు గాను ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరమని ఆమె తెలిపారు.అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరమణ తో కలిసి స్థల పరిశీలన ఏర్పాటు గావించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.




## హసన్ పర్తి హై స్కూల్ లో 9న కబడ్డీ పోటీలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సబ్ జూనియర్ బాల బాలికల సెలక్షన్స్ హ సన్ పర్తి, ఆత్మకూర్, దామెర మూడు మండలాల బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ హసన్ పర్తి హై స్కూల్ గ్రౌండ్లో జనవరి 9 వ తారీకు మధ్యాహ్నం 3 గంటలకు సెలక్షన్స్ నిర్వహించబడును హసన్ పర్తి జోన్ అనగా ఆత్మకూర్, దామెర, హసన్ పర్తి మండలం లోని మండల అధ్యక్షు లు కార్యదర్శులు సీనియర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కబడ్డీ క్రీడాకారులు ప్రతి గ్రామ క్రీడాకారులు సరైన పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా, మండలం, అసోసియేషన్, సీనియర్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘాల విక్టర్ బాబు కోరారు.



## ఎమ్మెల్యే మురళి నాయక్ కృషి..



**- రైతుల భూ సమస్య పరిష్కారం..**
**- రెండు గ్రామాల కర్షకుల్లో వెల్లివిరిసిన ఆనందం.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 8: మానుకోట నియోజకవర్గం లోని నెల్లికుదురు మండలం ఆలేరు,పూర్వ నెల్లికుదురు ప్రస్తుత కేసముద్రం మండలం లోని నారాయణపురం రైతుల భూ సమస్యకు ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ కృషి తో ఊరట లభించింది. గత ప్రభుత్వ తప్పిదం వలన పట్టాదారుకాలంలో అడవి/ ఫారెస్ట్ అని వస్తోందని సంబంధిత రైతులు ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దీని ఆధారంగా పట్టాదారు కాలంలో ఉన్న 'అడవి/ ఫారెస్ట్' అనే పదాలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయి. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే మురళి నాయక్అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారు మారు కాకుండా చూడాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎలాంటి అవినీతికి తావులేకుండా సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీంతో రెండు గ్రామాల రైతులలో ఆనందం వెల్లి విరుస్తోంది. ఎమ్మెల్యే మురళి నాయక్ పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హెచ్ ఎం పివీ వైరస్ రాకుండా చిన్నపిల్లలు ప్రజలు మాస్కులు ధరించి జాగ్రత్తలు పాటించాలి

**- డాక్టర్. వి.సంఘమిత్ర**

తెలంగాణ పత్రిక:జనవరి 8: అల్లిపల్లి మండలం: మండలంలోని ప్రజలందరూ హెచ్ ఎం పివీ వైరస్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి అల్లిపల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ "వి.సంఘమిత్ర మాట్లాడుతూ హెచ్ ఎం పివీ వైరస్ మన దేశంలో ఇప్పటికే నాలుగు కేసులు వచ్చి ఉన్నందున ప్రయాణాలు చేసేటప్పుడు మాస్కులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించి వారికి మాస్కులు పెట్టుకునేటట్లు చూడాలని సూచించారు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ సమస్య వచ్చినా హాస్పిటల్లో సిద్ధంగా ఉన్నామని తెలిపారు ప్రజలు పరిశుభ్రత పాటించి ఇంటి చుట్టూ దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు హెచ్ ఎం పివీ మహమ్మారి వైరస్ గురించి మండల ప్రజలు ఆందోళన చెందవద్దని జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని తెలిపారు

## నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ ప్రభుత్వ విప్



జనవరి 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్పీడీసీఎల్ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల,నీటి నిల్వలు, పంటల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మరియు ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...

**- ఎస్ హెచ్ జీల ద్వారా 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**
**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**
**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై కలెక్టర్లతో వీసీ**
**- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, జనవరి08,(తెలంగాణ పత్రిక)మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ)ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ప్రజా భవన్లో మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని,పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %టీవసఎశీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో ఆ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటలు సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా



ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి %జూ ని%బిర% పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. %ఇస్త టీవసఎశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందిఅచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. విస్తృత ప్రచారం చేయాలి ఈ పథకం పై జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ పథకాని కోసం జిల్లాలో 40 ఎకరాలు సేకరించామని తెలిపారు. ఇంకా కావాలసిన భూమిలను నిర్ణిత గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. సమావేశంలో జిల్లా నుంచి డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, సెస్ ఎండీ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు...

**- వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య**
**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**
**- నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు**





హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8(తెలంగాణ పత్రిక)భారతదేశ భవిష్యత్తు యువతపైన ఉందని యువత మాదక ద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన కృషి చేయాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు సంయుక్తంగా పిలుపునిచ్చారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ఈస్ట్ బ్లాక్ సెమినార్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి నెహ్రు యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్ దుర్వినియోగం పెరుగుతున్న సమస్యగా మారిందని, ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని, యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటూ, మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా, నేరాల పెరుగుదలకు కూడా కారణమవుతున్నారని చెప్పారు. వీటికి దూరంగా ఉన్నప్పుడే మంచి పౌరులుగా ఎదుగుతారని పిలుపునిచ్చారు.పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రవీందర్ మరియు సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు లేని భారత్ గా మార్చాలని చెప్పారు. యాంటీ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ డియస్పి సైదులు మాట్లాడుతూ తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్వవల్సిందిగా యువత ను కోరారు. గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కఠినంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిసోర్స్ పర్సన్స్ గా నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రవీందర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్ కుమార్, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ట్రైనర్ పొట్లబత్తుల రజిత లు వివిధ అంశాల పైన పిపిటి ద్వారా యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరనేని శ్రీధర్, వాగ్దేవి కళాశాల ప్లేస్మెంట్ సెల్ డీన్ ఎస్ ఎస్ వి ఎన్ శర్మ, ఎంబీఏ డిపార్ట్మెంట్ డా. వై భాస్కర్ రావు, ఎంబీఏ డిపార్ట్మెంట్ అకాడమిక్ కో..ఆర్డినేటర్ డాక్టర్ మురళి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, జక్కి శ్రీకాంత్, అధ్యాపక బృందం కార్యక్రమం లో పాల్గొన్న యువతతో అధికారులు మత్తు పదార్థాల వాడమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా దూపకుంట చిరంజీవి కళాబృందం ఆధ్వర్యంలో మత్తు గంజాయి పై పాడిన పాటలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేపించి కార్యక్రమాన్ని ముగించారు.

# చిగురుమామిడి కళాకారులకు అవార్డు...

**- గ్రామీణ కళాజ్యోతి అవార్డు అందుకున్న రాజకుమార్..**

చిగురుమామిడి,జనవరి08 (తెలంగాణ పత్రిక):ఫోక్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ కళాజ్యోతి అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మేయర్ వై సునీల్ రావు ల చేతుల మీదుగా చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కు సహాయ కార్యదర్శి మల్లం బాలయ్యకు గ్రామీణ కళాజ్యోతి జీవన సాఫల్యం అవార్డులు కళాభారతిలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్,ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి,జి కృపాదానం,సల్వాజీ ప్రవీణ్, నల్లగొని రమేష్,చందబోయిన పరుశరాములు,పెసుకుల తిరుపతి,రాజయ్య,నిలుగొండ కిషన్,శ్రీరామోజు రాములు, గంద కొమురయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, మురళి,మల్లయ్య పిట్టల సంపత్ దొంగల రాజయ్య కోడూరు తిరుపతి పాలవేణి సంపత్ రామ్చంద్రరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా మహా శివరాత్రి జాతర నిర్వహించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు జాతర నిర్వహణ**

**- భక్తుల నుంచి ఒక్క ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**

**- పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి**

**- భద్రత అంశంలో పోలీస్ శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలి**

**- మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ ఎస్పీ తో కలిసి రివ్యూ నిర్వహించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, జనవరి 08,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ , సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ఫిబ్రవరి 26 న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మాహా జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. గత మహా శివరాత్రి ఉత్సవాలకు 2 లక్షల 50 వేల మంది భక్తులు వచ్చారని, ప్రస్తుత సంవత్సరం 4 లక్షల కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా పక్కన మున్సిపాలిటీలు, గ్రామాల నుంచి కార్మికులను డిప్యూట్ చేసుకొని జోన్ల వారీగా విభజించే పారిశుధ్య పక్కగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు, పాలు అందించేలా దేవస్థాన సంస్థ ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యూ లైన్లలో చేరిన భక్తులకు దర్శనం కోసం అధిక సమయం పట్టే నేపథ్యంలో వారికి పాలు అందించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ సూచించారు. క్యూలైన్లలో వచ్చే భక్తులకు ప్రధాన ఆలయం ఎంటర్ కాకముందే అవసరమైన మేర టాయిలెట్స్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. టాయిలెట్స్ దగ్గర ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది కేటాయించి ప్రతి 15 నిమిషాలకు శుభ్రం చేసే విధంగా చూడాలని అన్నారు. శివరాత్రి జాతరకు ఏ ఒక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగడానికి వీలు లేదని, ఈ బాధ్యతను మనమంతా తీసుకోవాలని అన్నారు.శివరాత్రి సందర్భంగా దేవాలయానికి వచ్చే వి.ఐ.పి. లను ప్రత్యేక లైన్ లో తీసుకొని వెళ్ళాలని అన్నారు. ధర్మ గుండం వద్ద గజ ఈత గాళ్లను ఏర్పాటు చేయాలని, అక్కడ నీరు రెగ్యులర్ గా చేంజ్ చేస్తు ఉండాలని తెలిపారు. భక్తులకు వీలైనంత తక్కువ సమయంలో రాజన్న దర్శనం జరిగేలా ఏర్పాట్లు ఉండాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్, జియో మొదలగు ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు వేములవాడ కు గతం కంటే 30% అధికంగా బస్సు సర్వీసులు నడపాలని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని ప్రభుత్వ విప్ సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.వేములవాడలో ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, మహాశివరాత్రి జాతర సందర్భంగా వచ్చే ముఖ్య అతిథులకు, వి.వి.ఐ.పి, వి.ఐ.పి లకు వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన



మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు కళ్యాణ కట్టలు ఏర్పాటు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయం , నాంపెల్లి ఆలయం వద్ద అదనపు క్యూ లైన్లు సిద్ధం చేయాలని, అవసరమైన భద్రత కల్పించాలని, విద్యుత్ అలంకరణ పనులు ఆకర్షణీయంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహా భారతం, శివ పురాణం మొదలగు భక్తి పర్యంతమైన కార్యక్రమాలు జరిగేలా చూడాలని, జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ప్రసాదం కౌంటర్ లు మరిన్ని చోట్ల పెట్టాలని అన్నారు. గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు ఆక్రమణలు కాకుండా డ్రైవ్ పెట్టాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పి మున్సిపల్ అధికారులకు సూచించారు. వేములవాడ ఆలయం ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఫిబ్రవరి 25,



2025 న రాత్రి ఏడు గంటలకు ప్రభుత్వం, రాత్రి 7 గంటల 30 నిమిషాలకు పట్టు వస్త్రాల సమర్పణ, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని, ఫిబ్రవరి 26,2025 తెల్ల వారుజామున 12 గంటల నుంచి 2.30 గంటల వరకు పుర జనులకు సర్వదర్శనం, తెల్లవారు జామున 2.30 గంటల నుంచి ఉదయం 3.30 గంటల వరకు ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40 గంటల వరకు మంగళ వాయిద్యంలో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30 గంటల వరకు సుప్రభాతం సేవ మరియు ఆలయ శుద్ధి, ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ/అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుందని తెలిపారు.మహాశివరాత్రి ఫిబ్రవరి 26, 2025 , సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు శివదీక్ష స్వాముల దర్శనం, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహా లింగార్చన (స్వామివారి కల్యాణ మండపంలో) అనువంశిక బ్రాహ్మణోత్తముల దర్శనం , రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భావ కాలం నందు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజా ప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషన చూడకుంటే స్థిరాస్తి కన్నవారికి అప్పగిస్తాం

**- సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తాం.**

**ఆర్డీవో వెంకటేష్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:కన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలు చూసుకొని పక్షంలో స్థిరాస్తి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని, జిల్లాలో సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని ములుగు ఆర్డిఓ, డివిజనల్ మేజిస్ట్రేట్ అధికారి వెంకటేష్ తెలిపారు. వారసత్వ ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులను నమోదు చేస్తామని అన్నారు. గత నెల రెండో తేదీన ములుగు గ్రామానికి చెందిన ఇమ్మడి లక్ష్మి భర్త సమ్మయ్య కలసి తమకు గల వ్యవసాయ భూమిని తమ కుమారుడు ఇమ్మడి నాగరాజు, కోడలు ఇమ్మడి పద్మలు కలిసి ఏడు ఎకరాల 28 గుంటల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని తమ పోషణను పట్టించుకోవడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో తాము తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమం చట్టం 2007 సెక్షన్ 5 (1) క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని, ఇరుపక్షాల వారిని గత నెల 17న విచారణ జరపగా ఆస్తి తీసుకున్న విషయం తో పాటు తల్లిదండ్రుల పోషణ చూడటం లేదని విచారణలో తేలిందని అన్నారు. ఈ సందర్భంలో నాగరాజు అతని భార్య పద్మ కలిసి లక్ష్మీ కుటుంబానికి జీవన భృతి కోసం ప్రతి నెల 6000 రూపాయలు చెల్లిస్తామని లిఖితపూర్వకంగా అంగీకరించారని తెలిపారు. రానున్న రోజులలో ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో ఫిర్యాదు చేయాలని అన్నారు.

## పెంబట్ల అంగవాడి కేంద్రంలో గర్భిణిలకి సలహాలు సూచనలు

సారంగపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జనవరి 8సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వి.హెచ్.ఎస్.ఎన్.డి 3-6 వయస్సు గల పిల్లలకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ. బాలింతలకు సలహాలు , గర్భిణీలకు టికాలి పిల్లలకు ఇంజెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యాలయంలో నర్సమ్మ, మీనా,ఏ.ఎన్.ఎం అరుణ, హెచ్ వై భారతి, ఎం.ఎల్.హెచ్.ఆర్ సంపూర్ణ ,ఆశా వర్కర్ సుజాత, వాసవి, శ్రీనివాస్ గర్భిణిలు, పిల్లలు తదిత రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు...

**- ఆటోలో పరిమితికి మించిప్రయాణికులను ఎక్కించుకోవద్దు.**

**- ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్.**

ఏటూరునాగారం జనవరి08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ. ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు రోడ్డు భద్రత నియమాల పై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు.పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొని మాట్లా డారు. పరిమితికి మించి జనాన్ని ఎక్కించి రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ వాట్సప్ గ్రూపులల్లో వచ్చేటువంటి లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి తమ వ్యక్తిగత బ్యాంకు ఎటిఎం సంబంధిత వివరాలు అడిగితే సమాచారం తెలుపవద్దన్నారు. ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మాదిరిగానే ఫోన్ చేసి డబ్బులు పంపించామని మోసాల కు పాల్పడే అవకాశం ఉంది అప్రమత్తంగా వ్యవహరించాలి. వాస్తవము అని ధ్రువీకరించుకున్న




తర్వాతనే దూరంలో ఉన్న మీ కుటుంబ సభ్యులకు డబ్బులు పంపించుకోవాలి. సైబర్ నేరగాళ్ల ఊబిలో పడి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైండ్ ఎస్సైలు సాయి కృష్ణ. మధుకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి 08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు %ష్ట్రజూం:ళ్ళి/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా



గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## చీఫ్ మినిష్టర్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటిన చైతన్య...

ఏటూరునాగారం జనవరి08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల్లో నుంచి పట్టణాల వరకు యువత లో దాగున్న ప్రతిభను గుర్తించడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చీఫ్ మినిష్టర్ కప్ క్రీడలను గత నెల డిసెంబర్ 28 నుండి 31 వరకు మహబూబ్ నగర్ లో జరిపిన క్రీడోత్సవాల్లో కబడ్డీ విభాగం నుండి ములుగు



జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన బండారి చైతన్య పాల్గొని బహుమతి సాధించి ఎంతోమంది యువతకు ఆదర్శనంగా నిలిచాడు. కోచ్ వెంకట్ సూచన సలహాలు పాటిస్తూ ప్రతి రోజు ప్రాక్టీసు చేసి రాష్ట్ర స్థాయిలో చీఫ్ మినిష్టర్ కప్ క్రీడల్లో బహుమతి సాధించిన బండారి చైతన్యను వారి కుటుంబ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు,స్నేహితులు, గ్రామంలోని ప్రజలు అభినందించారు.



## హరీష్ రావు కేటీఆర్ లను కలిసిన మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 08ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాను అదేవిధంగా ఆందోల్ నియోజకవర్గ పరిస్థితులు తెలుసుకున్నారు ఎవరు అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందని మాజీ మంత్రి కేటీఆర్ హరీష్ రావులు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి టిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని అన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మన మీద పెట్టినంత ధ్యాస ప్రజల మీద పెట్టుంటే ఎంతో బాగుండే అని అన్నారు ఏదేమైనా కార్యకర్తలపై ఈగ వాలిన చూస్తూ ఊరుకునేది లేదు అని అన్నారు.

## పెంబట్ల అంగవాడి కేంద్రంలో గర్భిణిలకి సలహాలు సూచనలు



సారంగపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జనవరి 8సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వి.హెచ్.ఎస్.ఎన్.డి 3-6 వయస్సు గల పిల్లలకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ. బాలింతలకు సలహాలు , గర్భిణీలకు టికాలి పిల్లలకు ఇంజెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యాలయంలో నర్సమ్మ, మీనా,ఏ.ఎన్.ఎం అరుణ, హెచ్ వై భారతి, ఎం.ఎల్.హెచ్.ఆర్ సంపూర్ణ ,ఆశా వర్కర్ సుజాత, వాసవి, శ్రీనివాస్ గర్భిణిలు, పిల్లలు తదిత రులు పాల్గొన్నారు.

## బయోలాజికల్ సైన్స్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో గుడిరేవు విద్యార్థులు



తెలంగాణ పత్రిక జనవరి 8 దండేపల్లి దండేపల్లి ఇటీవల తెలంగాణ బయో ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన బయోలాజికల్ సైన్స్ రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ లో దండేపల్లి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ గుడిరేవులో పదవ తరగతి చదువుతున్న గంగాధరి. అంజి ప్రథమ స్థానం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థికి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో విద్యార్థి అంజి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలప్రధానోపాధ్యాయులు మల్లూరి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థి గంగాధరి.అంజి విజయంలో కీలక పాత్ర పోషించిన గైడ్ ఉపాధ్యాయురాలు సల్మా మేడం నీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లూరి. శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, బి.రాజశేఖర్, ఎం.అనిత, సల్మా, పి.లచ్చున్న, కే.నరేందర్, ఏ.ఖండు పాల్గొన్నారు.,,

## ముత్యంపేట్ క్లస్టర్ ఏఈఓ గా అనిల్ కుమార్



మల్లాపూర్ జనవరి 8 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రాఘవపేట ముత్యంపేట సిర్పూర్ కుస్తాపూర్ ఈ గ్రామాల వ్యవసాయ సాగు, ప్రభుత్వ పథకాల వివరణ కోసం వ్యవసాయ శాఖ అనిల్ కుమార్ ను క్లస్టర్ ఏఈఓ గా నియమించినట్టు మల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. ఈ నియామకం వల్ల ఆయా గ్రామాల రైతులు పంటల సాగు, ఆధునిక పద్ధతిలో పంటల సాగు యాజమాన్య పద్ధతులు, అంతర పంటలు, సరిహద్దు పంటలు సూచనలు చీడపీడల నివారణ మందుల వాడకం, మెలుకువలు నేర్చుకోవడం ద్వారా సందేహాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**

ఏటూరునాగారం(ములుగు) జనవరి08 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ




అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక



సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 140 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరణ సంబరాలలో ఉద్యోగులు...


**- కార్యాలయాలలో ఖాళీ కుర్చీలు.**

**- జనానికి తప్పని తిప్పలు.**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి08 జిల్లా ఉద్యోగుల సంఘ%శీ% డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ సంబరాల్లో ఉద్యోగులు బిజీ అయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ఉద్యోగులు అంత ఫుల్ గా హాజరయ్యారు. కానీ వారు విధులు నిర్వర్తించాల్సిన కార్యాలయాలలో మాత్రం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. జిల్లా కలెక్టర్ అనుమతితో మధ్యాహ్నం బోజన విరామ సమయంలో ఆవిష్కరణ కు వెళ్తామని పర్మిషన్ తీసుకున్నట్లు సమాచారం. కానీ ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఉదయం నుండి సాయంత్రం వరకు జరుపుకోవడం పట్ల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికే నెలల తరబడి బాధితులు కార్యాలయం చుట్టూ తిరిగిన తమ సమస్యలు



పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా సెలవు రోజుల్లో జరుపుకోవాల్సిన ఆవిష్కరణను పని రోజుల్లో జరుపుకోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



బాధితులు మాత్రం అధికారులు కార్యాలయాల్లో లేక పోవడంతో ఇబ్బందులు పడ్డారు.

## నాలుగు రోజుల్లో నారాయణపూర్‌కు ఎల్లంపల్లి జలాలు

గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 8: గంగాధర మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసిన గంగాధర గ్రామ రైతులునారాయణపూర్ జలాశయాన్ని నింపి పంటలకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యేను కోరిన రైతులుస్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి జలాలను విడుదల చేయాలని కోరారునాలుగు రోజుల్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపుర్ రిజర్వాయర్ ను నింపుతామని హామీ ఇచ్చిన అధికారులు తాము కోరగానే స్పందించి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులు కృతజ్ఞతలు తెలిపారు



## రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షుడికి తమ సమస్యలు తీర్చాలంటూ వీఆర్ఏల వినతిపత్రం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి, జనవరి 08తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ కు జిల్లా వీఆర్ఏల సంఘం వినతిపత్రం సమర్పించింది.బుధవారం నిజామాబాద్ జిల్లాలో టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని నిజామాబాద్ జిల్లాలో ఉన్న 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఎ వారసులు కలిసి గత ప్రభుత్వం ఇచ్చిన జి ఒ 81, 85 ప్రకారం తమకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ మేము గత 17 నెలలుగా రాష్ట్రంలో ఉన్న 119 ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లను కలిశామని మేము కలవని మంత్రులు లేరని వాపోయారు. మీ ద్వారా అయిన మా సమస్యలను రాష్ట్ర రెవెన్యూ మంత్రి కి వివరించి సమస్య పరిష్కారించాలని కోరారు.

## హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించండి....



(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 08)సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో సమస్య లను పరిశీలించిన ఫోరమ్ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకి పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలు, రెడ్డికాలనీ, విద్య నగర్, బ్యాంకు కాలనీ, 10,11,12 వార్డు లకు చెందిన ప్రజలు అంత్యక్రియలు నిర్వాయిస్తారు, ఇక్కడ కనీసం నీటి వసతి, చీకటి పడితే లైటింగ్ సదుపాయాలు లేవని,ఉన్న చేతి పంపు బోర్ చెడి



పోయిందని, హైమాక్స్ లైట్స్ ఉన్న పని చేయడం లేదని వెంటనే అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి, అంత్యక్రియలకు వచ్చే వారికీ నీటి వసతి, లైటింగ్ సౌకర్యం, రోడ్డు వసతి కల్పించాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, స్థానికులు మధు, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్, మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు: సీఎం రేవంత్

హైదరాబాద్: శామీర్పట్, మేడ్చల్, ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్లకు మార్చి నెలాఖరు నాటికి డీపీఆర్ లు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.వీటికి ఏప్రిల్ నెలాఖరు వరకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. మెట్రో రైలు విస్తరణ, రేడియల్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.శంషాబాద్ విమానాశ్రయం ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.), జేబీఎస్- శామీర్ పేట్ (22 కి.మీ.), ప్యారడైజ్ - మేడ్చల్ (23 కి.మీ.) మెట్రో మార్గాలకు భూసేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎలైన్మెంట్ రూపొందించే సమయంలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఆ మార్గాల్లో ఉన్న ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో ఎలైన్మెంట్ రూపొందించాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.శామీర్పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభం కావాలని సీఎం సూచించారు. రెండు మెట్రోలు ప్రారంభమయ్యే చోట భారీ అక్కడ అధునాతనవసతులనుసమకూర్చాలనిసూచించారు.ఆయాప్రాంతాల వారుప్రతిపనికి నగరంలోకి వచ్చేసూచించారు. రెండు మెట్రోలు ప్రారంభమయ్యే చోట భారీ జంక్షన్ ఏర్పాటు చేసి.. అక్కడ అధునాతన వసతులను సమకూర్చాలని సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి వచ్చే అవసరం లేకుండా ఆ జంక్షన్లోనే అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. జంక్షన్ కు సంబంధించిన సమగ్ర ప్రణాళికలను తయారు చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాస రాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నాట్య మయూరి అంజన శ్రీకి గాన కోకిల నంది పురస్కారం

జగిత్యాల జిల్లా జనవరి 8(తెలంగాణ పతికజిల్లాప్రతినిధి):రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి అంజనశ్రీకి గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ సందర్భంగా గాన కోకిల నంది పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె చేసిన శాస్త్రీయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. దివ్యాంగులైన బొమ్మకంటి అంజనశ్రీ శాస్త్రీయ కూచిపూడి నృత్యాన్ని నేర్చుకొని జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు అందుకున్నది. అలాగే డిసెంబర్ 3న ప్రభుత్వపరంగా రాష్ట్రీయ అవార్డు అందుకున్నది.గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో బొమ్మకంటి అంజనశ్రీకి మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి, గానకోకిల కళానికేతన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమణ తనయుడు కార్తీక్, అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, టీవీ సూర్యం కొండలరావులు అందజేశారు. అవార్డుకు ఎంపిక చేసిన అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,



గానకోకిల కళానికేతన్ బృందానికి అంజనశ్రీ తల్లిదండ్రులు బొమ్మకంటి నాగరాజు-గౌతమిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్స్ పుష్ప2 సింగర్ లక్ష్మి, ఓ పిల్లగా వెంకటేష్ ఫేమ్ పూజ నాగేశ్వర్, లాస్య స్మైలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా అందించాలి

### -వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి డిమాండ్ చేశారు మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని కోరారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా సర్వే చేసి అర్హులైన వారందరికీ కేటాయించాలని డిమాండ్ చేశారు ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం చూడాలన్నారు ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ కొంతమందికి బిల్లులు



రాలేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాత బకాయిలను కూడా విడుదల చేయాలని వినోద్ అన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి డిమాండ్ చేశారు ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చి ఆదుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వినోద్ అన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి కోరారు

# వి. వి. రావుపేట్ లో ఘనంగా గల్ఫ్ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ

మల్లాపూర్: జనవరి 8 2025 (తెలంగాణ పత్రికమల్లాపూర్మండలం వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గల్ఫ్ కుటుంబాల సభ్యుల సమక్షంలో వి. వి. రావు పేట్ గల్ఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు.అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ. కరోనా సమయం నుండి ఇప్పటివరకు గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని. అలాగే భవిష్యత్తులో కూడా గల్ఫ్ కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చిన సహాయం చేస్తామని తెలిపారు.అలాగే ప్రమాదవశాత్తు గల్ఫ్ కుటుంబాలకు కానీ,గల్ఫ్ సభ్యుల గాని,ఏదైనా అనుకోని ప్రమాద సంఘటనలు జరిగితే వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయంసంఘంనుండిఇస్తామనిఈసందర్భంగాతెలపడంజరిగింది. ఈకార్యక్రమంలోగల్ఫ్నాయకులుపెనుకులఅశోక్,మహేష్.నారాయణ.



రఘుపతి.శ్రీమాన్.ప్రసాద్.స్వామి.వెంకటి.రాజేందర్.రఘు.లింగం.రవి.ప్రవీణ్.గణేష్.రవి.రాజశేఖర్.మధనూ.శేఖర్.ప్రవీణ్.విశాల్.రమేష్. శ్రీనివాస్.రాజేష్. నరేష్.రాజు. నరేష్. గంధర్. గంగా. రాజు.సుజాత. మనష తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు రాష్టస్థాయి లో పతకాలు

జగిత్యాల జనవరి 8 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):గత నెల లో జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్పులో ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నెగ్గి రాష్ట్ర స్థాయికి ఎంపికై డిసెంబర్ నెల 27వ తేదీన హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో స్విమ్మింగ్ లో పదవ తరగతి చదువుతున్న ఎన్ చంద్రమోహన్ ద్వితీయ స్థానం(రజత పతకం ), బాక్సింగ్ లో 9వ తరగతి చదువుతున్న వి అఖిల్ తృతీయ స్థానం( కాంస్య పతకం) పొందడం పట్లవిద్యార్థులనుపాఠశాలప్రధానోపాధ్యాయులు డి చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు



సూర్యప్రకాష్ ,శ్రీనివాస్, సురేందర్ ,మల్లికార్జున్, సంజీవయ్య, పద్మ ,విద్యా దేవి, హరిత ,అరుణ ,రజిని అభినందించారు.

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి....

### -మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో పత్రికా సమావేశం సందర్భంగా మండలం నాయకుల ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఎందుకంటే గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి ఆహార భద్రత హక్కును కాలరాసే విధంగా 10 సంవత్సరాలు పరిపాలించిన కూడా ఏ ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయలేకపోవడం సిగ్గుమాలిన చర్యగా సిపిఎం పార్టీ భావించడం జరిగింది. ప్రజా పాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తిగాకావస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేసి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి రూపంలో డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ



కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు మండల నాయకులు ఎర్ర నాగరాజు,సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, ఆవుల మల్లయ్య, గుడేటి వెంకటరెడ్డి, ఎర్ర నరేష్, కడుదుల రవి, పెంతల యాదిరెడ్డి, అనుమల లింగయ్య, పెంతలమల్లయ్య, పెద్దలరాయమల్లు, చింతల లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, ఆధ్వర్యంలో జ్ఞాన విజ్ఞాన వేదిక కార్యక్రమం...

కరీంనగర్(తెలంగాణ పత్రిక, జనవరి,08)కరీంనగర్ జిల్లా కేంద్రం లో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలవరించుకోవాలి-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులో శాస్త్రీయ దృక్పథం ప్రశ్నించే తత్వం పెంపొందించడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉద్భవించారు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జ్ఞాన విజ్ఞాన వేదిక కార్యక్రమం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల పోటీలలో ద్వితీయ స్థానం విజేతలైన రత్నం గ్లోబల్ స్కూల్ విద్యార్థులను అభినందనలు తెలిపిన జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర బాధ్యులు ప్రొఫెసర్ బి.యన్.రెడ్డి, ప్రొఫెసర్ కే లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర రావు, విశ్రాంత మండల అధికారి సి.



రామ రాజు , మహేంద్ర, సంపత్ రమేష్, జిల్లా బాధ్యులు ఆర్. వెంకటేశ్వరరావు, కే శంకర్, జి అశోక్, కే రాజమౌళి, డి. శ్రీహరి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో స్వాములు ఇరుముడి....

### -శబరిమల ద్వారక బయలుదేరిన అయ్యప్పలు

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి,జనవరి 8: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నాగారం కు చెందిన అయ్యప్ప మాల ధారణ స్వాములు అత్యంత నియమ నిష్టాగరిష్టలతో దీక్ష సాగించారు.మండల రోజులు పూర్తికా వస్తున్న దృష్ట్యా గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రముఖ గురుస్వామి వేదమంత్రోచరణల మధ్య బంధువులు గ్రామస్తుల సమక్షంలో బుధవారం ఇరుముడి ధరించారు. అయ్యప్ప శరణు ఘోష మారు మ్రోగగా స్థానిక మహిమాన్విత తల్లి శ్రీ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భిక్ష స్వీకరించారు.అనంతరంస్వాములుకొందరుశబరిమలకు,మరికొందర ం ద్వారకా పూడి కి తరలి వెళ్లారు. బయలుదేరిన వారిలో గురుస్వాములు బమ్మెర సంపత్ గౌడ్, గుండ్ల సుధాకర్ నాయిని



వెంకన్న కుమార్ నరేష్ పోలోజు శివ నరేష్ బత్తి పట్ల కుమార్ ఎలేందర్ బానోతు నరేష్ కొండపర్తి సంతోష్ బైర సంతోష కొత్తపల్లి మహేష్ పత్తి పట్ల అశోక్ మణి చిర్రబోయిన దేవరాజు గుర్రం రాజేష్ రాకేష్ అయ్యప్ప రెడ్డి దేవేందర్ వెంకన్న ఉన్నారు.

# గంగారాం తండాలో ఉచిత వైద్య శిబిరం





### -ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ మనోహర్ వేపూరి ఎం.బీ.బీ.ఎస్

కొడిమ్యాల జనవరి 08.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో బుధవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ మనోహర్ వేపూరి ఎం.బీ.బీ.ఎస్.డాక్టర్ 230 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బి.ఆర్ .ఎస్.మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో డాక్టర్ మనోహర్ ఎంబిబిఎస్ ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు చేసి ఎంతో మంది రోగులకు అత్యుత్తమమైన వైద్యం అతి తక్కువ ఖర్చుతోఅందిస్తున్నారనిఅన్నారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు గంగారం తండాలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోజ్యా నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ.వినోద్,యూత్ నాయకులు అల్లేశ్వరి గణేష్, ఆర్.ఎం.పి.పీఎంపీ.కొడిమ్యాల మండల ప్రధాన కార్యదర్శి రామిడి సతీష్ రెడ్డి,ప్రథమ చికిత్స వైద్యులు రొక్కం రాజేందర్ రెడ్డి, గంగాధర్, గ్రామ ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది రాజు, భరత్, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

తెలంగాణ పత్రిక జనవరి 8 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రము కు చెందిన యువకులు మంద రాజు, జిల్లపల్లి పవన్కళ్యాణ్ లు డిసెంబర్ 31 రోజున రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వీరిది నిరు పేద కుటుంబం అయినందున మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 10,000 వేల రూపాల చొప్పున 20,000 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ఇవ్వగా ఇట్టి నగదును మండల కాంగ్రెస్ నాయకులు అందచేశారు.ఈ కార్యక్రమం లో %తీస్త్రజూతీం% జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి రాజన్న, బండ రాకేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరికొండ నవీన్,కుమ్మరి సతెన్న,కసనగొట్టు శేకర్ ,



బొమ్మేన గోపి,గంగాధర్, తోట్ల ఉదయ్,అజీజ్ , జిల్లపెల్లి వెంకటేష్,గుర్రం బాపు,దుంపల మురళి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం...





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ప్రైవేట్ కుదిరిటిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు**
**- పెద్దపల్లి ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో డీఈఐసి సెంటర్ ఏర్పాటు**
**- త్వరలో మరోసారి దివ్యాంగులు గుర్తించి అర్హులను ఎంపిక చేస్తాం**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-08 (తెలంగాణ పత్రిక): దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసామని, ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందించేందుకు నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ క్యాంపు నిర్వహించామని, మన పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 190 మంది దివ్యాంగులను ఎంపిక చేసామని, వారికి నేడు అవసరమైన పరికరాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరొక మారు నిర్ధారణ క్యాంపు నిర్వహించి మిగిలిన దివ్యాంగులకు కూడా ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని, గతంలో కంటే ఔట్ పేషెంట్ సంఖ్య, ప్రసవాల సంఖ్య, వివిధ శస్త్రతల సంఖ్య పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిందని, దీనికి కృషి చేసిన కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిని వంద పడకలకు విస్తరిస్తున్నామని, నెలాఖరు నాటికి టెండర్ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలు ఆసుపత్రులలో డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రస్తుతం మన ప్రభుత్వాసుపత్రులలో అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

**-నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ (టోనీ)**
**-ఇందిరమ్మ కాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం నరేష్ ఆధ్వర్యంలో..**

సిరిసిల్ల, జనవరి 08,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన అక్కేలా ఉమ శ్రీనివాస్ 32000 రూపాయలు, బి. నవనీత బాబు 16000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను , లబ్ధిదారులకు కు అందజేసిన స్థానిక నాయకులు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ %ం% వేములవాడ శాసన సభ్యులు, (జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కె కె మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ (టోనీ), రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ (చోటు) కృతజ్ఞతలు తెలిపిన అక్కేలా ఉమ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు.. ఈ కార్యక్రమంలో %గావీజ% వైస్ చెర్మెన్ నెరేళ్ల నర్సింగమ్ గౌడ్, డైరెక్టర్ పొన్నాల పర్శారములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు హారిక రెడ్డి, చెన్నామనేని ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, మాజీ వార్డు సభ్యులు దుస మహేందర్, పడిగే రాములు, భాగ్యలక్ష్మి, శ్యామల, మద్దికుంట లక్ష్మీ, రాదవ్వ బూర రేనవ్వా, తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8:జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ దగ్గర్లో లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, ఎలెక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు అనీల్, ఇందిరా తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-వైద్యం పేరుతో ఇష్టానుసారంగా దోచుకోవడం అన్యాయం**
**-ఓపి,అనస్తిషియా ఫీజుల పెంపు వెనక్కి తీసుకోవాలి**
**-ఆర్డీవో ఆఫీసు వద్ద ఎంసిపిఐ(యు) ఆందోళన**




నర్సంపేట జనవరి 8( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఆసుపత్రులను నిర్వహిస్తూ ప్రజలను దోచుకుంటున్న వైద్యులపై చట్టరీత్య చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఓపి అనస్థీషియా ఫీజుల పెంపు ఆలోచనలను ఐఎంఏ విరమించుకోవాలని కోరారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య)-ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైద్యం పేరుతో నిబంధనలు విరుద్ధంగా దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట ఆర్టీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి మెమోరాంఢం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజల అనారోగ్యాలను ఆసరా చేసుకుని వైద్యం పేరుతో నిబంధనలు పాటించకుండా ఆసుపత్రులకు వచ్చే పేద మధ్యతరగతి రోగులకు ఓపి టెస్టులు ఐపి ఆపరేషన్ అంటూ వేలాది రూపాయలను మానవత్వం ప్రదర్శించకుండా దోచుకుంటున్నారని అవసరం లేకున్నా అదిక కమిషన్ వచ్చే మందులను రాస్తున్నారని ఈ క్రమంలో డాక్టర్లు వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని సేవా దృక్పథాన్ని మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి మెడికల్ డ్రగ్ మాఫియా పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలు గాలిలో దీపంలా తయారైందని అనారోగ్యం బారిన పడితే ఆస్తులన్నీ అమ్మి అప్పుల పాలై దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఇవేమీ చాలవు అన్నట్లు ఐఎంఏ ఆధ్వర్యంలో ఓపి అనస్థీషియా ఫీజులు పెంచడం అన్నారు. ఇప్పటికైనా అలాంటి ఆలోచన విరమించుకొని ప్రభుత్వా నిబంధనల ప్రకారం ప్రజలకు వైద్యాన్ని అందించి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీ నిర్వహించి నిబంధనలను పాటించని ఆసుపత్రులపై వైద్యులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి. మాషుక్, నాయకులు బెజ్జంకి అచల, గణిపాక బిందు, గడ్డం నిర్మల, జన్ను నీల, తిరుపల్లి లక్ష్మి, పల్లెపు. ఐలమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో'క్యాలెండర్'పాత్ర కీలకం..

**- గాయత్రి గ్రూప్స్ వద్దిరాజు కిషన్.**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 8: ప్రతి వ్యక్తి జీవితంలో క్యాలెండర్ పాత్ర కీలకమైనదని గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్ అన్నారు. మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి శోభన్ కు చెందిన శోభన్ ట్రావెల్స్-రైస్ మర్చంట్ క్యాలెండర్2025 ఇనుగుర్తి కిషన్ స్వగృహంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో ప్రతి వ్యక్తి రోజువారి తేదీలతో పాటు వారాలు నక్షత్రాలు తిథులు శుభాశుభ ఘడియలు మాసాలు రుతువులు తెలుసుకోవడానికి కాలమానిని ఎంతగానో సహకరిస్తుందన్నారు. శోభన్ ట్రావెల్స్ పేరున క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని శోభన్ కు



కితాబిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్,బైరు అశోక్ గౌడ్,బుర్ర శ్రీనివాస్,బొల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

గంగాధర జనవరి 08 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బుదవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తు పనులను శక్తి సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది అని అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్ తయారీ ని ప్రభుత్వం మహిళా సంఘాలకు అప్పగించింది అని స్వశక్తి సంఘంలోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవడానికి 10 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. అనంతరం గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల పరిషత్





కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. కల్యాణ లక్ష్మితో పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని అమ్మాయిల వివాహానికి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కల్యాణ లక్ష్మి అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్న డా.కంభంపాటి..

**-నర్సంపేట నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే**



నర్సంపేట జనవరి 8( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నిన్న జరిగిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులుచేసినదాడినిహేయమైనచర్యగాపిరికిపందలుచేసేటువంటి పనిగా అంతేకాకుండా ప్రజాస్వామ్య ముసుగులో పోలీసులు నీడలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను అంతేకాకుండా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అనుకుంటూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్య విలువలకు తెలియదు ఈ రకమైన దాడులు చేయడం ప్రజాస్వామ్య నిరంకుషకానికి నిర్దర్శనమని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మాన విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారని విలువలు లేని రాజకీయాలు కానీ పనులు కానీ రాజకీయ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేయరని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తెలుసుకుంటే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కానీ కార్యకర్త కానీ రోడ్డుమీద నడవలేరని తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు చేయలేరని గుర్తుంచుకోవాలని విలువలు పద్ధతులతో కూడినటువంటి రాజకీయలు చేయాలని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త శివాజీ లాగా ఈ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తారని ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అవసరమైతే ఏ రకమైనటువంటి కార్యక్రమాలు ప్రజల కోసం నిర్వహించడానికి సిద్ధంగా ఉంటారని తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఖబడ్దార్ మీ పిరికిపంద చర్యలకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు బెదరులని రాబోయేటువంటి రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు ఎగురుతుందని ఈ సందర్భంగా వివరించారు.

# ఐ సి డి ఎస్, సిడిపిఓ ఆధ్వర్యంలో అన్నప్రాసనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం...

జగిత్యాల జనవరి 8 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి)బీరాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున ఐసిడిఎస్ సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నపాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేష్,ఆసుపత్రి హెచ్ ఓ ప్రేమల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి , రజిత, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి రాణి , ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు



,బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సాతారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కి కుర్చీల బహుమతి

మల్లాపూర్: జనవరి 8 2025 (తెలంగాణ పత్రిక) కీ.శే. శనిగారపు పుష్పాలత (తెలుగు)మేడం జ్ఞాపకార్థం వారి భర్త శ్రీ శేర్ల లక్ష్మణ్ 10000/- విలువగల 5 కుర్చీలు(ఎస్ ఆకారం) జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ సాతారంకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. వారికి పాఠశాల తరపున ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని బృందం విద్యార్థులు, పలువురు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గురుకులాల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష

**-దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 1వ తేదీ**
**-పరీక్ష తేదీ 23-02-2025**
**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, జనవరి 08,(తెలంగాణ పత్రిక)2025 - 26 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆయా గురుకులాలు స్వీకరిస్తున్నాయి.అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలి దొడ్డి, అలుగునూర్ సీఓఈలలో 9 వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన జారీ చేశారు. దరఖాస్తుని %ట్ట్రజూం:ౌ/స్త్రషెవ్.ఎన్ర్ష్త్స్ర.స్త్రశీఱ.ఱఅ% ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని సూచించారు. ఆయా ఖాళీల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 01-02-2025 ఆఖరి తేదీగా ప్రకటించారు. పరీక్ష 23-02-2025న నిర్వహించనున్నారు.అప్లైచేసుకునేందుకు కావలసిన సర్టిఫికెట్లుకులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ, ఫోటో కావాలి.అభ్యర్థులసహాయార్థం కలెక్టరేట్ లో సహాయ కేంద్రంఅభ్యర్థుల సహాయార్థం సర్టిఫికెట్స్ సత్వరం జారీ చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యలయ పనివేళ్ళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 05 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు.

# లడ్డూ తయారీ కేంద్రం తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్



వేములవాడ జనవరి 08 తెలంగాణ దినపత్రికశ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు? ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

# ఐకెపి-వివోపి ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ..

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8:బుధవారం కామారెడ్డి పరిధిలోని కళాభారతిలో నిర్వహించిన ఐకెపి-వివోపి ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాట్లాడుతూ, పిఓపి చేసినటువంటి పోరాటాలు ఎన్నో కావున మా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ గౌస్ ఖాన్,వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మనోజ్ శివరాం నాయక్, జిల్లా మండల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీజీ అభిలాష బిస్త్

**-మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్ ఫలితాలు.**
**-సిబ్బంది కొరత ఉన్నపట్టికి సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుంది: డీజీ అభిలాష బిస్త్.**



(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 08) వార్షిక తనిఖీలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాలమేరకు బుధవారం నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన డీజీ అభిలాష బిస్త్ ను పుష్ప గుచ్చం అందించి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ , అనంతరం డీజీ పోలీసుల వందనం స్వీకరించారు. పరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది పరేడ్, టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మడ్ రిజర్వ్ కార్యాలయం, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ రికార్డ్ లను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించరు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో సెక్షన్ సిబ్బందితో మాట్లాడుతూ. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బంది సర్వీస్ బుక్ ఆన్లైన్/ ఆఫ్ లైన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉండాలని అన్నారు. పోలీస్ సిబ్బంది కి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని అన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గత సంవత్సరంలో జరిగిన క్రైమ్స్, నేరాల నివృత్తికి జిల్లా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన %ూ-చీుఎ%, ట్రాఫిక్ రద్దీ నివారణకు తీసుకున్న చర్యల గురించి డీజీ. వివరించారు. ఆనంతరం డీజీ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం మంచి ఫలితాలను తీసుకువచ్చారు, జిల్లా పోలీసుల పని తీరును అభినందించారు. మహిళా సిబ్బంది అన్నీ రకాల విధులను నిర్వహించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని,అన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఏ ఒక్కరూ తప్పు చేసిన మొత్తం పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. సిబ్బంది హెల్త్ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-%××% ఐజి వి.సత్యనారాయణ. అదనపు ఎస్పి (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు...





**-సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 08) జిల్లా కేంద్రం సంగారెడ్డి ఐబి లో రైతు సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించరు %ఱ+××జ% చైర్మన్ సంగారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ రైతుల తో కలసి సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలభిషేఖం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభూత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు రైతు భరోసా 12000 చేసినందుకు సంగారెడ్డి నియోజకవర్గ రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు. సీడీసీ చైర్మన్ రాంరెడ్డి. సంగారెడ్డి మార్కెటింగ్ చైర్మన్ రామచందర్ నాయక్. సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్. ఆత్మ కమిటీ చైర్మన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి ఆనంతకిషన్. ప్రభు,సదాశివపేట మండల ప్రెసిడెంట్ సిద్దన్న పార్టీ మండల ప్రెసిడెంట్ మోతి లాల్ నాయక్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్. వెంకట్,చిత్తరి యాదగిరి, కసిని రాజు, కిరణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

# మరణములోనూ జీవించిన ఆదర్శ మహిళ సోమా సరోజిని. గుండా రమేష్



సూర్యాపేట జనవరి 8 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డుకుచెందిన సోమ సరోజిని (85) అనారోగ్యంతో మృతి చెందినది. ఈ సందర్భంగా స్పందన శరీర అవయవదాన సంస్థ అధ్యక్షులు గుండా రమేష్ మాట్లాడుతూ సోమా సరోజిని జీవించి ఉన్నంతకాలం సమాజానికి సేవలందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని కొనియాడారు. తాను మృత్యువుతో పోరాడుతూ తన మరణం పిదప శరీర భాగాలను ఆపదలో ఉన్న అవసరమైన వారికి దానం చేయాలని సంకల్పించగా వారి కుటుంబ సభ్యులు గుంటూరు రవి నాగలక్ష్మి దంపతులు ఆమె ఆఖరి ఆశయాన్ని నెరవేరుస్తూ పార్థివ దేహాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ వైద్య కళాశాలకు విద్యార్థుల పరిశోధన నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ మరణాంతరం శరీరాన్ని బూడిద చేయకుండా ఇంకొకరికి ఉపయోగపడే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన శరీర అవయవదాన సంస్థ ప్రధాన కార్యదర్శి మిట్టగోల కోటయ్య కోశాధికారి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సీఐ మహేందర్ రెడ్డి





పాలకుర్తి జనవరి 08(తెలంగాణ పత్రిక):జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా టెక్నో స్కూల్ నందు సి.ఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన, సైబర్ క్రైమ్ పై సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (%ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ%) లో నమోదు చేయండి. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు సుధా పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్, డైరెక్టర్ నీలిమ , సిఐ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-08 (తెలంగాణ పత్రిక): క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భ సంచిలో పెద్ద గడ్డలతో బాధ పడిందని, ప్రభుత్వ ఆసుపత్రి కు స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయగా జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణ లో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి దాదాపు కేజీ నర యూటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా 2 గడ్డలు, గర్భ సంచిని తొలగించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష..



ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనుకుట్ల శ్రీనివాస్,టీడీపీ ఉప సర్పంచ్ వడ్లూరి భూమయ్య మరణించగా,9వ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష.ఈ కార్యక్రమంలో పల్లె రాకేష్, మేకల వెంకటేష్, ఎనుగుల కుమార్, పల్లె సుధాకర్,పులిపాక లక్ష్మయ్య,పల్లె ప్రవీణ్, పులిపాక మహేష్,పులిపాక రాయమల్లు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక సహాయం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలో అనారోగ్య సమస్యలతో చనిపోయిన మారుపాక రమేశ్, కుటుంబానికి తన చిన్ననాటి స్నేహితులు అందరు కలిసి మృతి చెందిన రమేష్, ని స్మరించుకుని దిన కర్మ రోజు 15000/- రూపాయల వంట సామాను కుటుంబ సభ్యులకు అందివ్వడం జరిగింది.

# తెలంగాణ పత్రిక వార్తకు స్పందన...


తెలంగాణ పత్రిక

పల్లె దావాఖాన తెరిచి ఉండేది ఎప్పుడు?

## -అందుబాటులోకి వచ్చిన పల్లె ధావఖాన సేవలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని డిసెంబర్ 29 తెలంగాణ పత్రిక లో ప్రచురితమైన.. పల్లె దవాఖానా తెరిచి ఉండేది ఎప్పుడు?.. వార్త కథనానికి స్పందించిన అధికారులు బుధవారం రోజున పల్లె దవాఖానలో సేవలు ప్రారంభించారు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తు తెలంగాణ పత్రిక స్పందనకు స్పందించి సేవలు ప్రారంభించినందుకు స్థానికులు తెలంగాణ పత్రికను అభినందించారు



# కాంగ్రెస్ దాడి పట్ల బిజెపి నిరసన..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 8: హైదరాబాద్ బిజెపి ఆఫీస్ పై మంగళవారం యూత్ కాంగ్రెస్ దాడి చేయడం పట్ల మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో బుధవారం బిజెపి నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారం గుండాయిజంతో కర్రలు రాళ్లు కోడిగుడ్లతో బిజెపి ఆఫీస్ పై దాడి చేయడం హేయమన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలన్నారు..కార్యక్రమంలో రాస యాకి రెడ్డి,చందు రాజు,దూస్స యాకయ్య కొప్పు లక్ష్మణ్,తోట రమేష్,నవీన్ మనోజ్ సురేష్ పాల్గొన్నారు.

# పరిహాసం..

ఒక ప్రాజెక్టు కారణంగా ఎవరు తమ సర్వస్వమూ కోల్పోతున్నారో వారికి తొట్టతొలిగా న్యాయం జరగాలి. పూర్తిస్థాయి పునరావాసం, జీవనోపాధి కల్పించి, ఆ తరువాతనే ప్రాజెక్టు పనిని తలకెత్తుకోవాలి. ఇది అంతర్జాతీయ పునరావాస సూత్రం. చేపడుతున్నది భారీ బహుళార్థక ప్రాజెక్టు అయినప్పుడు, అది పూర్తి కావటానికి ఏళ్లకు ఏళ్లు పడుతున్నప్పుడు, ఆ భారీతనం వల్లనే వందలాది గ్రామాలు ముంపునకు గురై, లక్షలాది మందీ నిర్వాసితులు అవుతున్నప్పుడు– ప్రభుత్వాలు మొట్టమొదటగా దృష్టి పెట్టాల్సింది పునరావాస కల్పన మీదనే! కానీ, మనదేశంలో ఏ ఒక్క ప్రాజెక్టు విషయంలోనూ ఇలాంటి సహజ న్యాయ విధానం అమలు కాలేదు. మన రాష్ట్రంలో వందలాది గిరిజన గ్రామాలను ముంచెత్తే పోలవరం ప్రాజెక్టు లక్షల మంది ఆదివాసీల బతుకులను అస్తవ్యస్తం చేస్తోంది.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## -స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
## -త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8:స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం



ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రేడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 44 ఎకరాలు రెండు ప్రాంతాల్లో గుర్తించామని, మిగతా భూములు ఈ నెల 20 లోగా గుర్తిస్తామని తెలిపారు. వీడియో అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 150 ఎకరాలు మిగిలిన 22 మండలాల్లో భూములు సబ్ స్టేషన్ దగ్గర్లో గుర్తించాలని సూచించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్, విద్యుత్ శాఖ ఏఈ లు, ఏపిఎం లు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. అటవీ, దేవాదాయ, ఇరిగేషన్, తదితర ప్రభుత్వ భూములు సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల దూరంలో కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, తదితరులు, కామారెడ్డి జిల్లా అటవీ అధికారిణి నిఖిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్.ఈ. ఎన్.శ్రావణ్ కుమార్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే...

## -జాతీయ ఐకాన్ అవార్డ్ ప్రధానోత్సవ దరఖాస్తుల ఆహ్వానం.



జగిత్యాల జనవరి 8(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే 194 వ జయంతి మరియు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గల సామాజిక సేవ చేసే దృక్పథం కలిగిన ప్రతి ఒక్కరికి సకల మర్యాదలతో సన్మానం చేస్తూ వారిని రవీంద్ర భారతి, మెయిన్ హాల్, హైదరాబాద్ లో జనవరి 20 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు, సినిమా నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవీ కళాకారులు, పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణవేత్తలు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, గాయకులు, నాట్య మరియు స్టేజి కళాకారులు, స్టంట్ మరియు కరాటే మాస్టర్లు మరియు ఇతర అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరికి మేము సకల మర్యాదలతో సన్మానం చేసి జాతీయస్థాయి పురస్కారం ఇచ్చుటకు నిర్ణయించినాము నిర్నిత ఫారం తగు డాక్యుమెంట్స్ తో జనవరి 12-01-2024వరకు నీ ఫోన్ నెంబర్ కు6302908528 కు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## - పునర్నిర్మాణ మండల అడక్ కమిటీ అధ్యక్షులుగా బర్కుటం తిరుపతి ( తాత్కాలిక ) ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మంగళవారం రోజున జరిగిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ గుర్తుతెలియని దుండగులు చింపి వేయడం జరిగింది ఇట్టి సంఘటనపై గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు బుధవారం రోజున మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉప కులాల వర్గీకరణ ఏబిసిడి అంశం సుప్రీంకోర్టు తీర్పు అమల్లో భాగంగా రానున్న 07 ఫిబ్రవరి 2025 రోజున హైదరాబాద్ లో జరగనున్న వేయి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమం విజయవంతం చేయు ప్రయత్నంలో బుధవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగ మాదిగ ఉపకులాల అభ్యున్నతి కొరకు ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణ కమిటీ నిమిత్తం



మండల కేంద్రంలో హడక్ కమిటీ ( తాత్కాలిక కమిటీ) ఏర్పాటు చేశారు మండల కన్వీనర్ గా బర్కుటం తిరుపతికో కన్వీనర్ మిద్ద సత్యనారాయణ ఇరిగి సందీప్ పంగ బాలరాజు జోగు జగన్ నరేష్ గద్దల గణేష్ గుండెల్లి కళ్యాణ్ చింతల సంజవు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్...



రామడుగు మండలం తెలంగాణ పత్రిక జనవరి 8: దేశరాజ్ పల్లి గ్రామం లోగామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సీఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పొలు (నర్సయ్య) సూచన మేరకు బుధవారం రోజున రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ లో మెంబర్ గా నామోదు చేసుకున్న పది కుటుంబాలకి ఆర్థిక భద్రత లో భాగంగా ఒక్కో కుటుంబానికి 1000 చొప్పున మొత్తం 10000 రూపాయలు మరియు పది కుటుంబాలకి పది రకాల నిత్యావసర సరులుకు అందించడం జరిగింది.కార్యక్రమంలో గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ మాట్లాడుతూ గామా ఫౌండేశ్ వారు అందిస్తున్న సేవలు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలి అని ఆయన చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గామా ఫౌండేషన్ చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ ఎం సి ఓ సంధ్య చిరంజీవి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

# విఫల నాయకుడి నిష్క్రమణ

అతడు పది సంవత్సరాల క్రితం లిబరల్ పార్టీకి అనూహ్య విజయం చేపట్టిన నేతగా నీరాజనాలు అందుకున్నాడు. ఇప్పుడు అతని ఉనికి పార్టీని పాతాళానికి దించుతుందంటూ అదే పార్టీ నేతలు తూర్పారపడుతున్నారు. అతడే కెనడా ప్రధాని, 53 సంవత్సరాల జస్టిన్ ట్రూడో. ఇంటా బయటా తలెత్తిన పరిస్థితి కారణంగా ఉక్కిరి బిక్కిరితో పార్టీ, ప్రభుత్వ పదవి నుంచి తప్పుకొంటూ సోమవారం నాడు ఆకస్మికంగా రాజీనామా ప్రకటన చేశాడు. ఈ నెల 27న ప్రారంభం కావాల్సిన పార్లమెంటు సమావేశాలను మార్చి 24 వరకు సస్పెండ్ చేశారు.

## ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలి

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం త్వరలోనే ఈ భూగోళంపై అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారనుంది. అందువల్ల వ్యక్తిగత, సమిష్టి స్వేచ్ఛల పరిరక్షణకు, పెంపునకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించాల్సిన ప్రత్యేక బాధ్యతను ఈ 75 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తీసుకు వచ్చాయి. భారత త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడుతుండగా ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా అభివాదం చేస్తుంటే, ఆ పతాకంలోని మువ్వన్నెలు సమ్మిళితమైన సంస్కృతిని మనకు గుర్తు చేయాలి. ఈ సంస్కృతే ప్రపంచంలోని విశిష్టమైన, అతి గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. ఈ చారిత్రక సందర్భంగా, నిరంకుశపూరితమైన అహంకారం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు అనుమతించబోమని లేదా విద్వేషాలను రెచ్చగొట్టి భారతీయుల సమైక్యతను దెబ్బ తీసేందుకు అనుమతించ బోమని మనం తీర్మానించుకోవాలి. జాతీయ పతాకానికి మనం ఘనంగా సమర్పించగలిగిన వందనం ఇదే. ఉక్కిరిబిక్కిరి చేసిన వలస పాలన నుండి బయటపడి విస్తృతమైన బ్రిటీష్ పాలిత భూభాగాలు, సంస్థానాల నుండి ఒక దేశంగా భారత్ ఆవిర్భవించింది. ఈ ఐక్యత ఏదో రాత్రికి రాత్రే హఠాత్తుగా సాకారమై పోలేదు. మహాత్మా గాంధీ రగిల్చిన స్ఫూర్తితో, విదేశీ పాలనను అంతమొందించాలని భావించే భారతీయులందరినీ సమైక్య పరిచిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇది సాకారమైంది. బహుళ భాషలు, మతాలు, కులాలు, సామాజిక హోదాలతో నిమిత్తం లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా భారతీయులందరినీ ఈ ఉద్యమం ఏకం చేసింది. ఆ సమైక్యత భారత దేశానికి చాలా అమూల్యమైనది. భారతీయ గుర్తింపును చిన్నాభిన్నం చేసే మతోన్మాద విచ్ఛిన్నకర, భాషాపరమైన దురభిమానంతో కూడిన, నిర్లక్ష్య పూరితమైన కులతత్వ, లింగ వివక్షతతో కూడిన ప్రచారాల ద్వారా ఈ సమైక్యతను చెదిరిపోనివ్వరాదు. భారతీయులపైకి భారతీయులనే పురిగొల్పడం ద్వారా అటువంటి ఎత్తుగడలు తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలను కలిగించవచ్చు. కానీ, మహత్తర దేశంగా ప్రగతి వైపు సాగే భారతదేశపు పంథాను బీటలు వారుస్తాయి. లేదా అడ్డంకులను సృష్టిస్తాయి. వలస పాలన మన సంపదలను దోచేసింది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పేద వర్ధమాన దేశంగా మనం జీవితాన్ని ఆరంభించాం. ఆ స్థాయి నుండి నేడు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు కీలకమైన, ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఆవిర్భవించే స్థాయికి ఎదిగాం. 1991లో ప్రారంభించిన ఆర్థిక ఉదారవాద విధానాలు మన ఆర్థికాభివృద్ధిపై నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. అదే సమయంలో, దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక అసమాతల అంతరాన్ని తగ్గించడమనేది ప్రభుత్వ విధాన ప్రధాన సూత్రంగా మారింది. అందరినీ కలుపుకుని పోయేలా సమ్మిళిత ఆర్థిక వృద్ధి పంథాను మనం కొనసాగిస్తున్నందున, ఆదాయ అంతరాలను మరింత విస్తరిస్తూ, సంక్షేమ ప్రయోజనాలను కేవలం ఎంపిక చేసిన కొద్దిమంది వ్యాపారవేత్తలు మాత్రమే అనుభవించడానికి మనం అనుమతించరాదు. ఉపాధి కల్పించలేని అభివృద్ధి ఏ ఆర్థిక వ్యవస్థకూ సురక్షితమైనది కాదు. నిరుద్యోగం మన మానవ వనరులను గరిష్టంగా ఉపయోగించడానికి అనుమతించకపోవడమే కాకుండా సామాజిక అసమ్మతి, విభజన రాజకీయాలు పాదుకొనడానికి కూడా వెసులుబాటు కల్పిస్తుంది. రాబోయే పాతికేళ్ళ స్వతంత్ర భారతం వైపుగా మనం పయనిస్తున్నందున, విద్య, నైపుణ్యాలు, అనువైన ఉపాధి, యువ పారిశ్రామికవేత్తలకు, ఆవిష్కర్తలకు తోడ్పాటునందించడం ద్వారా యువతరాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవడం మన లక్ష్యంగా వుండాలి. ఇందుకు విద్య, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా సులభంగా రాకపోకలు అవసరం. మతోన్మాద, భాషాపరమైన అడ్డంకులు అటువంటి రాకపోకలను ఆటంకంగా తయారవుతాయి. అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రమాదాన్ని భారతీయ పారిశ్రామికవేత్తలు కచ్చితంగా గుర్తించాలి. జాతీయ ఐక్యత కోసం తమ గళమెత్తాలి. విచ్ఛిన్నకర, విభజన రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నపుడు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకోరాదు. స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం...

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాట్లు**
**- దేవాదాయ, ఇరిగేషన్ శాఖలో ఉన్న స్థలాలను గుర్తింపు**
**- అందుకు ఆసక్తి ఉన్న మహిళా సంఘ సభ్యులు ముందుకు రావొచ్చు**
**- ప్రభుత్వం అన్ని విధాలా బాసటగా నిలబడుతుంది**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 8:– సోలార్ పవర్ ప్లాంట్ లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టికి అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, పట్టణాలలో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుకు, అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం



చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్ డి ఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ అంబాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎవరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు

హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార జైలు శిక్షతో పాటు 7,000/– రూ. జరిమానా విధింపుజిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు తప్పవు.ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు.హత్యానేరం ఋజువై నందున నేరస్తునికి జీవిత కారగార జైలు శిక్షతో పాటు7,000/– రూ. జరిమానా విధించిన వనపర్తి జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్, సునీత తేది:08-01-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.కేసు యొక్క వివరాలుఆత్మకూరు పోలీస్టేషన్ పరిధిలోని బాలకిష్టపూర్ తాండ కు చెందిన మూడవత్ మణెమ్మ ను భర్త గోపాల్ నాయక్ పెట్రోల్ పోసి తగులబెట్టి చంపినందున కొడుకు కృష్ణ ఫిర్యాదు పై తేది:05-11-2020 అప్పటి ఆత్మకూరు ఎస్సై, ముత్తయ్య %ఎతీ.అశీ% 106/2020 యు/ఎస్ 302, 498 (ఎ) ఐపీసీ నందు కేసు నమోదు చేయగా తేదీ 20.122020 రోజు మృతురాలు మరణించగా అప్పటి సీఐ సీతయ్య గారు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. మృతురాలు ఇచ్చిన మరణ



వాంగ్మూలంపై విచారణ జరిపి భార్యను వేధింపులకు గురిచేసి పెట్రోల్ పోసి చంపిన నిందితుడు మూడవత్ గోపాల్ పై అప్పటి సీఐ సీతయ్య గారు ఛార్జ్ షీట్ ఫైల్ చేయనైనది ప్రస్తుత సీఐ, శివకుమార్ గారు, ఎస్సై, నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్, సత్యం, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. గోపాల్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ గారు తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

**- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08రాష్ట్రంలో నిరుపేద మహిళలను లక్షాధికారులను చేయడం లక్ష్యంగా స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు అంశంపై సహచర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసారి అనసూయతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక బృందాల ద్వారా 1000 మెగావాట్లు విద్యుదుత్పత్తి లక్ష్యంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి చెందడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకోసం ఒక్కో జిల్లాలో 100 నుంచి 150 ఎకరాల వరకు స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని కలెక్టర్లు జనవరి 20వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. స్థల గుర్తింపు పూర్తి అయిన తర్వాత బ్యాంకర్లతో మాట్లాడి సపోర్ట్ సిస్టం ను ఏర్పాటు చేయాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విషయమై వనపర్తి జిల్లాలో ఇప్పటికే 15 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందని, మిగతా త్వరలోనే గుర్తిస్తామని బదులిచ్చారు. అదేవిధంగా బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని 20వ తేదీ లోపు పూర్తి వివరాలు సమర్పిస్తామని చెప్పారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, డి ఎల్ పి ఓ రఘునాథ్, అటవీ అధికారి నిఖిల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న ఉప ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటన



**- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 9.30 గంటలకు రేవల్లి మండలం తల్పనూర్ గ్రామంలో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం గోపాలపేట మండలంలో ఎదుట్ల గ్రామంలో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో వనపర్తి మండలానికి చెందిన ఖాసింనగర్, చిమన్ గుంటపల్లి, మెట్టుపల్లి, నాగవరం గ్రామాలకు చెందిన( 4 ) 33/11 కే.వి., పెద్దమందడి మండలానికి చెందిన పామిరెడ్డి పల్లి గ్రామ 33/11 కే.వి., గోపాల్ పేట మండలం, చెన్నూరు గ్రామానికి సంబంధించిన 33/11 కే.వి., శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన 33/11 కే.వి మొత్తం 7 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం కలక్టరేట్ లో అధికారుల సమావేశం ఉన్నందున ఇట్టి కార్యక్రమాలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని బుధవారం కలక్టర్ వనపర్తి విద్యుత్ శాఖ కార్యాలయం, గోపాల్పేట మండలం ఎదుట్లా సబ్ స్టేషన్ ను సందర్శించి ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ డి.ఈ శ్రీనివాస్, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, గోపాల్ పేట ఎస్.ఐ. ఇతర అధికారులు కలక్టర్ వెంట ఉన్నారు

## శాస్త్రీయ సంప్రదాయ పరిరక్షణ...

స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతదేశంలోని వివిధ సాంకేతిక సంస్థలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అవార్డులు గెలుచుకున్నాయి. ఈ సంస్థల్లో చదివిన అనేకమంది విద్యార్థులు అంతర్జాతీయ పేరు ప్రతిష్టలు సాధించారు. మన రోదసి, సముద్రాల అధ్యయన శాస్త్రం, అణు కార్యక్రమాలు ఇవన్నీ కూడా మనల్ని ఎంపిక చేసిన దేశాల జాబితాలో నిలిపాయి. ఈ దేశాల శాస్త్రీయ పరాక్రమాలు, సాంకేతిక నైపుణ్యాలను యావత్ ప్రపంచం గుర్తించి, గౌరవించింది. విద్యాపరమైన సమగ్రతను పణంగా పెట్టి సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసే నాయకత్వం వల్ల మన శాస్త్రీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అణగదొక్కబడితే అది చాలా దురదృష్టకరం. ప్రాచీన కాలం నుండి భారత్ గర్వించదగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను కలిగి వుంది. కానీ, మన శాస్త్రీయ సమాజానికి అప్రతిష్టను తీసుకువచ్చే కుహనా సైన్స్‌కు ఒక ముసుగుగా లేదా సాకుగా మారరాదు. ప్రపంచ దేశాల సమూహంలో, సూత్రబద్ధమైన వైఖరులు అనుసరించినందుకు, వలస పాలనను వ్యతిరేకించినందుకు, రెండు అధికార గ్రూపులు ప్రపంచ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న వేళ మానవ హక్కులను సమర్థిస్తూ, శాంతి ప్రయోజనాలను పెంపొందిస్తూ అలీనోద్యమానికి నాయకత్వం వహించినందుకు భారతదేశం అపరిమితమైన గౌరవాన్ని పొందింది. మన పొరుగు దేశాలతో మన సంబంధాలు చాలా వరకు సామరస్యంగా వుంటాయి. కొన్ని దేశాలతో ఘర్షణలు వున్నప్పటికీ, శాంతియుత సహజీవనానికి వెసులుబాటు కల్పించేలా అవగాహనా వారధులను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. ప్రపంచ దేశాల్లో సరికొత్తగా తలెత్తే ఘర్షణలు, కొత్తగా రూపొందే పొత్తులు వున్నప్పటికీ ఈ వైఖరులనే మనం కొనసాగించాల్సిన అవసరం వుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో విశ్వసనీయ, గౌరవనీయ, మిత్ర దేశంగా మనం పరిగణించడం చాలా కీలకం. వ్యక్తిగత వైఖరులపై ఆధారపడి మన విదేశాంగ విధానం నడవడానికి మనం అవకాశమివ్వరాదు. సమర్థులైన దౌత్యవేత్తల మద్దతుతో, తెలివైన నాయకత్వం ద్వారా స్పష్టమైన చొరవలను అనుసరించాల్సి వుంది. యువత ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను పెంపొం దించడంపై భారత్ తప్పనిసరిగా దృష్టి కేంద్రీకరించాలి. పోషకాహార లోపంతో సరైన ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత వంటి సమస్యలు పునరుత్పాదక వయస్సులో వున్న మన పిల్లలు, మహిళల్లో ఎక్కువ శాతాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఇటీవల చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్–5) మనకు గుర్తుచేస్తోంది. ఇతర రంగాల్లో ముఖ్యంగా నీరు, పారిశుధ్య రంగాల్లో పోషకాహారానికి ప్రాధాన్యమిచ్చే విధానాలను మనం ముందుకు తీసుకెళ్ళినప్పటికీ నిర్దిష్టంగా పోషకాహార కార్యక్రమాలు చేపట్టేందుకు మనం హామీ కల్పించాల్సిన అవసరం వుంది.మన ఆరోగ్య వ్యవస్థలో వున్న అనేక రకాల బలహీనతలను కోవిడ్ వెల్లడించింది. వ్యాధి పట్ల అప్రమత్తత, నిఘా దగ్గర నుండి ఆరోగ్య సంరక్షణ

# ఆలయ కమిటీ పై... రచ్చ..!



## ముత్యాలమ్మ ఆలయం కమిటీపై రాసుకున్న రచ్చ..!

- ఎవరికీ తెలియకుండానే రహస్యంగా కమిటీ నియమకాల
- క్రిష్టియన్ సభ్యులను సైతం ఎలా నియమిస్తారంటూ మండిపాటు
- ప్రభుత్వ నిబంధనలను పాతరిస్తున్న ఆలయ ఇన్స్పెక్టర్
- కమిటీ సభ్యుల ప్రతిపాదంపై తుడుం దెబ్బ ఆగ్రహం
- కేవలం నాయకులకు అనుకూలంగా ఉన్న వారికే పదవుల



ఈనెల ఆరో తారీఖున ఆలయ నూతన కమిటీ ద్వారా ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం...

**అశ్వారావుపేట జనవరి 8 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం నందు వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం కమిటీ పై పలు విమర్శలకు తావనిస్తుంది. కమిటీ నియమించే సందర్భంలో ఎవరికి తెలియకుండా రహస్యంగా కమిటీ నియమకాలు జరిగాయని కమిటీలను కొందరు సభ్యులు క్రిస్టియన్స్ మతానికి చెందిన వారిని నియమించడంపై తుడుం దెబ్బ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యుల ప్రతిపాదం పై రోజుకు ఒక రహస్యాలు బయటపడటం మండలంలో చర్చనీయాంశంగా మారుతుంది.



కేవలం నాయకులకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ ఆలయం కమిటీ పదవులను కట్టబెట్టిందని జనవరి ఆరవ తారీకు అధికారకంగా కొత్తగూడెం జిల్లా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ బైల్ సింగ్ మరియు కమిటీ ఈవో సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో కమిటీ నియమాల పత్రాలను చదివించిన సంగతి అందరికి తెలిసిందే ! ఇటువంటి వివాదం గల కమిటీపై ఏడో తారీఖు సుమారు 50మంది తుడుం దెబ్బ నాయకులైన అశ్వరావు పేట దమ్మపేట మండలానికి చెందినవారు ఆలయం ప్రాంగణంలోని నిరసనలు తెలపటం ఓచర్చిని అంశంగా మారింది నిజానికి ఇది ఒక కోణం అయితే కమిటీలోని కొందరు వ్యక్తులను క్రిస్టియన్ సభ్యులను కమిటీ సభ్యులుగా నియమించడం హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఉందని హిందువుల మనోభావాలకు దెబ్బతీసే విధంగా కమిటీ నియమకాలు జరిగాయని ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వ అధికార యంత్రాంగం సైతం క్రిస్టియన్సకి కుల ధ్రువీకరణ పత్రాలలో అనేక ఇబ్బందులకు గురవుతుంటే దేవాదాయ శాఖకు ఇటువంటి చట్టాలు ఎందుకు తెలియటం లేదు అంతు పట్టణ రహస్యంగా ఉందని నిజానికి దేవదాయ శాఖ నియమకాలను నియమించే సందర్భంలో వ్యక్తుల వ్యక్తిగత విషయాలను కూడా పరిగణలోని తీసుకొని నియమకాలను చేపట్టాలని అటువంటిది ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఇష్టానుసారంగా అశ్వరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధి ఓ కమిటీని నియమించామని చెప్పటంతో అధికారులు సైతంవారి మాట కాదనలేక కమిటీని నియమించినట్లు సమాచారం ఏది ఏమైనా ఓ హిందూ దేవాలయంలో ఓ క్రిస్టియన్ సభ్యుని కమిటీల మెంబర్గా నియమించడంపై హిందూధర్మాని కించపరిచే విధంగా ఉంటుందని అశ్వరావు పేట హిందూ పరిషత్తు నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా శ్రీశ్రీశ్రీ చిలకల గండీ ముత్యాలమ్మ ఆలయంపై నియమించిన కమిటీని వీటినివెంటనే రద్దు చేయాలని స్థానికైనా ఆదివాసులకు అవకాశాలు కల్పించాలని చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించాలని అశ్వరావుపేట పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై జిల్లా ఆలయ కమిటీ ఇన్స్పెక్టర్ బైల్ సింగ్ చరవాణి ద్వారా వివరణ కోరగా దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారందేవాల యాల్లోని కమిటీ సభ్యులుగా క్రిస్టియన్ సభ్యులను నియమించటం చట్టవిరోధమని అటువంటి విషయం మా దృష్టికి రాలేదని కిందిస్థాయి అధికారులు తెలిపిన ప్రకారమే కమిటీని నిర్ణయించడం జరిగిందని మీడియా ముఖంగా తెలపడం జరిగింది



## కుబేర ఆగమనానికి రంగం సిద్ధం..?


'లవ్‌స్టోరీ' తర్వాత శేఖర్ కమ్ముల ప్రకటించిన సినిమా 'కుబేర'.'ధనుష్ హీరోగా, అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈసినిమా రూపొందుతున్నది' అనే ప్రకటన వెలువడిన మరుక్షణమే సినిమాపై బజ్ ఓ స్థాయిలో క్రియేటయ్యింది. ఈ సినిమా మొదలై దాదాపు రెండేళ్లు కావొస్తున్నది. షూటింగ్ కూడా నిదానంగా సాగుతున్నది. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ధనుష్ నుంచి 'సార్','రాయన్' సినిమాలు విడుదలయ్యాయి. 'ఇడ్లీ కడై' కూడా ఏప్రిల్ 10న విడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. దాంతో 'కుబేర' రిలీజ్ ఎప్పుడవుతుంది? అనేది ప్రేక్షకులకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే.. లేటెస్ట్ బజ్ ప్రకారం 'కుబేర' రిలీజ్ డేట్ లాక్ అయినట్టు తెలుస్తున్నది. ఈ ఏడాది జూన్ 20న ఈ సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. సునీల్ నారంగ్, పుస్కూరు రామ్మోహన్‌లతో కలిసి శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడు.



## నయనతారకు మరో షాక్..?

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఈ డాక్యుమెంటరీ విషయంలో నయన్ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ తమిళ స్టార్ ధనుష్ రూ.10 కోట్లకు దావా వేశారు. తాజాగా 'చంద్రముఖి' నిర్మాతలుకూడా నయన్‌కు లీగల్‌నోటీసులుఇచ్చారు. చంద్రముఖి చిత్రంలోని కొన్నిక్లిప్పింగ్స్‌ను అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో వాడుకు న్నారంటూ చిత్ర నిర్మాతలు నెట్‌ఫ్లిక్స్‌తోపాటు నయన్‌కు నోటీసులు జారీ చేశారు. రూ.5 కోట్లు పరిహారం కింద చెల్లించాలని అందులో డిమాండ్ చేశారు. ఈ నోటీసులపై నయన్ ఇంకా స్పందించలేదు.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## సీఎం కావాలనుకుంటున్నా..



ఓ కథానాయిక ఇరవైఏండ్లకుపైగా స్టార్‌డమ్‌ను కాపాడుకోవడం నేటి తరంలో అంత సులభం కాదు. కానీ త్రిష ఆ ఘనతను సాధించింది. తన సమకాలీన నాయికలు చాలా మంది సినిమాలకు గుడ్‌బై చెప్పి వైవాహిక జీవితంలో స్థిరపడగా, త్రిష మాత్రం ఇప్పటికీ తిరుగులేని ఇమేజ్‌తో కెరీర్‌లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఐదు భారీ చిత్రాల్లో నటిస్తుందంటే ఆమె క్రేజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలావుండగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమిళనాడు సీఎం కావాలన్నది తన బలమైన కోరికని త్రిష చెప్పింది. ప్రజాసేవతో పాటు సామాజిక మార్పులు రాజకీయాల వల్లే సాధ్యమని అభిప్రాయపడింది. ఆమె వ్యాఖ్యలు తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆ మాటల వెనక మతలబు ఏంటోనని చర్చ నడుస్తున్నది. త్రిష వంటి సూపర్‌స్టార్‌డమ్ ఉన్న కథానాయిక రాజకీయ కోణంలో చేసిన వ్యాఖ్యలను అంత ఈజీగా కొట్టి పారేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాట రాజకీయాలు, సినిమాలకు విడదీయరాని సంబంధం ఉన్న విషయం తెలిసిందే. అగ్ర హీరో దళపతి విజయ్ సైతం సినిమాల నుంచి తప్పుకొని సొంత పార్టీతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో త్రిష వ్యాఖ్యలు తమిళనాట ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## శ్రీదేవికి తగ్గ వారసురాళ్లు



అతిలోక సుందరి శ్రీదేవితోపాటు ఆమె కూతుళ్లకూ స్టయిలిస్ట్‌గా పనిచేయడం.. తన వృత్తిజీవితానికి పరిపూర్ణత తీసుకొచ్చిందని అంటున్నది బాలీవుడ్ టాప్ స్టయిలిస్ట్ తాన్య ఘ్రావీ! ఒకే కుటుంబానికి చెందిన రెండు తరాలను మరింత అందంగా చూపించడం.. తన కెరీర్‌లోనే గొప్ప విషయమని చెప్పుకొచ్చింది. శ్రీదేవికి స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన తాన్య.. ఇప్పుడు జాన్వీకపూర్, ఖుషీకపూర్ కోసం కూడా పనిచేస్తున్నది. ఇటీవల ఓ యూట్యూబ్ చానెల్‌తో మాట్లాడుతూ.. శ్రీదేవి కుటుంబంతో తనకున్న అనుభవాలను పంచుకున్నది.'శ్రీదేవి దగ్గర స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించినప్పుడు నేను చాలా చిన్నదాన్ని. ఆమె నన్ను చాలా ప్రేమగా చూసేవారు. ఫ్యాషన్‌రంగం, కెరీర్‌కు సంబంధించిన అనేక విషయాలను ఓపికగా చెప్పేవారు' అంటూ శ్రీదేవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నది తాన్య. ఇక జాన్వీ-ఖుషీ గురించి చెబుతూ.. వారిద్దరి స్టయిల్ వారి తల్లినే పోలి ఉంటుందని చెప్పుకొచ్చింది. ఖుషీ చాలా ఇన్‌పుట్స్ ఇస్తే.. జాన్వీ సృజనాత్మకంగా ఆలోచిస్తుందనీ అంటున్నది. వయసులో చిన్నవారే అయినప్పటికీ.. ఫ్యాషన్‌రంగంపై వారికి మంచి పట్టుందనీ, తమ తల్లిలాగే అన్ని విషయాలపైనా శ్రద్ధ చూపుతారని చెబుతున్నది. ఇక, బాలీవుడ్‌లో టాప్ స్టయిలిస్ట్ అయిన తాన్య.. మాజీ టెస్ట్ క్రికెటర్ కర్షణ్ ఘ్రావీ కూతురు. ముంబయిలో పుట్టిపెరిగింది. న్యూయార్క్‌లో ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేసింది. భారత్‌కు తిరిగొచ్చాక బాలీవుడ్ సెలెబ్రిటీ స్టయిలిస్ట్‌గా కొనసాగుతున్నది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



మరంపల్లి మండలం కొత్త తండా కు చెందిన బానోతు తావు తండ్రి పెద్ద బిక్షం వయసు 43 సంవత్సరాలు అనునతను తన యొక్క వ్యవసాయ భూమి వద్ద ట్రాన్స్ఫార్మర్ ను ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి చనిపోయినాడు. భార్య అయిన పార్వతి దరఖాస్తు ఇవ్వ గా మరంపల్లి ఎస్సై పీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు.

## ఏత్తోండ వాగు వద్ద బైకులు ఢీ ఒకరు మృతి

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 8.కోటగిరి మండలంలోని ఏత్తో%శీ%డ వాగు వద్ద ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని కోటగిరి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందారని స్థానికులు తెలిపారు.ఒకరికి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి...

- -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- - మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు
- - ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 150 ఎకరాల భూమి సేకరించాలి
- - ప్రధాన మంత్రి కుసుం పథకం పై రైతులకు ప్రచారం కల్పించాలి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-08 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామని,పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించారు.జిల్లాలలో ఆసక్తి గల మహిళా సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని,ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు




గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇక నుంచి అటవీ శాఖ పంపిణీ చేసిన భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సబ్ స్టేషన్ సమీపంలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వివరాలను రెండు రోజులలో అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో 100 పడకల గది లేనట్టే ?

- - పేట ప్రాథమిక వైద్యశాలలో అదనపు గదులు జాడ ఏది ?
- - మంజూరు చేయించిన అమలు జరపలేని ప్రజా ప్రతినిధులా !
- - అలనాటి 100 పడకల అదనపు గదులు ఏమైనాట్లు ?
- - ప్రభుత్వం మారితే జీవోలు సైతం మారినట్టేనా !
- - శ్రమ ఒకరిది ప్రచారం మరొకరిదా !
- - అశ్వరావుపేట ప్రాథమిక వైద్యశాల వైపు చిన్న చూప ?




అశ్వారావుపేట జనవరి 8 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో కటిక పేదలకు ఉచితంగా దొరికే ఖరీదైన వైద్యం అంటే ప్రభుత్వ ఆసుపత్రులు. నియోజకవర్గ కేంద్ర బృందవైన పేట పట్టణంలోని ఇప్పటికే 30 పడకల గదుల ఆసుపత్రి ఉన్నప్పటికీ రోగులకు అనేక ఇబ్బందులు తప్పడం లేదు దీనికి ఆనాటి నియోజవర్గ ఎమ్మెల్యే మాజీ లు ఎంతో కష్టపడి అశ్వరావుపేట అభివృద్ధి బాటగా 100 పడకల గదులను మంజూరు చేయించినప్పటికీ అమలు కావడంలో ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధుల సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తుంది నిజానికి ఏ ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసమే పని చేయాల్సిందే తప్ప స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసి రావద్దని ఏ ముఖ్యమంత్రి అయిన ఆయా నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేలకు సూచనలు సలహాలు ఇస్తూనే ఉంటారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కువ మండలాలు కలిగి ఉన్న ప్రాంతాలైన మరియు జనాభా కలిగి ఉన్న పంచాయతీలలో అశ్వరావుపేట చోటు చేసుకున్నప్పటికీ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంటుంది అప్పుడు మాజీ ముఖ్యమంత్రి 100 పడకల అదనపు గదుల మంజూరు కొరకు జీవోను మంజూరు చేయించడం అశ్వరావుపేట పట్టణం వాసులు చేసుకున్న పుణ్యమే నిజానికి ప్రభుత్వాలు మారుతున్న ప్రజాప్రతినిధులు పదవుల్లో బాధితులు చేపట్టిన ప్రజలు శ్రేయస్సు కోసమే పని చేయాల్సిందే ఇటువంటి వాటికోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 441 ది.03.8.2023 నాడు మాజీ ముఖ్యమంత్రి అశ్వరావుపేట పట్టణంలో ఉన్న ప్రాథమిక వైద్యశాల నందు 30 పడకల గదిలో నుండి వంద పడకల గదిని మంజూరు చేయడం దాని వెనక అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు సుదీర్ఘ శ్రమ కలిగి ఉండటం నియోజకవర్గం ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించవచ్చు అటువంటి మంజూరు అయిన వంద పడక గదులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కావస్తున్న నేటికీ అటువంటి వాటిపై పెదవి విప్పే పరిస్థితి లేదని తెలుస్తుంది అప్పటి ప్రభుత్వంలో మండలాల్లోని పల్లె ప్రకృతి వనాలు, కొత్త పంచాయితీ భవనాలు, వైకుంఠధామాలు. వంటి పథకాలతో పాటు అనేక ప్రజా అవసరాల నిమిత్తం కొన్ని పథకాలు తీసుకురావడం జరిగిందని అటువంటి వాటిలో అశ్వరావుపేట పట్టణంలో ఉన్న ప్రాథమిక వైద్యశాల నందు 30 పడకల గదులు రోగులకు అరా కోరి సదుపాయాలు కలిగి ఉండటంతో అప్పటి మచ్చ నాగేశ్వరరావు 100 పడకల గదులను మంజూరు జరిగిందని వీటిపై ఇప్పటికైనా ప్రజాప్రతినిధుల దృష్టి పెడితే అశ్వరావుపేట ప్రజలకు మరింత వైద్య సదుపాయాలను సమకూర్చే విధంగా కృషి చేసినట్లు ఉంటుందని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు

## తుంగతుర్తిలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణ మహోత్సవం



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ.తెలంగాణ పత్రిక జనవరి 8. తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలోని గోదాదేవి మాత ధనుర్మాస కార్యక్రమంలో భాగంగా సర్వజనహిత శోభాయాత్ర పట్టణ వీధుల్లో కొనసాగింది వాహన సేవ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ఆరంభించి సంకీర్తన అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించిన భక్తులు గత కొన్ని సంవత్సరాలుగా అనేక కులముల వారి సేవలను సాగిస్తున్నారు ఈ కార్యక్రమంలోని మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు,పెద్ద బోయిన అజయ్ కుమార్, అర్చకులు రాము, శేషయ్య, బండారు దయాకర్, కాసం మల్లయ్య,గిరి టైలర్స్, గోవింద స్వాములు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులకు సన్మానం

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన వీరమనేని పరుశు రాం నీ, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్ నీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల నూతనంగా మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగినది. అందులో భాగంగా జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులుగా వీరమనేని పరుశురాం ని, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్ నీ నియమించిన సందర్భంగా జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన సన్మానం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సూచనలు, సలహాలతో జమ్మికుంట మండలంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని, నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని అధ్యక్షులను కోరుతూ శు



భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, అరుణ్, ఇల్లంతకుంట యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు, కారింగుల రాజేందర్ నాయకులు ప్రశాంత్, సూర్య,జావిద్, బాను,అంజి,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు, వాహన దారులు జాగ్రత్తలు పాటించాలి : ఎస్ఐ ప్రవీణ్

మునగాల – ప్రతినిధి, జనవరి 8, (తెలంగాణ పత్రిక)రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు, వాహన దారులు జాగ్రత్తలు పాటించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం గణపవరం క్రాస్ రోడ్డు అండర్ పాస్ వద్ద రోడ్డు బద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అతి వేగం అత్యంత ప్రమాదకరమన్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడపరాదని సూచించారు. సీటు బెల్ట్ పెట్టుకొని కారు నడపాలన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ రాదని చెప్పారు. పరిమితికి మించి లోడ్ వేయడం ప్రమాదం చట్ట రీత్యా నేరమని చెప్పారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. పార్కింగ్ లేని చోట వాహనాలు నిలపరాదని గుర్తుచేశారు. రాంగ్ రూట్ ప్రయాణం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనాలు




జాగ్రత్తగా నడిపి క్షేమంగా ఇల్లు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, సిపిఎం నాయకులు దేవరం వెంకట రెడ్డి, కాంగ్రెసు నాయకులు గంధం సై దులు,పోలీసు సిబ్బంది, ఆటో డ్రై వర్లు పాల్గొన్నారు.

## భైంసాలో బీజేపీ ఎంపీ రమేష్ బిదురే దిష్టిబొమ్మ దహనం

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు

నిర్మల్ జిల్లా భైంసా (లోకేశ్వరం) జనవరి 8 (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడిశివచరన్ రెడ్డి ఆదేశాల మేరకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణ్ రావు పటేల్ ఆధ్వర్యంలో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు భైంసాలోని అంబేద్కర్ విగ్రహం ముందర బీజేపీ పార్టీ ఎంపీ రమేష్ బిదురే దిష్టిబొమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ షఫీ మాట్లాడుతూ ఇటీవల ప్రియాంక గాంధీ పైన బిజెపి ఎంపీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ ప్రియతమ నాయకురాలు ప్రియాంక గాంధీ పై చేసిన అనుచిత వాక్యాలను తక్షణమే వెనక్కి తీసుకొని చేసేరో ఆ వాక్యాలు తక్షణమే వెనక్కు తీసుకొని బిజెపి ఎంపీ క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడం మానేసి కాంగ్రెస్ పార్టీ పైన మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ



పైశాచిక ఆనందాన్ని పొందడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇకనైనా విమర్శలు మాని దేశ ప్రజల శ్రేయస్సుకై పాటు పాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నిర్మల్జిల్లా ఉపాధ్యక్షులు నుమాన్, ముధోల్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బెజ్జంకి ముత్యం రెడ్డి,లోకేశ్వరం మండల ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, ముధోల్, కుంటాల మండలాల అధ్యక్షులు దుడ్డు ప్రసాద్,మహేష్,మధు కాంబ్లే సాహెబ్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే సహాయం అందించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్

### పలు బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

సిరిసిల్ల జనవరి08,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి భరోసా అందించారు.జిల్లాలోని తంగళ్ళపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్దిరోజులుగా బోన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు. దవాఖానలో చికిత్స అందించేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి కి చెందిన గోపగాని వీరస్వామి గౌడ్ భార్య లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వారు బుధవారం విన్నవించారు. వారి సమస్యలపై వెంటనే చలించి తక్షణ ఆర్థిక సహాయం కింద కంసాని మహేశ్ కుమార్తె సమంతకు రూ. లక్ష, గోపగాని వీరస్వామి గౌడ్ కు రూ. 50 వేల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమకు సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపారు.



# మహిళా దొంగల ముఠా అరెస్టు

## 8 లక్షల విలువ గల 17 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం



హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8 (తెలంగాణ పత్రిక)నేరస్తుల వివరాలు:1) కడమంచి లచ్చమ్మ , భర్త పేరు: పెంటయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాల, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం, శివ నగర్, వరంగల్ ప్రాంతం 2) తూర్పాటి రాజీ మేరి, భర్త పేరు: రాజ శేఖర్, వయస్సు: 20 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాలు, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం శివ నగర్, వరంగల్ ప్రాంతం 3) పర్వతం కనక లక్ష్మి, భర్త పేరు: వెంకటేష్, వృత్తి: 19 సంవత్సరాలు, కులం: బుడిగా జంగాలు, వృత్తి: పాత ఇనుప సామాన్లు ఏరుకోవడం శివ నగర్, వరంగల్ ప్రాంతానికి చెందినవారు. ఈ విషయంపై హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి కేసు వివరాలు తెలుపుతూ పై నేరస్తులు అత్తా, మరియు ఇద్దరు కోడళ్ళు ఒక్క ముఠా గా ఏర్పడి విజయనగర్ కాలనీ, గోపాల్ పూర్, భీమారం ఏరియాలలో ఇనుప సామాన్లు ఏరుకుంటూ ఇంటికి తాళం వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు మరియు నగదు ను దొంగతనాలు చేస్తున్నారు. నేరస్తుల వివరాలు తెలుపుతూ %ూ%1) కడమంచి లచ్చమ్మ అనే మహిళ తన ఇద్దరు కోడళ్ళు తో ఇనుప సామాన్లు ఏరుకొని జీవనం సాగిస్తూ వచ్చే డబ్బులు తమ కుటుంబ పోషణకు మరియు జల్సాలకు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో తన ఇద్దరు కోడల్లు అయిన %ూ%2) తూర్పాటి రాజీ మేరి, ) పర్వతం కనక లక్ష్మి లతో కలసి ప్లాను ప్రకారం ఒక్క ముఠా గా ఏర్పడి ఇంటికి తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి తాళాలు పగుల గొట్టి తన ఇద్దరి కోడళ్ళను ఇంట్లోకి పంపించి కడమంచి లచ్చమ్మ కాపలాగా ఉంటూ దొంగతనాలు చేస్తూ దోచుకున్నా సొమ్ముతో జల్సాలు చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. తేది: 31-12-2024 వ రోజు విజనగర్ కాలనీ లో సయ్యద్ ఆసిఫ్ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యు లతో ఇంటికి తాళం వేసి వేరే ఊరుకు వెళ్ళినప్పుడు పై నేరస్తులు అట్టి ఇంటి తాళం పగులగొట్టి దొంగతనం చేసి 17 ్వా తులాలు ఆభరణాలు దొంగిలించారు. ఇట్టి సంఘటన జరిగిన వెంటనే కేయూసీ ఇన్స్పెక్టర్




ఎస్. రవి కుమార్ మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి. బాలాజీ వర ప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ పుటేజిల ద్వారా మరియు లోకల్ ఇంటలిజెన్స్ ద్వారా పై నేరస్తులను గుర్తించి భీమారం జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1) బంగారు హారం దీని వజన్ 6 ్వా తులాలు, 2) బంగారు చైను దీని వజన్ 1 తులం, 3) బంగారు నెక్లెస్ వజన్ అందాజ 3 తులాలు, 4) బంగారు గాజులు దీని వజన్ 5 ్వా తులాలు, 5) మూడు బంగారు రింగ్స్ వజన్ 1 తులం మొత్తం బంగారం 17 ్వా తులాల ఇంటాక్ట్ ప్రాపర్టీ రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి మట్లాడుతూ ఎవ్వరైనా ఇళ్ళకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్ళేటప్పుడు పక్క ఇళ్ళకు వారికి గాని లోకల్ పొలిసు వారికి తెలుపాలని మరియు ఇళ్ళకు సిసీ కెమెరలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇట్టి కేసు ను తొందరగా చేధించిన కేయూసి ఇన్స్పెక్టర్ ఏస్.రవి కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి. బాలాజీ వర ప్రసాద్, ఎస్సై లు బి. రవీందర్, పి. శ్రీకాంత్, సల్మాన్ పాషా ఏ ఏ ఓ, కే యూ సి క్రైమ్ సిబ్బంది అయిన జి. నర్సింగ్ రావు, ఎండి. యం ఏ పాషా, పి. రవి ప్రసాద్ రెడ్డి, జితేందర్ మరియు సిసిఎస్ సిబ్బంది అయిన ఏ ఎస్ ఐ శివ కుమార్, హెచ్సి నసీమ్, అహ్మద్, పి సి లు మధుకర్, చంద్రశేఖర్, రాములు, వెంకన్న లను హనుమకొండ ఏసిపి అభినందించారు.

# మట్టపల్లిలో నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను జయప్రదం చేయండి

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియజకవర్గ ఇన్చార్జి జనవరి 08 మట్టపల్లి పుణ్యక్షేత్రంలో విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో 10 వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శి తునికిపాటి జగన్నాధాచారి కోశాధికారి కొండ త్రియంభకాచారి కోరారు బుధవారం నాడు మఠంపల్లి మండలం మట్టపల్లి దేవస్థాన సత్రంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 10వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందని ఉదయం 10 గంటలకు విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంలో విశ్వకర్మ మరియు గాయత్రి మాత పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ముక్కోటి సందర్భంగా మట్టపల్లి కి విచ్చేయుచున్న భక్తులకు సత్రం నందు ఉచిత వసతి,అల్పాహార మరియుభోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.





# సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ సత్వరమే చెల్లించాలి

**- ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి కూడా నెల రోజులు. -ఇంకా జాప్యం చేయడం సబబు కాదు - రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలని డిమాండ్- టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్**

కేసముద్రం ప్రతినిధి, జనవరి 8( తెలంగాణ పత్రిక) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వర్తించిన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యునరేషన్ చెల్లించలేదని, ఇప్పటికైనా జాప్యాన్ని నివారించి తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు.బుధవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని ,అలాగే డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వర్తించారని, ప్రభుత్వం నిర్దేశించిన తక్కువ సమయంలో ఈ సర్వే ని పూర్తి చేయుటకు గాను సెలవు రోజుల్లో సైతం వీరు సర్వే నిర్వహించారని అన్నారు. సెలవు రోజుల్లో కూడా వీళ్లు సర్వే డ్యూటీ చేసినందున సిసిఎల్ మంజూరీ చేయించుకోవడానికి అవసరమైన డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు . అలాగే డిసెంబర్ ఆరవ తేదీననే సర్వే



సిబ్బందికి ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని , కానీ ఇంతవరకు ఆ సిబ్బందికి డబ్బులు ఇవ్వలేదని వాపోయారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు జరిగిన, జరుగుతున్న జాప్యాన్ని నివారించి తక్షణమే రెమ్యునరేషన్ చెల్లించేలాగా తగిన చర్యలు తీసుకోవాలని సురేందర్ డిమాండ్ చేశారు. మండలశాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు జిపి ట్రాక్టర్-ట్యాంకర్ బోల్తా..దునికిన డ్రైవర్.. తృటిలో తప్పిన ప్రమాదం



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 8 : వాటర్ ట్యాంకర్ లో నీళు తేవడానికి చెరువులోకి వెళ్లిన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు తలకిందులుగా బోల్తా పడి, తృటిలో ప్రమాదం తప్పిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో ఓ మహిళ కన్ను మూసింది.దహన సంస్కారాల అనంతరం స్నానాలకు నీరు కోసం గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్,వాటర్ ట్యాంకర్ చెరువు వద్దకు వెళ్లి నీరు నింపుకొని వస్తున్న క్రమంలో ఓవైపు దిగబడి వెల్లకిలా వాటర్ ట్యాంకర్ తో సహా ట్రాక్టర్ బోల్తా పడింది. చాకచక్యంతో జిపి కార్మికుడైన డ్రైవర్ చాగంటి మధు పక్కకు దూరంగా దునికాడు. దీంతో ప్రాణాపాయ ప్రమాదం తప్పింది. అనంతరం గ్రామస్తులు జెసిబి సహాయంతో ట్రాక్టర్,వాటర్ ట్యాంకర్ ను లేపారు. ప్రమాదం తప్పడంతో పంచాయతీ కార్యదర్శి మణిదీప్,కరోబార్ వాలేరు నరేందర్ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# భక్త జన సందోహంగా శోభాయాత్ర

## గరుడ వాహనంపై ఊరేగిన పురుషోత్తముడు.



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియజకవర్గ ఇన్చార్జి జనవరి 08హుజూర్నగర్ పట్టణంలో అతి పురాతనమై భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం శోభాయాత్ర ఘనంగా జరిగింది. వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న తొమ్మిది రకాల ఇత్తడి వాహనాలపై దేవతామూర్తులను, అమ్మవార్లను అందంగా అలంకరించి పురవీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. గత 24 రోజుల నుండి గోదాదేవి చేసిన ధనుర్మాస వ్రతానికి పులకించిన స్వామి తన పరివారంతో శోభాయాత్రగా విచ్చేసిన అద్భుత దృశ్యం నేడు ఆవిష్కృతమైంది. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలో బయలుదేరాడు. తదుపరి చిన్న పెద్ద గరుడ వాహనాలపై సీతారామచంద్రస్వామి, వేణుగోపాలస్వామి, కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమ%శీ%త వాహనంపై శిఖర పెరుమాళు ్ళ, అశ్వ వాహనపై నమాల్వార్లు, చిలుక వాహనంపై పెరియాల్వార్ల దేవతా మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ఊరేగించారు. చివరగా రోమా రోమాన రామ నామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరాడు. శోభాయాత్ర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో,పూల, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు.



ధనుర్మాసంలో నిర్వహించే ఇట్టి శోభాయాత్ర ప్రతి సంవత్సరం ఒక పండుగలా సాగుతోంది. వేలాదిగా భక్తులు, మహిళలు తెల్లవారుజాముననే దేవాలయానికి మంగళ హారతులతో పాల్గొనడం విశేషం. స్వామివారి పెద్ద గరుడు వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. గత రాత్రి నుండి పురవీధులను మున్సిపల్ సిబ్బంది చక్కగా నీళ్లతో శుభపరిచారు. మహిళలు పురవీధులన్నీ వివిధ రకాల రంగులతో రంగవల్లులతో



స్వామివారికి స్వాగతం అలికారు. మహిళా భక్తుల కోలాటాలతో, గోవింద నామ స్మరణతో వీధులన్నీ మార్మోగాయి. పాత బస్టాండ్ వద్ద ఎదురుకోలు మహోత్సవం కన్నుల పండుగలా అర్చక స్వాములు వేద పారాయణ%శీ%తో నిర్వహించారు. భక్తులు దేవతా మూర్తులను కీర్తిస్తూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర జరిగింది. ఇట్టి సందర్భంగా వేద పండితుల వేద పఠనం రమణీయంగా సాగింది. తిరుపావై, హారతి పాటలు ఎంతో వైభవంగా సాగాయి. పకీర నాదస్వర బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను పారవశ్యంగా సాగాయి. అన్నమయ్య భజన మండలి పాటలు భక్తులను ఉర్రూతలూగించాయి. పట్టణ భక్తులు,పుర ప్రముఖులు బోయిలుగా స్వామివారి వాహనాలను తమ భుజాలపై మోసి ఊరేగించడం విశేషం. ఇట్టి కార్యక్రమాన్ని దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, మరియు దేవస్థానం అభివృద్ధి మండలి సభ్యులు గుండా రమేష్, నందయ్య, కోట సూర్యప్రకాష్ రావు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, వెన్న పద్మ పర్యవేక్షించారు. అర్చకులు స్థానాచార్యులు, పట్టణ ప్రముఖులు,విశేషంగా మహిళలు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 8.వలిగొండ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని, జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ అన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలాఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే



ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని, జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ ,అన్నారు.

# మండేలేశ్వర ఆలయంలో దొంగతనం

ముస్తాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలేశ్వర ఆలయంలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రధాన ద్వారానికి ఉన్న తాళంలో పగలగొట్టి దుండగులు లోపలికి ప్రవేశించి అమ్మవారి పుస్తె మెట్టెలు హుండీలో డబ్బులు దొంగిలిచ్చినట్లు ఆలయ పూజారి తెలిపారు వివరాల్లోకి వెళితే రజకుల ఆరాధన దైవం మండలేశ్వర స్వామి ఆలయంలో రోజులాగే 6 గంటలకు ఆలయం కు వచ్చేసరికి ఆలయం గేటు తాళం పలగొట్టి అలాగే వస్తువులు చిందర వందరగా ఉండడంతో అమ్మవారు పుస్తె మెట్టెలు కనబడకపోవడంతో రజక సంగం కుల పెద్ద మనుషులకు ఫోన్ చేసి తెలిపారు. ముస్తాబాద్ ఎస్సై గణేష్ కి ఫోన్ చేసి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. అనంతరం క్లూస్ టీం వచ్చి వేలిముద్ర నమూనాలు స్వీకరించారు పోలీస్ లు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. రజక సంఘం అధ్యక్షుడు శరయ్య మాట్లాడుతూ ఆలయంలో అమ్మవారి పుస్తె మెట్టెలు విలువ 35 వేలు ఉంటాదని అమ్మవారి పుస్తే మెట్టెలు దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించా లని రజక సంఘ సభ్యులు శరయ్య ,సత్యం, దీటి నరసింహులు కోరారు.





# రోడ్డు భద్రత మాసోత్సవాలు బస్వన్నపల్లి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8: రోడ్డు మీద నడిచే పాదాచారులు, విద్యార్థులు వాహనాల రాకపోకలు గమనించి అప్రమత్తంగా వ్యవహారించాలి అని. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకి హెల్మెట్ నీ ధరించటం వల్ల అరికట్ట కలిగే ప్రమాదలగురించి చైతన్య పరచాలి అని జిల్లా రవాణా శాఖ అధికారి కె. శ్రీనివాస రెడ్డి విద్యార్థులని ఉద్దేశించి యస్. పి. ఆర్. కె పాఠశాల,బస్వన్నపల్లి గ్రా. రాజంపేట (మం.) నందురోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా ప్రసంగించారు.కార్యక్రమ నిర్వహణకి సహాయ సహకారాలు అందించిన పాఠశాల యాజమాన్యంకి , సిబ్బందికి అభినందనలు తెలిపారు..వేరొక కార్యక్రమంలొ భాగంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అఫ్రోజుద్దీన్ మరియు మహేష్ గార్లు భీక్నూర్ టోల్ గేట్ వద్ద వాహనాలకి రిఫ్లెక్టీవ్ రేడియం



స్టికర్స్ ప్రాధాన్యత వివరించారు. పలు వాహనాలకి రోడ్డు భద్రత ప్రాధాన్యత ప్రచార పత్రాలను వారి అంగీకారంతో వాహనాలకి అతికించారు.

# సైబర్ క్రైమ్స్ అవగాహనా కార్యక్రమం

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8(తెలంగాణ పత్రిక)సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం లో భాగంగా బీమారం లో గల గౌతమ్ జూనియర్ కాలేజీనందు కాకతీయ యునివర్సిటీ సిఐ రవి కుమార్ అవగహన కార్యక్ర మం నిర్వహించారు. డిజిటల్ అరెస్ట్ గురించి సిమ్ కార్డులు లేదా ఆధార్ కార్డు నేరాలలో ఉపయోగించారని ఆరోపణలు చేయడం మనీ లాండరింగ్ నకలి ఎఫ్ఐ ఆర్లు పోలీస్ యూనిఫాం లో వీడియో కాల్స్ ద్వారా నమ్మకం కల్పించడం బాధితులను అరెస్టు నుండి తప్పించుకోవ డానికి డబ్బు బదిలీ చేయమని ఒత్తిడి చేయడం అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కె యు సి పోలీస్ స్టేషన్ సి ఐ ఎస్. రవికుమార్ ఎస్సై రవీందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఛీ.... ఛీ... ఇదేమి రోడ్డు
## దుమ్మెత్తి పోస్తున్న మొగిలిపేట రోడ్డు



మల్లాపూర్: జనవరి 8 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం మొగిలిపేట ప్రధాన రహదారి గుంతల మయం కావడం తో గత నాలుగు నెలల క్రితం మరమ్మత్తుల పేరిట దూమ్ము తో కూడిన కంకర వేసి పనులు అర్ధంతరంగా నిలిపి వేసినారు. అటు నిర్మల్ జిల్లా రాక పోకలకు కూడ ఇదే దారి ప్రధానము కావడం తో వాహనాల రద్ది జోరు గా కొనసాగడం వలన దుమ్ము చెలరేగి ఇండ్ల లోకి చేరడం, రహదారి పై కాలుష్యం నిండుకోవడంతో ప్రజలు అనారోగ్యలకు గురి అవుతున్నారు.దుమ్మెత్తి పోస్తున్న రోడ్డు తో ఈ సంక్రాతి కి తమ ఇండ్లలో పిండి వంటలు చేసుకొనేది ఎలా అంటూ మహిళలు వాపోతున్నారు. ఛీ... ఛీ... ఇదేమి ఊరు.. ఇదేమి దారి అంటూ పలు గ్రామస్తులు చిత్కారించుకుట్టున్నారని స్థానికులు వాపోతున్నారు.రోడ్డు పక్కన నివాసం ఉంటున్న వాళ్ళుశ్వాస కోశ రోగాల బారిన పడక ముందే అధికారులు పాలకులు పరిశీలించిదారికి పూర్తి స్థాయిలో మారమ్మతులు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఫరా:-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు
- ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి
- నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి-08 (తెలంగాణ పత్రిక): సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల,గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు.ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని,ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని,సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవసారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహాసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని ఇసుక రీచ్ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలి:జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 8( తెలంగాణ పత్రిక)బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లులేని వారిని, అత్యంత నిరుపేదలకు గుర్తించి, వార్డ్, గ్రామ సభలో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెండింగ్ లో ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని పిలిపించి వివరాలు సేకరించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి రాయపర్తి, తిమ్మాపూర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయుటకు గానునియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల, రాజకీయ నాయకుల అండ ఉంటే ఏమైనా చేయొచ్చు

- తోటి రైతులను ఇబ్బంది పెడుతున్న అన్నదమ్ములు
- రోడ్డు వెడల్పులో పోయిన స్థలాన్ని పక్కవారి భూమిలో నుండి తీసుకోవాలనుకుంటున్న అన్నదమ్ములు
- పక్క రైతులను నోటికి వచ్చినట్లు తిడుతూ దాడి చేస్తున్న వైనం
- పూర్వపు అద్దులను కాకుండా కొత్త హద్దులను చూపిస్తున్న సర్వేయర్
- గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా విద్యుత్ వినియోగం
- వారి దృష్టిలో పిల్లలు, వృద్ధులు సైతం ఒక్కటే







తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 8:రాజకీయ నాయకుల అండ, ప్రభుత్వ అధికారుల అండ ఉంటే అన్నిటిని తారుమారు చేయొచ్చు అనే విషయాన్ని కామారెడ్డి మున్సిపల్ రెండో వార్డ్ రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన వడ్ల కళావతి కుమారులు రమేష్, నాగరాజ్ అనే అన్నదమ్ములు నువ్వు ఏం చదువు పెడుతున్నావ్ ఏడ మీద రుజువు చేస్తున్నారు. గత 50, 60 సంవత్సరాలుగా వారి సొంత పొలం ఉండగా వారి పొలానికి రామేశ్వర్ పల్లె నుండి ఆరేపల్లికి వెళ్లే రోడ్డు గతంలో పశువుల ( ఎడ్ల ) బండి కూడా వెళ్ళనటువంటి రోడ్డు ఉండగా దానిని ప్రస్తుతం 60 ఫీట్ల రోడ్డుగా ప్రభుత్వ ఏర్పాటు చేసింది. దాంతో ఆ రోడ్డు వెంబడి ఉన్న ప్రతి ఒక్కరి పంట పొలాల నుండి కొంత స్థలం అట్టి రోడ్డుకు వెళ్లిపోయింది. ఈ విషయం గ్రామంలోని ప్రతి ఒక్కరికే కాకుండా ఆ రోడ్డు గుండ వెళ్లే ప్రతి ఒక్కరికి విషయం తెలుసు అయినప్పటికీ రామేశ్వర్ పల్లె గ్రామానికి చెందిన వడ్ల కళావతి కొడుకులు రమేష్, నాగరాజ్ అనే అన్నదమ్ములు వారి పక్క పొలం అయినటువంటి వారిని ఇష్టమొచ్చినట్టుగా బండ బూతులు తిడుతూ, సుమారు 60 సంవత్సరాలు ఉన్న మహిళ అని చూడకుండా బూతులు తిడుతూ ఉండగా ఇదేమిటని అడిగిన ఆమె కుమారుడు సంతోష్ పై పిడిగుద్దులు గుద్ది చొక్కా చింపేసి దాడి చేయడమే కాకుండా, ఆ మహిళనే తన కొడుకులను చెప్పుతో కొట్టిందని వడ్ల కళావతి చెప్పడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ( అడవారిపై చేయి చేసుకున్న అధికారులు మాట్లాడక పోవడం చాలా బాధాకరం అందులోనూ సీనియర్ సిటిజన్ అనే మర్యాద కూడా ఇవ్వకుండా దాడి చేయడం సిగ్గుచేటు )పైగా వారి పొలంలో నుండి అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తూ వారిపై దాడి చేయడం వారికి షరా మామూలైపోయింది. ఆ బాధితుల ఒక బాధితుడైన కుమ్మరి సుదర్శన్ గ్రామ పెద్ద మనుషులలో ఒకరు, తానే పది మందికి సమాధానం చెప్పవలసి ఉండగా ఇంకొకరితో తనకు గొడవ ఎందుకని ఇంట్లో వారికి సైతం నచ్చచెప్పుతూ వచ్చారు. చివరికి అతని పొలాన్ని దున్ని అతనిని కుంటివాడ నీవు ఏం చేస్తావురా అనే స్థాయికి వడ్ల కళావతి కొడుకులు వచ్చారు. ప్రస్తుతం వారు సర్వేలను తీసుకువచ్చి వారి ఇష్టం వచ్చినట్టుగా కొత్త రోడ్ కు రెండు ఫీట్ల దూరంలో హద్దు రాళ్లను ఏర్పాటు చేసి అక్కడ నుండి కొలిసి కుమ్మరి సుదర్శన్ పక్క వారి పొలంలో నుండి వస్తుందని ఆ సర్వేర్ చూపించి వెళ్లిన తర్వాత వడ్ల కళావతి కొడుకులు అక్కడ కడీలు పాతి రెండు సంవత్సరాల తర్వాత ప్రస్తుతం ఇక్కడ నుండి సర్వేర్ కొలిచి ఇచ్చాడని, మా వద్ద ప్రభుత్వ అధికారులు ఇచ్చిన కాగితం ఉంది అంటూ, మా భూమి ఉందంటూ వారిపై దాడికి దిగడమే కాకుండా ప్రసార మాధ్యమాల్లో సైతం అధికారులు నాకు న్యాయం చేయాలని కోరుతూ ఉండడం పలువురికి ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ కుటుంబం గురించి గ్రామంలో ఎవరిని అడిగినా వారి గురించి వారి నడి వేడుక గురించి తెలుపుతారు. పక్కవారి భూమిలోకి వెళ్లి ఇది మూవీ కాదు మీ చెట్లు కావు అని అంటూ వారి పైనే రౌడీయిజం చేసే లక్షణాలున్న ఈ వ్యక్తులు, గ్రామంలో పెద్దమనుషులు ఎవరు లేరు ఎవరైనా చెప్తే బూతు మాటలు మాట్లాడే వీరు పెద్దలు చెప్పిన ఎదుటి వారి వినడం లేదు అనేది గ్రామస్తులకు అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. వీరి భూమి గురించి ఎవరు మాట్లాడవద్దు కానీ వారు మాత్రం ఇతరుల భూమిలోకి వెళ్లి వారు లేని సమయంలో కొలతలు తీస్తాడు ఇది వారి రౌడీయిజానికి నిదర్శనం.

కుటుంబం పై దాడి చేసిన కేసులు కలే..!

ఇట్టి భూమి విషయంలో గతంలో కుమ్మరి సుదర్శన్ కుటుంబ సభ్యులపై దాడి జరిగిన సమయంలో దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు వేస్తే అక్కడికి వచ్చి గ్రామంలో మాట్లాడుకుంటామని పెద్దమనుషులు చెప్పినట్టు వింటామని చెప్పి ఆ తర్వాత కొన్నిసార్లు ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడిన ఇప్పటివరకు వారిపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు. ఇందులో ఓ రాజకీయ నాయకుడి జోక్యం ఉండడంతో పోలీసుల సైతం పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

- చెట్ల కొమ్మలు కొట్టిన అటవీశాఖ అధికారులు పట్టించుకోలే

వడ్ల కళావతి కుమారులు రమేష్ , నాగరాజ్ లు వారి పొలంలోని బోరు వద్దకు వైరుని తీసుకువెళ్లే సమయంలో కుమ్మరి సుదర్శన్ కు సంబంధించిన చెట్లను నరికివేసిన సమయంలో అతని కుమారుడు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు సైతం చేశారు. సదరు రాజకీయ నాయకుడు జోక్యం చేసుకోవడంతో ఇలాంటివి మరోసారి జరిగితే కేసులు పెడతామని అటవీశాఖ అధికారులు సైతం తప్పించుకున్నారు. ఈ విషయాలను ఆసరాగా తీసుకున్న సదరు వడ్ల కళావతి కుమారులు ఇష్టం వచ్చిన రెచ్చిపోతూ పక్క పొలం వారిపై దాడులకు దిగుతున్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. కొలతల కొలిచే సర్వేర్లు కూడా గతంలో భూమి ఎక్కడ నుండి ఉండే ప్రస్తుతం ఎక్కడి నుండి ఉంది అని గ్రామస్తుల నుండి సమాచారం తీసుకోవాలి కానీ అలాంటిది ఇక్కడ జరగడం లేదు. వారు ఇష్టం వచ్చినట్టుగా మాకు ఆన్లైన్ లో చూపెడుతుంది అక్కడి నుండి హద్దులు చూపిస్తున్నామంటూ సదర్ రైతులను సైతం బెదిరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ నక్షనే మీరు తప్పు పడతారా అంటూ అడిగిన వారికి సైతం వారు సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వ నక్ష కాదు ప్రజలు ప్రత్యక్షంగా చూసింది కూడా సాక్ష్యంగా తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## బోడుప్పల్ పై హైడ్రా ఫోకస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక)బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఆక్రమణలు, చెరువు కబ్జాలపై హైడ్రా ఫోకస్ పెంచింది అందులో భాగంగానే బుధవారం హైడ్రా కమీషనర్ ఎవీ రంగనాథ్ కార్పొరేషన్ పరిధిలోని చింతల చెరువును సందర్శించారు. అనంతరం అక్కడ జరిగిన కబ్జా వివరాలను మేయర్ తోటకూర అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగనాథ్ కు వివరించారు. దీనికి స్పందించిన హైడ్రా కమీషనర్ త్వరలోనే ఫిర్యాదులపై సంయుక్త విచారణ జరిపించి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, విక్రం గౌడ్, మేకల యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నూతన 2025 క్యాలెండర్ను ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 8.తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, మరియు ఎస్సై. రుద్ర క్రాంతి కుమారులు 2025 సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వంటివి వార్తా పత్రికలు, రాజకీయ నాయకులు,ప్రభుత్వ ఉద్యోగస్తులు,చేసే పనులను ప్రజలకు తెలియ చేయడం మరియు ప్రజలకు కావలసిన అవసరాలు ప్రభుత్వానికి తెలియజేయడం లో ప్రాముఖ్యత చాలా గొప్పదని అన్నారు. కార్యక్రమంలో సూర్య పత్రిక విలేఖరి పల్లా సత్యనారాయణ, ఎండి మజీద్, తడకమల్ల రవికుమార్, షేక్ జానీ, ఓరుగంటి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.



# మిత్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నీటి నల్లాలు ప్రారంభం

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 8( తెలంగాణ పత్రిక)బుధవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మహబూబాబాద్ నందు పిల్లలకు త్రాగే మంచినీళ్ల నల్లాలను మిత్రవాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిత్రా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద పిల్లలు మధ్యతరగతి పిల్లలు చదువుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటే సాధ్యపడని పని కనుకనే సామాజిక బాధ్యతగా మేము అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.మిత్రా వాకర్స్ సలహాదారు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తు వీరు చేతుల్లో వుందని మంచిగా చదువుకోవాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు భుక్య సిరినాయక్, మాట్లాడుతూ మా పాఠశాలకు ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారాలతోటి అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసుకుంటున్నామని మిత్రవాకర్స్ అసోసియేషన్ వారు మాకు చాలా





ముఖ్యమైనటువంటి ఈ యొక్క నల్లాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అంటూ, ఈ సందర్భంగా మిత్ర వాకర్స్ అసోసియేషన్ కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మిత్రా వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నలసాని ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి , ఉప్పల శ్రీనివాసులు అసోసియేట్ అధ్యక్షులు కేదాసు వాసుదేవ్, మాడిశెట్టి సూర్యప్రకాష్, యం ప్రసాద్ రెడ్డి, దేశబోయిన రామ్మూర్తి శ్రీరామోజు రామా రావు యం వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయ మిత్రులు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన దిశ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక)మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ గౌతమ్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి యువ నాయకుడు సురేష్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక) బుధవారం తలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యాశాఖ మంత్రిగా ఎన్నికై మంత్రివర్గంలో చోటు దక్కాలని క్యాబినెట్ హోదా పొందాలని ఆశిస్తూ ప్రజా పాలనలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి సొంతం మండలానికి అధికనిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని కోరడం జరిగింది.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం!..

## అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు..

### కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి.. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 08,(తెలంగాణ పత్రిక) సైబరాబాద్ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు,ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు,ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు, సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు, ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలనిహా ప్రజలకుహా పోలీసులు పలు సూచనలు చేశారు, సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు, దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి, దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు,మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది,సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు సీఎస్‌ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు, తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు, ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు,– ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు, – బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి,గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి,పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలిటైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలిరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, వార్తాపత్రికలు మరియు పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు, ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి,వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి,ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం,లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి, బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి,బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు,ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చినహా సీ సీ కెమెరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి, మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీ సీ కెమెరాలు అమర్చు కొని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి, హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది, ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి, హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం, ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది, సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది, ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది,సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి, ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు



స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి, ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం, అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి, ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి, నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి, కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి,రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి,ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది, సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి,ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై. 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444. కు సమాచారం ఇవ్వాలి. పోలీస్ కమీషనర్ కార్యాలయం, సైబరాబాద్..

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలి

### టిబిఏఎస్. రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు డిమాండ్

వెంకటాపురం, (తెలంగాణ పత్రిక )జనవరి. 8 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కాపెడు గ్రౌండ్ ప్రాంగణంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీ ఎ ఎస్ ఆధ్వర్యంలో ఆదివాసి హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు ను ముందుగా ఆదివాసి పోరాట యోధులకు వాసం లక్ష్మయ్య గొంది శేషగిరిరావు గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు అనంతరం ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివాసీల హక్కులు చట్టాలపై ఆదివాసీ యువతకు వివరించడం జరిగింది ప్రతి ఆదివాసి యువతీ యువకులు ఆదివాసి సమాజంపై హక్కులు చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే పాలక ప్రభుత్వాలు ఆదివాసులకు చేసే మోసాన్ని తెలుసుకొని ఆదివాసి ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన అన్నారు భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు 5 ,6 షెడ్యూల్లో కల్పించినటువంటి హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు పరచకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన మండిపడినారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అధికారులు ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ లు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు 1 / 59 1 / 70 ఎల్ టి ఆర్ భూ బదలాయింపు నిషేధిత చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉల్లంఘన జరుగుతున్నదని దేనికి ప్రధాన కారణం బాధ్యత వహించాలని ఆయన అన్నారు ఆదివాసీలు గొరిల్లా లాంటి ఉద్యమ పోరాటాలు చేసి




సాధించిన చట్టాలను ఉల్లంఘన జరుగుతుంటే ఆదివాసి ప్రజలు చైతన్యవంతులై వాటిని కాపాడుకోవాల్సినటువంటి అవసరం ఉందని హితవు పలికారు ఈ సమావేశంలో పూనెం మునేశ్వరరావు ములుగు జిల్లా కన్వీనర్ చింత సోమరాజు తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉ పాధ్యక్షులు తాటి నరసింహారావు సీనియర్ నాయకులు తాటి లక్ష్మణ్ మండల అధ్యక్షులు కోరం ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి పూనెం నాగరాజ్ మండల ఉపాధ్యక్షులు మద్ద నర్సింలు వాజేడు మండల అధ్యక్షులు మడకం గణేష్ వాజేడు మండల ప్రధాన కార్యదర్శి కారం సందీప్ వాజేడు మండల ఉపాధ్యక్షులు గుర్రం సాయి మండల కార్యదర్శి పూణే ఉషారాణి గుడ్డే స్వరూప ఇరుప లక్ష్మి వాసం రాధ పూనెం సాయి చరణ్ పపవన్ కుమార్ జజ్జరి మల్లయ్య యాలం సుధాకర్ మడకం సమ్మయ్య పోడం రాజేష్ మండల కార్యదర్శి వాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతాం..

### నానక్ రామ్ గుడాలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి..పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి, 08,(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులు మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్హా గంగాధర్ రెడ్డి, ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూహా సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగాహా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగాహా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకుహా సూచించారు, గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు, అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు,గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు, ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో





జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి,సీనియర్ నాయకులు, కిషన్ గౌలి, సుమన్,శ్రీకాంత్ రెడ్డి, బాబ్లీ సింగ్, రాజు, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నియోజకవర్గ అభివృద్దె నా లక్ష్యం - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి08 నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పైన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారితో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సమావేశం కావడం జరిగింది. నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులకు విడుదలైన 1.25 కోట్ల రూపాయలతో వెంటనే పనులు ప్రారంభించి అర్హులైన లబ్దిదారుల జాబితా కొత్తగా ఎంపిక చేసి వారికీ ఇండ్లను కేటాయించాలని సూచించడం జరిగింది. నగర ప్రజా ఆరోగ్యం, అవసరాలకు అనుగుణంగా నిర్మించిన అహ్మది బజారు, ఖలీల్ వాడిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు అతి త్వరలో పూర్తి చేసి ప్రజాపయోగంలోకి తీసుకొచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. TUFIDC ఫండ్ కింద నియోజకవర్గనికి విడుదల అయిన 60 కోట్ల రూపాయలకు టెండరింగ్ పిలిచి త్వరతగతిన డివిజన్ల వారిగా పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. నగరంలో కబ్జాలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కబ్జాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫుట్ పాత్ కబ్జాలు, రోడ్లపై విచ్చలవిడిగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు, తోపుడు బండ్లతో రోడ్ల పై వ్యాపారం చేస్తున్న వారికీ ప్రత్యేకంగా ఒక స్థలం కేటాయించాలని సూచించారు. స్మార్ట్ సిటీ కోసం కేంద్ర నాయకత్వంతో ఎంపీ గారితో కలిసి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు స్మార్ట్ సిటీ విధివిధానాలకు అనుగుణంగా ఇందూర్ నగరాన్ని తీర్చిదిద్దే బాధ్యత అందరిపైన ఉ ందని అందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,R&B డిపార్ట్మెంట్ EE సురేష్ , DE ప్రవీణ్ ,మున్సిపల్ EE మురళి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 10 వైకుంఠ ఏకాదశి, బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక) మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 10 వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి రాబోయే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ వచ్చేనెల జనవరి 10వ తేది వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా జరుపుకోవాలని భక్తులకు ఏ విధమైన అసౌకర్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లెం బాలరాజ్, విక్రమ్, అశోక్ రెడ్డి, రాజశేఖర్, రామక్రిష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



## ఉప్పల్ డివిజన్ లో పర్యటించిన జోనల్ కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక) మహానగర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే నగరంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవ ర్గానికి రూ. 35 కోట్ల నిధులును కేటాయించాలని మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కోరినట్టుగా గుర్తు చేశారు. వీటన్నిం టి పర్యాసంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి సూర్యనగర్ కాలనీ ,లక్ష్మ రెడ్డి కాలనీ,సాయిబాబా కాలనీ ,సాయిరామ్ కాలనీ ,రామంతాపూర్ శ్రీ రమణపురం ,టీవీ కాలనీ విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ఈఈ హరిలాల్,ఏ ఈ మౌనిక, దుబ్బ నర్సింహా రెడ్డి,కందికంటి అశోక్ కుమార్ గౌడ్,సూర్యనగర కాలనీ అధ్యక్షులు జెట్ట సుధాకర్ బజారు పాండు,ప్రసాద్ బాకారం లక్ష్మణ్ ,దేవి రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ, రత్నం చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,శామీర్పేట్ రాకేష్ రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి డాక్టర్ లింగ రాజు, శ్రీనివాస్ సీతారామరాజు,ప్రొఫెసర్ శ్రీనివాస్ శేఖర్ సింగ్,ద్రావేశ్ ,రాంబాబు,లక్ష్మి నరసయ్య,పోచయ్య ,ప్రతాప్ రెడ్డి వెంకటేష్ గౌడ్ ,చారి ,కంచ మీద శీను సుబ్బ రెడ్డి ,టీవీ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి ,లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ ,చర్చి కాలనీ అధ్యక్షులు పోలిశెట్టి సుధాకర్ శ్రీరమణ పురం అధ్యక్షులు రాములు బొక్క సురేష్ ,నాగేశ్వర్ రావు భవాని సాయిలు,రాఘవేందర్ సందీప్ భాస్కర్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సంతోష్ సి కే వాసుదేవన్ కనకచారీ ,వాసుదేవ్ రెడ్డి ,బ్రహ్మం ,కవిత ,పాల్గొన్నారు

## గురుకులలో నూతన పేరెంట్స్ కమిటీ నియామకం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 08చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి ఆధ్వర్యంలో నూతన పేరెంట్స్ కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షులుగా సంబోజి శేఖర్, ఉపాధ్యక్షులు సంబోజి సునీల్, పాముల రమణ, బి రాజేష్. ప్రధాన కార్యదర్శిగా జావాజీ దేవేందర్ .కోశాధికారిగా లంక అజయ్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిర్ర తిరుపతి. కార్యదర్శిగా లిఖిత ముఖ్య సభ్యులుగా స్వాతి, భూమయ్య, అనిల్, రాజు నియామకం అయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షల వ్యాయంతో నిర్మించిన కూరగాయల మార్కెట్ షెడ్డు చెత్తాచెదారంతో నిండి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 08, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోకవర్గహా ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి, ఆధ్వర్యంలో చందానగర్ హుడా కాలని నందుహా ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న వెజిటబుల్ మార్కెట్ పరిశీలించడం జరిగింది, లక్షల వ్యయంతో నిర్మించిన ఈ మార్కెట్ చెత్త చెదారం తో నిండి ప్రజల కనీస అవసరాలకు అనుగుణంగా కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉండటం తద్వారా కాలని వాసులకు ఇబ్బందికరంగా మారింది, ఇటు హుడా కాలని మరియు పాపిరెడ్డి కాలని వాసులకు ఎంతో ప్రయోజకరంగా ఉన్న ఈ మార్కెట్ను ప్రభుత్వం తక్షణమే అర్హులైన వీధి వ్యాపారస్తులకు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని అలాగే మార్కెట్ షేడ్లలో తలదాచుకుంటున్న నిరుపేదలకు ఆవాసాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు

## ఘనంగా నేతి శ్రీనివాస్ గుప్తా జన్మదిన వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 08, (తెలంగాణ పత్రిక):లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్ గుప్తా జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శ్రీనివాసు గుప్తాను పలువురు ఘనంగా సన్మానించారు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేషెంట్లకు, పేషంట్ల బంధువులకు అల్పాహారంతో పాటు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ మల్లేశంగౌడ్, సెక్రెటరీ లయన్ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ లయన్ సత్యనారాయణ, రీజనల్ చైర్మన్ లయన్ గోలి సంతోష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సంజయ్ గుప్తా, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీమన్ ఫర్నీచర్ షాప్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 ( తెలంగాణ పత్రిక)మల్లాపూర్ నెహ్రూ నగర్ కేబుల్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నీమన్ ఫర్నీచర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహ కులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చిల్కానగర్ డివిజన్లోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా పునర్నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా కలెక్టర్ గౌతమ్ ని కోరిన బన్నాల ప్రవీణ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 (తెలంగాణ పత్రిక)మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్ కలెక్టర్ గౌతం ఐఏఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దిశా సమావేశంలో చిలికానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన టాయిలెట్స్ అసంపూర్ణంగా కాంట్రాక్టర్ వదిలేసాడని వాటిని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ ను కోరడం జరిగింది, అదేవిధంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని కోరిన విజ్ఞప్తిని కూడా వెంటనే సాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది, అదేవిధంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరిందని వర్షాకాలంలో పేషంట్లకు పైకప్పు నుండి వర్షపు నీళ్లు కురవడం వైద్య సేవలకు అంతరాయం కలుగుతుందని అరకుర వసతులతో కాలం గడుపుతున్నారని వెంటనే అక్కడున్న పీహెచ్సీ ని నూతనంగా నిర్మించి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. కలెక్టర్ గౌతమ్



మాట్లాడుతూ వెంటనే ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని అదేవిధంగా చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులకు నిధులు కేటాయించే విషయాలు కూడా పరిశీలిస్తామని తెలుపుతూ టాయిలెట్స్ ని ఉపయోగం లోకి తెచ్చేకాంట్రాక్టర్ కు వెంటనే ఆదేశాలు ఇస్తామని తెలపడం జరిగింది,

## అన్ని పీహెచ్సీలలోసాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాలను నెలలో కనీసం రెండు శాతం ఎక్కువయ్యేలా చూడాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 8 (తెలంగాణ : పత్రిక) హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పీహెచ్సీ ల వారిగా సమీక్షించడం జరిగింది. అలాగే ఎవరైతే తమ యొక్క లక్ష్యాన్ని పూర్తిగా అందుకోలేదో వారు మార్చి వరకు 100% లక్ష్యాన్ని సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పీహెచ్సీలో నెలకు ఒక సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని, 24/7 ఆరోగ్య కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సాధారణ ప్రసవాలు రెగ్యులర్గా నిర్వహించాలన్నారు. ఈ నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలను రెండు శాతం అదనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. సి సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను ప్రోత్సహించేలా క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. అసంక్రమిత వ్యాధుల రిస్క్రినింగ్ మార్చి వరకు 100% పూర్తి చేయాలని అలాగే వారికి ఫాలోఅప్ సేవలు కూడా 100% అందించాలన్నారు. టిబి కేసులను గుర్తించేందుకు పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని, సరియైన చికిత్స అందించాలని, చికిత్స తీసుకుంటున్న వారికి 100%ఫాలో అప్ సేవలు అందించాలన్నారు. ఈ ఔషధీ పోర్టల్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని పిహెచ్సీలలో మందుల కొరత లేకుండా చూడాలని అలాగే గుర్తించినటువంటి ఆసుపత్రులను జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ ను రెగ్యులర్గా సందర్శించాలన్నారు. అలాగే పిహెచ్సిలో ఉన్నటువంటి సమస్యలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న అవసరమైనటువంటి రిపేర్లు, ప్లంబింగ్ ఎలక్ట్రిసిటీ సంబంధించిన కొన్ని సమస్యలను దృష్టికి తీసుకురాగా అవన్నీ డిఎంహెచ్ఓ కు సమర్పించాలని దానికి అనుగుణంగా తగు చర్యలు



తీసుకోవడం జరుగుతుందన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులు తో మాట్లాడుతూ మొదటి ప్రసవం ఆయన వారందరూ కూడా రెండవ కాన్పు సంబంధించి స్థానిక పిఎసిలో వైద్యాధికారి సంప్రదించి పరీక్షించిన అనంతరమే ప్రభుత్వ ప్రసూతి ఆసు పత్రికి రిఫర్ చేయాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు, ఎంటిపి చట్టం నియమానికి వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించి ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్లో ఫిర్యాదులు పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన కంప్లైంట్ బాక్స్ మరియు మెయిల్ ఐడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడిని రూపొందించడం జరిగిందన్నారు.(pnd tmtpcom plaintsdmh ohnk@gmail.com).అలాగే 104,181,1098,100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కె. విజయ కుమార్ పిఓడిటిటి డాక్టర్ కే. లలితాదేవి డిటిసి ఓ డాక్టర్ హిమబిందు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇత్యధార అహ్మద్, డాక్టర్ నాగరాజు, డెమో వి అశోక్ రెడ్డి , గణాంక అధికారి ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

## పాస్టర్ దారావత్ సక్రం నాయక్ కు నివాళులు అర్పించిన పాస్టర్స్

### - సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్- నియోజకవర్గ అధ్యక్షులు : రెవ. డా. జలగం జేమ్స్ - చివ్వేంల అధ్యక్షులు: రెవ. గుగులోతు బాలాజీ నాయక్ - రీచ్ ఇండియా డైరెక్టర్: ధరవత్ లాకు నాయక్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 08(తెలంగాణ పత్రిక ): సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్రంలోని పాండ్య నాయక్ తండా నందు తన స్వగృహం నందు దారావత్ సక్రం నాయక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసంలో ఈ రోజు ఉదయం 5 గంటలకు ప్రభు నందు నిద్రించ్చినారు. చివ్వేంల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.గుగులోతు బాలాజీ నాయక్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు ధరవత్ లాకు రేణుక నాయక్,పాస్టర్స్ పెలోషిఫ్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు ఆధ్వర్యంలో వారి పార్థివ దేహానికి పూల మాల వేసి ప్రార్థించి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ కోటియా నాయక్ తండా, తాళ్ల సింగారం తాండలలో పరిచర్య చేస్తున్నారని,చివ్వేంల మండలం లో గతంలో పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా పనిచేసారని,గొప్ప దైవజనులను కోల్పోయినమని బాధను వ్యక్తపరిచారు, వారు జిల్లా వ్యాప్తంగా గత 20 సంవత్సరాలుగా దేవుని పరిచర్య ఘనంగా చేశారని, తనకు భార్య ఇద్దరు కుమారులు వున్నారు ,భార్య అనసూర్య, పెద్ద కుమారుడు షాలేం నాయక్ (16) చిన్న కుమారుడు



సాత్విక్ నాయక్ (13 ) అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ సలహాదారులు రెవ బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,రెవ.బానోత్ సుధాకర్ నాయక్ , రెవ. డా. పంది మార్కు,పాస్టర్ వరికుప్పల మత్తయి,పాస్టర్ బి.మోతిలాల్ నాయక్ ,పాస్టర్ బి.లింగ నాయక్ , డి.సల్మాన్ లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా (పరివేష్ పోర్టల్) లో నమోదు తప్పనిసరి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 8:- బుధవారం సాయంత్రం రెవెన్యూ, అటవీ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో పరివేష్ పోర్టల్ పై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో బోర్లు వేయాలన్న, రోడ్లు వేయాలన్న, వంతెన నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడానికి అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని అన్నారు. దీనికోసం పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతుల కొరకు దరఖాస్తు చేయాలన్నారు. తదనంతరం రాష్ట్ర స్థాయిలో లేదా జాతీయ స్థాయిలో సమస్య పరిష్కరించబడుతుందని అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోడు పట్టాలు కలిగిన రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నా కల్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, రెవెన్యూ ఎంపీ డివోలు పాల్గొన్నారు.



## టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 08తెలంగాణ నాన్గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీఎన్జీవోస్) డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరించారు. నగరంలోని శ్రావ్య గార్డెన్స్లో బుధవారం నిర్వహించిన జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్, కార్యదర్శి ముజీబ్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశవేణు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, నేతికుంట శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం, కాంగ్రెస్ నేతలు నరాల రత్నాకర్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాథ కళ్యాణోత్సవం



నంగునూరు, జనవరి 8 (తెలంగాణ పత్రిక):ధనుర్మాసం పరమ పవిత్ర మాసమని, గోదారంగనాథ స్వామి కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు సకల శుభాలు కలుగుతాయని వైదికులు రణధీరాచార్యులు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో బుధవారం గోదా రంగనాథ స్వామి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులు, గ్రామస్తులు పల్లకి సేవ, స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం రణధీరాచార్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని నెల రోజుల పాటు తిరుప్పావై అనుసంధానం, స్వామివారి అర్చన, అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, సత్యనారాయణ, అశోక్, మల్లేశం, రామానుజం, బుచ్చిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



కొండపాక, జనవరి 08, (తెలంగాణ పత్రిక): కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడు చేపల వేటకు వెళ్లి చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతి చెందిన పోకల నరసింహులు కుటుంబాన్ని స్థానిక మిత్రబృందం బుధవారము కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం సాయంగా అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బడేకోల్ రమేష్, ఏరువాడి శివాజీ, సుదర్శన్, కుసుంబ శ్రీనివాస్, కరడపల్లి ప్రవీణ్, జాలిగామ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ శ్రీనివాస్ ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



వాజేడు తెలంగాణ పత్రికవాజేడు జనవరి 8. వాజేడు మండల కేంద్రంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన. మండల ఎమ్మార్పీఎస్-ఎంఎస్పి అధ్యక్షులు చెన్నం స్వామి, పేట సమ్మలు,ఇరువురు కలిసి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు,లేగల రవి,బలుసు పాటి స్వామి,కీసరి రాజు,చిట్యాల రాకేష్ లు ఉన్నారు.

## పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఒకరి మృతి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 08పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఒకరి మృతి చెందిన ఘటన నిజామాబాద్-జాన్కంపేట రైల్వే స్టేషన్ల మధ్య చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా ట్రెయిన్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



- వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తాం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సిద్దిపేట జిల్లాలో 17 ప్రాంతాలలో 108 ఎకరాలు గుర్తించామన్న జిల్లా కలెక్టర్ మును చౌదరి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 08 (తెలంగాణ పత్రిక): స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని..త్వరలో టెండర్లు ఖరారు చేస్తామనిమహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలతో ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధనతో పాటు ఆర్థికాభివృద్ధికి అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూతన విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న క్రమంలో వారు వివిధ రకాల వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ వరకు కనీసం ప్రతి జిల్లాలో 150 ఎకరాలు గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ, రెడ్కో ద్వారా త్వరలో టెండర్లు పూర్తి చేసి ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణా భివృద్ధి శాఖ అధికారులు త్వరితగతిన పూర్తి చేయు విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. దేవాదాయ, అటవీశాఖ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉంటే వినియోగించి వారికి ఆర్థిక సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీశాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అలాంటి భూము ల్లో సోలార్ ప్లాంటు ద్వారా బోర్లు వేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు నిర్వహణకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉ పాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉన్న ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చర్యలను పరిశీలించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదే శించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలోని 17 ప్రాంతాలలో 108 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన 20 వ తేదీ లోగా మిగతా 48 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని, సోలార్ యూనిట్ ఏర్పాటు కొరకు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించేం దుకు బ్యాంకులచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, రెడ్కో, అటవీ మరియు విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు

# అనువైన స్థలాలను గుర్తించండి

### ఇందిరమ్మ ఇండ్ల సర్వే చివరి అంకానికి చేరుకుంది-తొందరగా సర్వే వివరాలు పూర్తి చేయండి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 8:– బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోలార్ ప్లాంట్ల స్థల సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో అధికారులు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యుత్ ఉప కేంద్రాలకు సమీపంలోని ప్రభుత్వ భూములు, వినియోగానికి వీలుకాని భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సంబంధ అధికారులందరూ సంయుక్త సర్వే నిర్వహించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భూముల్ని గుర్తించాలన్నారు. ఒక్కో సోలార్ ప్లాంట్ ఏర్పాటునకు ఐదు ఎకరాలకు పైగా భూమి అవసరమని తెలిపారు. సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చివరి అంకానికి చేరుకుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలను మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించిన వారిని గుర్తించి వాటిని రద్దు చేయాలన్నారు. మరణించిన, వలస వెళ్లిన దరఖాస్తుదారులను గుర్తించి జాబితా నుంచి వారి పేర్లను తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### - ఖబర్దార్ బిజెపి పార్టీ నాయకుల్లారా
### - యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



కమలాపూర్ తెలంగాణ పత్రిక (జనవరి 8)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత గౌరవ పార్లమెంట్ సభ్యురాలు అయినా శ్రీమతి ప్రియాంక గాంధీ గారిపైన అనుచిత వాక్యాలు చేసిన బిజెపి పార్టీ కి చెందిన ఢిల్లీ మాజీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ బిదూరి దిష్టిబొమ్మ దహనకార్యక్రమం చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ బండ కట్టిన కుక్క తోక వంకరనే అనేవిధంగా బీజేపీ పార్టీ ఎప్పుడు మహిళలను ఈ దేశ మహిళా సమాజాన్ని చులకనగా చూడటం,కించపరిచడమే విధిగా వ్యాహరించదాన్ని మేమందరం ఖండిస్తున్నాం ప్రతిరోజు ఏదోవిదింగా దళితులు ఆదివాశిల, మహిళల పైన, బీజేపీ నాయకులు వారియొక్క అక్కసును కక్కుతూ అవమనించడమే పనిగా పెట్టుకుంటున్నరు.ఒకపక్క వాళ్ళ నాయకుడు భేటీ బచవో భేటీ పడవో అని అంటాడు మరో పక్క అతన్ని ఆచరించే వాళ్ళు మహిళలపైన మాటల దాడులు చేస్తారు,ఈ లాంటి చర్యలు మరల జరిగితే యావత్ దేశం సహించబొదు కబడ్దార్ బీజేపీ నాయకులరా నినాదం పలికారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొండపాక మనీష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఎంబటి తేజ, కుక్కల కుమార్, అసెంబ్లీ సెక్రటరీ పైస శరత్, ఆడెపు శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు పాకా అనిల్, పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్, మొగిలిచర్ల శ్రీనివాస్, యువజన నాయకులు మొండెద్దుల నాగరాజు, మాట్ల మనోజ్, కదారి వెంకటేష్, ఎర్రగొల్ల అనిల్, ఆకిన పెల్లి శ్రీకాంత్, జక్కుల రాజు, సత్యపాల్, రాజేష్ మరియు వివిధ గ్రామాల నుండి యువకులు పాల్గొన్నారు.

## బేషరతుగా క్షమాపణ చెప్పాలి :సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్



నంగునూరు, జనవరి 8 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ అధినేత ఎంపీ ప్రియాంక గాంధీపై బిజెపి నేత రమేశ్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నంగునూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిం చారు. రమేశ్ బీదూరి బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలం మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ తో కలిసి మాట్లాడుతూ .. బిజెపి నేత రమేష్ బేదూరి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లుగా ఉన్నాయని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనకకు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా దేశ ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, అలాంటి గొప్ప కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు ఎవ్వరికీ లేదని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిచి, తొలిసారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన ప్రియాంక గాంధీకి బీజేపీ నేత క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బడే అశోక్, సదానందం, చిర్రం రాజు తదితరులుహాపాల్గొన్నారు.

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో మైనంపల్లి జన్మదిన వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 08, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, ప్రియతమ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం కాల్లకల్ గ్రామం నుండి జాలిగామ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు స్వగ్రామమైన జాలిగామలో అట్టహాసంగా వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. మైనంపల్లి హనుమంతరావుకు హాజరైన ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హనుమంతరావును సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఎన్నో జరుపుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్ రావు, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, సర్పంచుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిటుకుల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కావేరి వెంకటరెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, టీపీసీసీ మైనారిటీ కార్యదర్శి ఇక్బాల్, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ములుగు మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, జగదేవపూర్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, బంగారు రెడ్డి, నర్సింలు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, మన్నె కృపానందం, ప్రధాన కార్యదర్శి బునారి రాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ బాబా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సమీర్, మండల ఉపాధ్యక్షులు బాలయ్య గారి రాజు, మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మామిడి కృష్ణ, కాయిత రాజు, జానీ, నాయిని తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య
## బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 08, (తెలంగాణ పత్రిక):బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మండి పడ్డారు. గజ్వేల్ లో బుధవారం మనోహర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి సాహసం చేశారంటే కాంగ్రెస్ ఎంతకు బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బీజేపీ నిలదీస్తుంటే వారికి మింగుడు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత గాక అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ ఉద్దేశ్యమా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను ఏం చెయ్యాలని అనుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. హైదరాబాద్ లో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కవ్వింపు చర్యలు వెంటనే మానుకోవాలని, బీజేపీ తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతె బీజేపీ శ్రేణులు చూస్తూ ఊర్కోరనినే విషయం సిఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు గ్రహించి మసలుకోవాలని సూచించారు. గజ్వేల్ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మంద వెంకట్, గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు చేప్యాల వెంకట్ రెడ్డి, మద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, కిష్టాగౌడ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత, పాఠశాల విద్యను మెరుపరచుకునే సదస్స.- కాపాడు స్వచ్ఛంద సంస్థ

వాజేడు తెలంగాణ పత్రికజనవరి 8.వాజేడు మండల కేంద్రంలో పేరూరు గ్రామంలో యువత పాఠశాల విద్యను పెరిగిపరుచుకునే అవకాశాలు వినియోగించుకోవాలని. కాపేడు స్వచ్ఛంద సంస్థ ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. యువత ఎప్పుడూ కూడా స్కూల్ మధ్యలో మానేయకూడదని యువత విద్యపై అవగాహన పెంచుకోవాలని పాఠశాల విద్యను వినియోగించుకోవాలని. యువత విద్యతో ముందుకు సాగాలని ముఖ్య అతిథులుగా వి నారాయణ యువతకు తెలియజేయడం జరిగింది. పాఠశాలలో డ్రాప్ అవుట్ కావద్దని యువతకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 60 మంది యువత పాల్గొనడం జరిగింది. వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ వెంకటాపురం కోఆర్డినేటర్ గొంది హనుమంతు వాజేడు యానిమేటర్స్ స్వరూప,రమాదేవి,భాస్కర్,ప్రసాదు,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది



### మహిళలకు ముగ్గుల పోటీలు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 08, (తెలంగాణ పత్రిక)మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది,దీనిలో భాగంగాహా శేరిలింగంపల్లి ఎంఐజి డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది, విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు,ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు,ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలుహా అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు,అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కవిత గారు, కళాశాల సిబ్బందిహా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# అటవీ శాఖా అక్రమ భూ కబ్జాలు షెడ్యూల్ ఏరియాలో చెల్లవు



వెంకటాపురం,(తెలంగాణ పత్రిక) జనవరి. 8:షెడ్యూల్ ప్రాంత భూములను రక్షించడం లో రెవిన్యూ శాఖలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. ప్రభుత్వ భూములన్నీ అటవీ శాఖా ఒక వైపు ఆక్రమిస్తూ ఉంటే, మరో ప్రక్క వలస గిరిజనేతరులు ఆక్రమించు కుంటున్నారని పేర్కొన్నారు. ఏ జే ఏ సి తరుపున ఎన్నో రోజులుగా రెవిన్యూ, అటవీ శాఖల జాయింట్ సర్వే నిర్వహించాలని కోరగా ఎట్టకేలకు బుధవారం తూ తూ మంత్రంగా సర్వే నెంబర్ 27 లో సర్వే నిర్వహించినారని ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, పూనెం సాయి తెలిపారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అటవీ శాఖా తమ ఇష్టాను సారంగా ఆక్రమించారని మండిపడ్డారు. వెంకటాపురం మండలానికి ఇంటిగ్రెటెడ్ పాఠశాల, గిరిజన గురుకులం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వస్తే మండల కేంద్రంలో ఎక్కడ భూమి లేదని తహసీల్దార్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. అక్రమంగా అటవీ శాఖా, వలస గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు లేవని గిరిజన గురుకుల పాఠశాలను వాజేడు మండలానికి తరలించడం పైన ఏ జే ఏ సి నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గిరిజన ప్రాంతం లో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వచ్చిన గిరిజన గురుకులానికి స్థలం లేదనడం ఏమిటని తహసీల్దార్ ని ప్రశ్నించారు. గిరిజనులను విద్యకి దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ శాఖా అధికారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మా భూమి అని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్ట్ ఏ, పార్ట్ బి లు ఉత్తరం వైపున్న రిజర్వుడ్ ఫారెస్ట్ అన్నారు. ఇది మాత్రమే గెజిట్ అయిందన్నారు. ఆ గెజిట్ రికార్డ్స్ తెచ్చి దక్షిణం వైపున్న ప్రభుత్వ భూమికి సంబంధించింది అని అటవీ శాఖా అధికారులు బుక్కాయిస్తూ ఉన్నారని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా 27 సర్వే నెంబర్ భూమిని కబ్జా చేసినట్టు తెలిపారు. షెడ్యూల్డ్ భూములను ఇతరలకు బదలాయించాలి అంటే పెసా గ్రామసభ అనుమతి అవసరం తప్పనిసరి అన్నారు. ఇలాంటి దుశ్చర్యలను ఎల్ టి ఆర్ చట్టం ఒప్పుకోదని వివరించారు. సమతా జడ్జిమెంట్ లో సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగాన్ని వ్యాఖ్యనిస్తూ షెడ్యూల్ ఏరియాలో ఎటువంటి భూ బదలాయింపులు చెల్లవని తెలిపినట్లు నాయకులు గుర్తు చేశారు. అభివృద్ధి లోభాగంగాభవన నిర్మాణాలు అవసరం అనివార్యం అన్నారు. విద్యాసంస్థల నిర్మాణానికి యాభై ఎకరాల ప్రభుత్వ భూమి 27 సర్వే నెంబర్ లో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెసా గ్రామసభ ఆమోదం లేకుండా ఎల్ టి ఆర్ చట్టానికి వ్యతిరేఖంగా అటవీ శాఖా తీసుకున్న వందలాది ఎకరాల భూములను తక్షణమే వెనక్కి తీసుకొని రేపటి అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరినారు. అటవీ శాఖా అక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తక్షణమే వెనక్కి ఇవ్వకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం అవుతామని ఏజేఏసి నాయకులు హెచ్చరిం చారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూములను తీసుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకో బోమని అన్నారు. జి ఎస్పీ కార్యనిర్వాహన జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్,

## కిట్స్ వరంగల్ లో సీంలెస్ రీసెర్చ్ విత్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ప్లోర్ యాక్సెసింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ అనే సాంకేతిక అంశం పై నిర్వహణ సదస్సు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8(తెలంగాణ పత్రిక)నూతన పరిశోధనలకు ఈ జర్నల్స్ అవసరం తద్వారా వినూత్న సాంకేతిక ఆవిష్కరణలు వెల్లు విరుస్తాయి అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి సగర్వంగా వెల్లడించారు. కిట్స్ వరంగల్ కేంద్రీయ గ్రంధాలయం వారు సీంలెస్ రీసెర్చ్ విత్ ఐ ఈ ఈ ఈ ఎక్స్ప్లోర్ యాక్సెసింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ అనే అంశంపై ఒకరోజు సదస్సు ను ఘనంగా నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నూతన సాంకేతిక అంశాలు పరిశోధనలకు ఈ జర్నల్స్ కీలక పాత్ర పోషిస్తూ ఉన్నాయి అని నేటి సదస్సు ముఖ్య వక్త, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఐ ఈ ఈ ఈ ట్రైనింగ్ మేనేజర్ ఎం.ఎస్ శ్రీనివాస తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎం.ఎస్ శ్రీనివాస మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పరిశోధనలు, ప్రాజెక్టుల రూపకల్పన, లోతైన విషయ పరిజ్ఞానం, ఉద్యోగ సాధనలో ఈ జర్నల్స్ తోడ్పడతాయని తెలిపారు. కళాశాల గ్రంథ పాలకుడు డాక్టర్ కే. ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక అంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్ మిషన్ లర్నింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇట్లాగేన్సి అంశాలు నేర్చుకోవడంలో ఈ జర్నల్స్ దోహద పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ ప్రొఫెసర్ వేణు మాధవ్ మరియు లైబ్రరీ కమిటీ చైర్మన్ మరియు ఈ సి ఈ విభాగపు సీనియర్ ప్రొఫెసర్ డా బి రమాదేవి, ఈ ఈ ఈ విభాగాధిపతి డాక్టర్ జి రాజేందర్ మరియు అధ్యాపకులుగా డాక్టర్ రాజశేఖర్, డా ప్రవీణ, లైబ్రరీ స్టాఫ్ డా ఎం అరుణ్ కుమార్, పి సుమలత, టి రాజు మరియు 150 మంది విద్యర్థినీ విద్యార్థులు కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ మరియు పిఆర్ఓ డాక్టర్ ప్రభాకరా చారి పాల్గొన్నారు.

### శంభు దేవాలయ వార్షిక

# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కొండపాక, జనవరి 08, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండల పరిధిలో గల దుద్దెడ గ్రామంలోని చారిత్రక మహిమాన్విత శైవ క్షేత్రం శ్రీ స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారం స్థానిక ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్టు చైర్మన్ మంచాల శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రముఖులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. జనవరి 24వ తేదీ శకటోత్సవం, జనవరి 25న దిప్టికుంబాలు, రథం ఆలయ ప్రదక్షిణం, మర్నాడు 26 జనవరి ఆదివారం రోజున స్వయంభూవునికి పార్వతీదేవితో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అదే రోజు సాయంత్రం నిర్వహించే రథోత్సవంలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ దివంగత గొల్లపల్లి రామచంద్రమూర్తి శర్మ మార్గదర్శకంలో గడిచిన దశాబ్ద కాలంగా ఆలయాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కించడం పట్ల ట్రస్ట్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు అనంతుల నరేందర్ , పబ్బోజు శ్రీనివాస్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్ , మంచాల కృష్ణమూర్తి, నర్ర దేశాయ్ రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశం, పబ్బోజు రాజయ్య, నాయకులు మహదేవ్ గౌడ్, గుండెల్లి ఆంజనేయులు, మిద్దె శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము మల్లికార్జున్, పంజ చిరంజీవి, భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు దోమల ఎల్లంయాదవ్, చిలుముల రామ్మోహన్, బీజేపీ నాయకులు మారెపల్లి భూమలింగంగౌడ్, వడ్లకొండ శ్రీహరి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 08, (తెలంగాణ పత్రిక):మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి మైనంపల్లి హనుమంతరావు, గాడి పల్లి భాస్కర్, మడుపు భూంరెడ్డి తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరా పార్క్ సర్కిల్ వద్ద పుట్టినరోజు వేడుకలకు ఏర్పాటు చేసిన వేదిక వద్ద మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ నేతలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అదే వేదిక వద్ద గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నీరు భూమి యాజమాన్య శిక్షణ పూర్తి



కేసముద్రం ప్రతినిధి, జనవరి 8( తెలంగాణ పత్రిక)బుధవారం కేసముద్రం రైతు వేదిక లో, నీరు మరియు భూమి యాజమాన్య శిక్షణ మరియు పరిశోధన సంస్థ( వాలంతరి) రాజేంద్రనగర్,హిమాయత్ సాగర్ హైదరాబాద్, శాస్త్రవేత్తల వారి ఆధ్వర్యంలో, కేసముద్రం రైతు వేదికలో, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, రెండవ రోజు ముగింపు శిక్షణలో కార్యక్రమంలో భాగంగా, వాలంటరీ డైరెక్టర్, హైదరాబాద్, . విజయ గౌర్ , మరియు మహబూబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయనిర్మల, , మరియు ఏడిఏ మహబూబాద్ డివిజన్ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు , కె వి కే మల్యాల శాస్త్రవేత్త .బి. క్రాంతి కుమార్, మరియన్న డి హెచ్ ఎస్ ఓ ముఖ్య అతిథులుగా హాజరై, నేల మరి యు, నీటి వినియోగం, భూ సంరక్షణ పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం, ఆయిల్ ఫామ్ తోటల మీద పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది, నేల మరియు నీటి సంరక్షణ మీద, పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ, వర్షా దారిత ప్రాంతాలలో నేల మరియు నీటి సంరక్షణ పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్పింకులర్ల ఇరిగేషన్ వాడకము,, వర్షపు నీటిని నిలువ చేసే పద్ధతులు, నీటి కుంటలు, మల్చింగ్ విధానము, చిన్న చెక్ డాంలతో వర్షపు నీటి సంరక్షణ, బావు లలో నీటిమట్టం పెంపుకు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీరు మరియు భూమి సామ్రక్షణలో, తీసుకోవలసిన జాగ్రత్తల మీద, వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులు, మెట్ట పంటలలో బిందు మరియు తుంపెర సేద్యం వలన కలిగే ప్రయోజనాల గురించి, వారు శిక్షణ ఇచ్చారు, ఈ యొక్క శిక్షణ కార్యక్రమం, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, రెండు రోజుల శిక్షణ అనంతరం, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికా రులకు, నేల మరియు నీటి సంరక్షణ మీద ప్రతి ఒక్కరికి బులెటిన్ తో పాటుగా , ట్రైనింగ్ సర్టిఫికెట్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయనిర్మల మరియు, వాలంటరీ డైరెక్టర్, విజయ గౌర్ మరియు, డిహెచ్ఎస్ఓ, మరియన్న, మరియు ఏ డి ఏ మహబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు చేతుల మీదుగా, పంపిణీ చేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో, వాలంటరీ ఏడీఏ కే సునీత, ఏసన్నపూర్ ఎస్ అన్నపూర్ణ , మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న, డి ఏ ఓ ఆఫీస్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, జిల్లాలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా

# విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భాగస్వామ్యం కావాలి-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి8: బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, కార్యాచరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9127 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని, అందులో 4687 మంది బాలికలు, 4442 మంది బాలురని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంబంధిత విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యాసంస్థల్లో ఇప్పటికే సిలబస్ పూర్తయినందున రివిజన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను నైతికంగా ప్రోత్సహించడంతో పాటు తగిన గైడెన్స్ ఇవ్వాలన్నారు. విద్యార్థుల ప్రగతిని గమనించేందుకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు, అభ్యాసం, ప్రగతి పై నిరంతర పరిశీలన చేయాలని, ఉత్తమ ఫలితాలను సాధించేం దుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, సమష్టిగా కృషి చేయాలనీ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎంఈఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీ బీజేపీ నేతలు ఎంపీ ప్రియాంక గాంధీకి

# బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజా అఖిల్ యాదవ్



కొండపాక, జనవరి 08, (తెలంగాణ పత్రిక):ఒక వైపు భారత్ మాతాకి జై అంటారు, భారతమాత కూతురు ప్రియాంక గాంధీని అవమానిస్తారా, ఢిల్లీ బీజేపీ నేతలు తక్షణమే ఎంపీ ప్రియాంక గాంధీకి భేషరతుగా క్షమా పణలు చెప్పాలని దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజా అఖిల్ యాదవ్ డిమాండ్ చేశారు. దుద్దెడలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీ బీజేపీ నేతలు ఎంపీ ప్రియాంక గాంధీపై అమర్యాదగా చేసిన వాక్యాలకు ఆగ్రహించి యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ కార్యాలయంపై దాడి చేశారు కానీ ఉద్దేశపూర్వకంగా కాదని పేర్కొన్నారు.మా టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ దాడికి పాల్పడిన వారిని మందలించారని, దాడిని నియంత్రించారని పంజా అఖిల్ యాదవ్ స్పష్టం చేశారు. కానీ కేంద్ర బీజేపీ మంత్రులు వారి శ్రేణులను ప్రతి దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజాసింగ్ ముందు బీజేపీ ఆఫీసులోకి ఎంట్రన్స్ తెచ్చుకో గాంధీ భవన్ పిల్చేస్తా అని ప్రకటన చేయాలని అఖిల్ ఎద్దేవా చేశారు.

# టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 08తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీఎన్జీవోస్) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నగరంలోని శ్రావ్య గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్, కార్యదర్శి ముజీబ్‌లు విడుదల చేశారు.

కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశవేణు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, నేతికుంట శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం, కాంగ్రెస్ నేతలు నరాల రత్నాకర్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించిన అధికారులు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 08 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎన్ సిడి సెంటర్ ను తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, డయాలసిస్ సెంటర్, ములుగు, మర్కుక్, కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు మామిడియాల, నెమటూర్, ఎర్రవల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను, బస్తీ దవాఖాన, కాలకుంట కాలనీ, నాసరపుర పట్టణ ఆరోగ్య కేంద్రంను ప్రత్యేక అధికారుల బృందం సందర్శించారు. కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసాంక్రమిక వ్యాధుల పై హైదరాబాద్ లో జరుగుతున్న జాతీయ సెమినార్లో భాగంగా ఫీల్డ్ విజిట్‌లో సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న అసంక్రమిత వ్యాధులకు అందుతున్న వైద్య సేవలను పార్థసారథి సేన్ శర్మ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర ప్రదేశ్,ఆర్.వి కర్నన్ కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, ఆరాధన పట్నాయక్ మేనేజింగ్ డైరెక్టర్ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్,విజయ్ దయ రామ్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ చతిస్గఢ్ ,డాక్టర్ భారతి దీక్షిత్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ రాజస్థాన్, ఇంద్రాణి కౌశల్ సీనియర్ ఈ ఏ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ,డాక్టర్ అకౌసరహి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎం నాగాలాండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన , ఎన్‌సీడీ కార్యక్రమ అధికారులు సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఎన్ సి డి సెంటర్ ను తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, డయాలసిస్ సెంటర్, ములుగు, మర్కుక్, కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లు మరియు మామిడియాల, నెమటూర్, ఎర్రవల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను, బస్తీ దవాఖాన, కాలకుంట కా లనీ, పట్టణ ఆరోగ్య కేంద్రం నాసరపుర సందర్శించారు. అక్కడ జరుగుతున్న అసంక్రమిక వ్యాధుల సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను, వారికి లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య శాఖ అధికారుల బృందంతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లాలో అసంక్రమిక వ్యాధుల వైద్య సేవలకొరకు ప్రభుత్వం కల్పించిన వైద్య సౌకర్యాలను మరియు వైద్య సేవల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ విమల తామస్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శాంతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదురిని వెంటనే రాజీనామా చేయాలి

**తుంగతుర్తి నియోజకవర్గ ప్రతినిధి షేక్ జానీ**



తెలంగాణ పత్రిక జనవరి 8: తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళపల్లి నాగరాజు విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, వాయనాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదురిని వెంటనే బిజెపి పార్టీ నుంచి సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన మాటలు సిగ్గుచేటుగా ఉన్నాయి. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం లేదుఅన్న విషయం ఆయన వ్యాఖ్యలతో అర్థం చేసుకోవాలి. నాడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలము నుండి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు, గౌరవిస్తూ బ్రహ్మరథం పడుతూ రాజకీయాల్లో, ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ, అవమానపరుస్తూ, స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నరన్నారు బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మాజీఎంపీ రమేష్ బిదూరి వెంటనే సస్పెండ్ చేసి యావత్ మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి08: భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీరాష్ట్ర కార్యాలయంపై దాడికి నిరసనగా నిజామాబాద్ పట్టణంలోని పూలంగ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బిఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ పోలీస్ వ్యవస్థను వారి అనుకూలంగా మలుచుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన దాడి చేయడం హేమమైన చర్య ముఖ్యంగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలు పార్టీ కార్యాలయాన్ని దేవాలయంగాభావిస్తారని ఆదేవాలయం పైనే దాడిచేస్తే కార్యకర్తలయొక్క ఆవేదనను అర్థం చేసుకోవాలని ముఖ్యంగా ఈచర్యకు పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని నిరసన చెప్పే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది కానీ ఇలా దాడి చేయడం చాలా బాధాకరం. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, ఇప్పాకాయల కిషోర్, ముత్యాలు, బాలకృష్ణ, దేవర్ సంజీవ్, కెప్టెన్ రాజు,గిరి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

## 2014 ఫిబ్రవరి 28వ కటాఫ్ తేదీని తొలగించి బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 416 రూపాయల జీవనభృతి ఇవ్వాలి- బి.ఎల్.టి.యు







నిర్మల్‌జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 8: తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు జీవన భృతిగా 2016 రూపాయలను అందించిన గత ప్రభుత్వం ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక 2014 ఫిబ్రవరి 28వ తేదీని కట్ ఆఫ్ తేదీన ఉంచడం వల్ల చాలామంది బీడీ కార్మికులు నష్టపోయారని అప్పటినుండి ఇప్పటివరకు బీడీ కార్మికులకు జీవన భృతి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి చొరవ చూపకపోవడం సరైన పద్ధతి కాదని బిఎల్టియు రాష్ట్ర అధ్యక్షులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీడీ కార్మికులతో కలిసి 4016 రూపాయలను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కార్మికులకు అందించాలని కోరుతూ ఏవో కి వినతి పత్రం సమర్పించారు. గతంలో ప్రభుత్వం టేకేదారులకు సైతం జీవన భృతి అందించిన విషయం గుర్తు చేశారు. అలాంటిది బీడీ కార్మికులకు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ పీఎఫ్ ఉండి నష్టపోతున్న వేలమంది మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తేదీని తొలగించి రూపాయలు 4016అందించి బీడీ కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు జిల్లా నాయకులు మహమ్మద్, అరుణ, మహిళా సంఘం జిల్లానాయకురాలు కళావతి, గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు స్వదేశ్ పరికిపండ్ల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి జనవరి8: ఈ సందర్భంగా హరిబాబు సార్ మాట్లాడుతూ మూడో టౌన్ పరిధిలో శాంతిభద్రతలకు ఆటంకం కలుగుకుంట యూవకులు నాందేవ్ వాడ ప్రజలు సహకరించాలని కోరారు జరిగింది. అంతే కాకుండా యూవకులు మత్తు పదార్తలకు బానిసలుగా కాకుండా గగ్రత్తగా ఉండాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కరిపే. సత్యం తుదిగేని.శ్రవణ్ దయవార్. గంగాధర్ అమందు. విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–(లోకేశ్వరం)–తెలంగాణ పత్రిక–జనవరి 8:–మద్యంమత్తులో విచక్షణ కోల్పోయిన వ్యక్తివిధులు నిర్వహిస్తున్న పోలీసులపైదురుసుగా ప్రవర్తించిన సంఘటన లోకేశ్వరం మండలంలో చోటు చేసుకుంది. లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 7వ తేదీన సాయంత్రం లోకేశ్వరం నుండి అర్లీ (కె) వెళ్లే మార్గంలో ఉన్న మన్మధ్ ఎక్స్ రోడ్డు వద్ద లోకేశ్వరం మండల పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ మరియు వాహనాల తనిఖీలలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో మన్మధ్ గ్రామానికి చెందిన అబ్దుల్లాపూర్ భోజారెడ్డి అనే వ్యక్తి అటువైపుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో అప్పటికే వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులు అతన్నిఆపిడ్రంక్ అండ్‌డ్రైవ్ చేస్తుండగా కానిస్టేబుల్ ప్రఫుల్‌తో దురుసుగా మాట్లాడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసునమోదు చేశారు. సదరు వ్యక్తి గతంలోనూ ఒక పార్టీపేరు చెప్పుకొని మండలంలోని కొంతమంది పైబెదిరింపులకు పాల్పడిన ఘటనలు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి అనిఅంటే ప్రతి ఒక్కరుతమకు సహకరించాల్సింది పోయి, దురుసుగా ప్రవర్తించడం సరికాదని మరియు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఆటంకం కలిగించడం మంచి పద్ధతి కాదని అందులో భాగంగానే అబ్దుల్లాపూర్ భోజరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 8 (తెలంగాణ పత్రిక) రోడ్డు భద్రత మాస ఉత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్లకు హన్మకొండ బస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను సురక్షితంగా చేరవేసే విధంగా ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై కె సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నెరవేరని పేదల సొంతింటి కల?



పాలకుర్తి, లక్ష్యం బాగున్నా.. క్షేత్రస్థాయిలో వాటి నిర్మాణం, ఎంపిక మాత్రం ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు సాగుతోంది. జిల్లాలో 4,372 రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. పాలకుర్తిలో 2,034, జనగామలో 1,193, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1,145 మంజూరయ్యాయి. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు కేవలం 670 మందికి మాత్రమే కేటాయించారు. ఒక మండలంలో రెండు, మూడు గ్రామాలు మినహా, మిగతా ఏ పల్లెల్లో ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగలేదు. పూర్తయిన చోట లబ్ధిదారులను గుర్తించినా, కేటాయించలేదు. నిర్మాణ ప్రదేశాలు పిచ్చిమొక్కలు, నీటి మడుగులతో అధ్వానంగా తయారయ్యాయి. ఉన్నత, దిగువ స్థాయి అధికారులు పలుమార్లు సమీక్షించినా పనుల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు నిలిచిపోయాయి. పాలకుర్తి మండలం గూడూరులోతొలిదశలో పూర్తయిన నిర్మాణాలు గత ఆరేళ్లుగా పంపిణీకి నోచుకోవడం లేదు. ప్రస్తుతం చాలా గృహాలు నిర్వహణ కరవై శిథిలావస్థకు చేరుతున్నాయి. కిటికీలతోపాటు ఇతరాత్ర సామగ్రి పాడవుతున్నాయి. కొన్ని కిటికీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. మూడు నెలల క్రితం స్థానికులు నివాసాల్లోకి చొరబడగా, పోలీసులు మాట్లాడి, బయటకు పంపించారు. బమ్మెరలో ఏళ్లుగా పనులు కొనసాగుతుండటంతో పిచ్చిమొక్కలు భారీగా పెరిగాయి. జిల్లాలో అనేక చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి త్వరితగతిన పూర్తి చేసి, అందజేయాలని కోరుతున్నారు. మండలంలోని సముద్రాల గ్రామ శివారులో సుమారు 40 ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి.

# రహదారులు అధ్వానం..అవస్థల ప్రయాణం

కాజీపేట:హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో ప్రధాన రహదారులు మూడు శాఖల పరిధిలో ఉన్నాయి. జాతీయ రహదారుల శాఖ (ఎన్‌హెచ్), రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ(ఆర్‌అండ్‌బీ), గ్రేటర్ వరంగల్ శాఖల మధ్య సమన్వయలోపంతో రహదారులపై పర్యవేక్షణ కరవైంది. ఏ రోడ్డు ఏశాఖ పరిధిలో ఉందో స్పష్టత కరవైందనే విమర్శలున్నాయి. స్మార్ట్ రోడ్ల అభివృద్ధి పేరుతో ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బీ శాఖల రోడ్లను బల్దియా స్వాధీనం చేసుకుంది. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో కీలకమైన రహదారులు మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్నాయి. ప్రధాన, అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయి. వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని నగర ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ శాఖలు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. వరంగల్ ప్రాంతం చింతల్ ఆర్వోబీ నుంచి ఖిలావరంగల్ పెట్రోల్ పంపు కూడలి ఖమ్మం జాతీయ రహదారి వరకు సుమారు 250–300 మీటర్ల పరిధిలో తారురోడ్డు దెబ్బతింది. భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల చోదకులు ఇబ్బంది పడుతున్నారు వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాల కూడలి నుంచి పోచమ్మమైదాన్ సెంటర్‌కు వచ్చే ప్రధాన రోడ్డు 150–200 మీటర్ల వరకు దెబ్బతింది. పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వరంగల్ ఆటోనగర్ సెంటర్ నుంచి ఎంజీఎం కూడలి వరకు 100మీటర్ల వరకు బీటీ రోడ్డు పాడైంది. అన్ లిమిటెడ్ షాపింగ్ మాల్ ముందు గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ పోతననగర్ నుంచి హంటర్‌రోడ్ 12 మోరీల కూడలి వరకు మణిద్వీప గార్డెన్ నుంచి రామన్నపేట క్రాస్‌రోడ్ వరకు 150 మీటర్ల పరిధిలో బీటీ రహదారి పూర్తిగా పాడైంది.

# రహదారులిలా.. గమ్యం చేరేదెలా?



జనగామ:జిల్లాలో పలు చోట్ల ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారుల పనులు నిర్వహణ కరవై, అధ్వానంగా తయారయ్యాయి. మరమ్మతులు, అభివృద్ధి పనులకు నిధులు సమకూరకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. అధికారులు ప్రణాళికల వేయడం ప్రభుత్వానికి నివేదించడంతోనే సరిపోతుంది. ఎట్టకేలకు వాగులు, వంకలపై వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరీ చేసినా బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో నిలిచిపోయినవి అనేకం ఉన్నాయి. ప్రస్తుతం వానాకాలం ప్రారంభం కావడంతో రహదారులు మరింత దెబ్బతినే అవకాశముంది. కొద్ది పాటి వర్షాలకే బురదమయమవుతున్న దారులు కుండపోత వర్షాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనగామ మండల పరిధిలోని చీటకోడూరు–జనగామ రహదారిపై చీటకోడూరు గ్రామం వద్ద వాగుపై ఎన్నో ఏళ్ల కింద నిర్మించిన కల్వర్టు గత వర్షాకాలంలో పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అరకొరగా రాకపోకలు సాగుతున్నా, ఎప్పుడు ఏం ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి. బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రూ.8 కోట్లు అవసరమవుతాయని నివేదిక పంపినట్లు జిల్లా పంచాయతీరాజ్ డీఈ చంద్రశేఖర్ తెలిపారు. గత 14 నెలల క్రితం జనగామ–హుస్నాబాద్ ఆర్‌అండ్‌బీ రహదారి, వడ్లకొండ గ్రామ పరిధిలోని వాగుపై కల్వర్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను జనగామ–మద్దూరు రహదారి మీదుగా మళ్లించడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిర్మాణానికి సుమారు రూ.1.80 కోట్లు మంజూరైనా, అసంపూర్తిగా నిలిచిపో యాయి.

# ఇస్తలేరు బియ్యం..? లేదు ఏమాత్రం భయం!

హుజూర్‌నగర్ :కస్టమ్ మిల్లింగ్ బియ్యం సేకరణ విషయంలో అధికారుల హడావుడే తప్పా, అనుకున్న స్థాయిలో బియ్యం సేకరించలేకపోతున్నారు. ఓ వైపు పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు, కేసులు నమోదు చేస్తున్నప్పటికీ మిల్లర్లు మాత్రం లెక్క చేయటం లేదు. ధాన్యం కేటాయించే సమయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్ల మిల్లర్లు ప్రభుత్వంకస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్)కు ఇచ్చిన ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్న పరిస్థితి ఉంది. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 16 మంది మిల్లర్లను సీఎంఆర్ ధాన్యం కేటాయింపుల జాబితా నుంచి తొలగించటం, 9 మందిపై కేసులు నమోదు చేయటం, ఒకరిని జైలుకు పంపటం లాంటి చర్యలు తీసుకున్నా.. మిల్లర్ల నుంచి పెద్ద స్పందన లేదనేది ఈ రెండు సీజన్ల బియ్యం సేకరణల గణాంకాలు చెబుతున్నాయి. 2023–24 వానాకాలం, యాసంగి సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు బకాయిదారుల బినామీలకు పెద్ద మొత్తంలో అప్పగించటం రైస్‌మిల్లు వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. వానాకాలం సీజన్‌లో బియ్యం సేకరణలు ఉమ్మడి జిల్లాలో.. ఒక్క నల్గొండమినహా మిగిలిన రెండు జిల్లాల్లో తక్కువ స్థాయిలోనే బియ్యం సేకరణలు జరిగాయి. నల్గొండ జిల్లాలో సీఎంఆర్ బియ్యం సేకరణ లక్ష్యంలో 51శాతం పూర్తి చేయగా, సూర్యాపేట జిల్లాలో 37 శాతం మాత్రమే జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 శాతం పూర్తి అయ్యాయి. ఇక రబీ సీజన్‌కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి 32 శాతం, సూర్యాపేట జిల్లాలో 3 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 శాతం మాత్రమే బియ్యం సేకరణలు జరిగాయి. ఎక్కువ శాతం బకాయి ఉన్న మిల్లర్ల వద్ద తీసుకున్న సీఎంఆర్ ధాన్యం లేదని అందువల్లనే వారు బియ్యం పెట్టటం లేదని బహిరంగ రహస్యం. కొందరు మిల్లర్లు కేసులు పెట్టిం చుకునేందుకు సిద్ధ పడుతున్నారే కానీ బకాయి బియ్యం ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని మిల్లర్ల వర్గాల్లో బహిరంగంగానే చర్చ జరుగుతుంది. సీఎంఆర్ బియ్యం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికంగా బకాయిలు ఉన్నాయి.